

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
2-3-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 31 పేజీలు: 10+4 వెల: 6.50


**యుపిలో మరో ప్రశ్నపత్రం లీక్‌పై ప్రియాంక ఫైర్** 9లో

**బంగ్లాలో ఘోర అగ్నిప్రమాదం: 44 మంది సజీవ దహనం**






## ప్రాజెక్టులను కూల్చేందుకే కాంగ్రెస్ కుట్ర

**చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికే రిపేర్లు చేయాలి**

**ప్రాజెక్టులు వర్షాకాలంలో కొట్టుకుపోవడమే వారి లక్ష్యమా?**

**మేడిగడ్డ, అన్నారం బ్యారేజిలను సందర్శించిన కెటిఆర్ బృందం**


శుక్రవారం మేడిగడ్డ ప్రాజెక్టును మాజీ ఎమ్మెల్యేలతో కలిసి సందర్శిస్తున్న కెటిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి:** బిఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టులను కూల్చేందుకే కాంగ్రెస్ కుట్రపన్నుతుందని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌నుంచి బిఆర్ఎస్ శ్రేణులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ, అన్నారం బ్యారేజ్‌ల సందర్శనకు బయలుదేరి వచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికే కాళేశ్వరం ప్రాజెక్ట సందర్శనకు రావడం జరిగిందన్నారు. రైతులతో ప్రయోజనాలను కాంగ్రెస్ చేయడం లేదని రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని దుష్ట రాజకీయాలు చేయడం తగదని అన్నారు. ప్రజల గొంతులెండి పోతున్నా, ప్రజలు నీటి కోసం గోస పడకుండా, పంటలు ఎండిపోకుండా చూసుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్య సాధింపుగా బిఆర్ఎస్‌పైపోరాటం చేస్తుందని అన్నారు. >>2



## ఇక నిమిషం నిబంధన లేదు..

**ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులకు ఊరట**

**5 నిమిషాల గ్రేస్ పీరియడ్**

**ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం**

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వార్షిక పరీక్షలకు హాజరవుతున్న ఇంటర్మీడి యట్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్‌చెప్పింది. ఇకపై ఇంటర్ పరీక్షలోన నిమిషం నిబంధనను తొలగిస్తున్నట్లు ఇంటర్‌బోర్డు శుక్రవారం ప్రకటించింది. 5 నిమిషాల గ్రేస్ పిరియడ్‌ను ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఇంటర్ విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 8.45 గంటల వరకు చేరుకోవాలని సూచించిన బోర్డు అధికారులు.. 9 గంటల తరువాత ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు 5 నిమిషాల గ్రేస్ పిరియడ్‌కు అనుమతి ఇస్తామన్నారు. >>2

## త్వరలో రైతు, విద్యా కమిషన్లు

- కౌలు రైతుల రక్షణపై అఖిలపక్ష సమావేశం
- పంటల బీమా అమలు చేసేందుకు నిర్ణయం
- నియోజకవర్గాల్లో సంక్షేమ గురుకుల ప్రాంగణాలు
- పౌర సమాజం ప్రతినిధులతో సిఎం రేవంత్‌రెడ్డి


శుక్రవారం సచివాలయంలో పౌర సమాజ ప్రతినిధులతో సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి1:** త్వరలోనే రాష్ట్రంలో రైతు,విద్యా కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రకటించారు. మన విద్యావిధానం ఎలా ఉండాలో ఎడ్యుకేషన్ కమిషన్ నిర్ణయిస్తుందని అన్నారు. రైతులు,కౌలు రైతుల సాధక బాధకాలు,వాళ్ల సంక్షేమం,వ్యవసాయ రంగంలో సంస్కరణలకు సంబంధించి రైతు కమిషన్ తగిన సలహాలు సూచనలు అందిస్తుందని అన్నారు. శుక్రవారం సచివాలయంలో వివిధ సామాజిక సంస్థలు,పౌర సమాజ ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇష్టాగోష్టి ముచ్చటించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇందిరా పార్కు వద్ద ధర్నాచౌక్‌ను తెరిచామని,ప్రజా భవన్‌ను ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు అనువుగా అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. అందుకే ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి,విద్యుత్ పరిస్థితి,సాగునీటి రంగం పరిస్థితి పై పూర్తి వివరాలతో అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేశామని చెప్పారు. మహిళలు, నిరుపేద కుటుంబాలకు లబ్ది చేకూర్చేలా ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశామని అన్నారు. రైతులు, నిరుద్యోగులకు మేలు చేసేందుకు మరిన్ని చర్యలు చేపడతామన్నారు.

కౌలు రైతుల రక్షణకు సంబంధించి అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. అందరి సూచనలు,సలహాలు ఆధారంగా >>2

## ప్రారంభమైన ఉచిత విద్యుత్

**కొందరికే 'గృహలక్ష్మి' అమలు!**

**హైదరాబాద్‌లో 45% మందికి 'నో'**

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్రంలో గృహ జ్యోతి పథకాన్ని సర్కార్ ప్రారంభించింది. నెలకు 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు రాష్ట్రంలోని పలువురు లబ్దిదారులకు అమలు చేయడం మొదలు పెట్టింది. ఇందుకు గాను ఎంపిక చేసిన లబ్దిదారులకు శుక్రవారం నుండి జీరో బిల్లులను విద్యుత్ శాఖ సిబ్బంది పంపిణీ చేస్తున్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత నెల 27వ తేదీన ప్రారంభించగా, గత నెలలో వినియోగించిన కరెంటుకు సంబంధించిన బిల్లుల స్థానంలో జీరోబిల్లులు అంద చేస్తున్నారు. ఈ జీరోబిల్లులో వినియోగించిన విద్యుత్ యూనిట్లు, చార్జి ఎంత అయిందో పేర్కొంటున్నారు. ఆ తర్వాత గృహ జ్యోతి సబ్సిడీ కింద ఆ మొత్తాన్ని మైనస్‌గా చూపిస్తూ నెట్ బిల్ (కట్టాల్సిన సొమ్ము) అమౌంట్ జీరోగా చూపిస్తున్నారు. కాగా ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్లు లోపు వరకూ అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రకరకాల నిబంధనలు, ఆంక్షలు పెట్టి కొందరికే అమలు చేస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా పాలన కార్యక్రమంలో >>2

## హైదరాబాద్‌లో హైఅలర్ట్

**బెంగళూరు కేఫ్‌లో బాంబు పేలుడుతో అప్రమత్తమైన పోలీసులు**

**హైదరాబాద్‌లో పలుచోట్ల సోదాలు**


హైదరాబాద్‌లో తనిఖీలు చేస్తున్న పోలీసులు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** బెంగళూరులో శుక్రవారం మధ్యాహ్నం ఓ కేఫ్‌లో సంభవించిన టిఫిన్ బాక్స్ పేలుడు దరిమిలా హైదరాబాద్‌లో హైఅలర్ట్ ప్రకటించారు. మొదట ఈ పేలుడుకు గ్యాస్ సిలిండర్ కారణంగా భావించినా ఆ తరువాత ఘటనా స్థలిని పరిశీలించిన పోలీసులు ఇంప్రూవైజ్‌డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్ (ఐఇడి)తో అమర్చిన టిఫిన్‌బాక్స్ బాంబ్‌గా తేలడంతో కేంద్ర హోంశాఖ ఒక్కసారిగా అప్రమత్తమై దేశ వ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాలలో హై అలర్ట్ ప్రకటించింది. దీని దరిమిలా హైదరాబాద్‌లో పోలీసులు అప్రమత్తమై >>2

## నలుగురు ఐపిఎస్‌ల బదలీ

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరో నలుగురు ఐపిఎస్ అధికారులను బదలీ చేసింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి శుక్రవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేశారు. మహబూబాబాద్ ఎస్‌పిగా వున్న డాక్టర్ పాటిల్ సంగ్రాం సింగ్ గణపత్‌రావును డిజిపి కార్యాలయానికి బదిలీ చేయగా ఆయన స్థానంలో మంచిర్యాల డిసిపిగా వున్న కేకన్ సుధీర్ రాంనాథ్‌ను నియమించారు. గవర్నర్ డాక్టర్ తమిళిసై వద్ద ఎడిసిగా వున్న అక్షాంక్ష్ యాదవ్‌ను హైదరాబాద్‌లోని సెంట్రల్ జోన్ డిసిపిగా నియమించగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఓఎస్‌డిగా వున్న అశోక్‌కుమార్‌ను మంచిర్యాల డిసిపిగా బదిలీ చేశారు. అయితే వారం రోజుల క్రితం జరిగిన బదలీల సందర్భంగా ఖాళీ అయిన సిటీ క్రైం అండ్ సిట్, ట్రాఫిక్ విభాగాల అదనపు పోలీసు కమిషనర్ల స్థానంలో ఇంకా ఎవరినీ నియమించలేదు.

## రెండు ప్రత్యేక కారిడార్లు

**హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి, నాగ్‌పూర్ జాతీయ రహదారిపై రెండు ఎలివేటెడ్ కారిడార్లు**

**ఉత్తర తెలంగాణకు విస్తరించనున్న రవాణా సదుపాయాలు**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి1:** హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారితో పాటు హైదరాబాద్- నాగ్‌పూర్ జాతీయ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్ర రక్షణ శాఖ అనుమతి ఇచ్చింది. హైదరాబాద్‌లోని డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి లైన్ క్లీయర్ అయింది. జనవరి 5వ తేదీన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి డిఫెన్స్ భూముల మీదుగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతించాలని లేఖను అందించారు. స్పందించిన కేంద్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శుక్రవారం ఉదయం అనుమతులు జారీ చేసింది. హైదరాబాద్ నగర అభివృద్ధికి అత్యంత కీలకమైన కారిడార్ల నిర్మాణానికి అనుమతించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్,రక్షణశాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్ >>2

## జీవో ఇచ్చారు.. సవరణ బిల్లు మరిచారు!

**విసి నియామకానికి దరఖాస్తులు తీసుకోని సర్కార్**

**మహిళా వర్సిటీకి రూ. 100 కోట్లు కేటాయించినా రాలని పైసలు**

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 8 సంవత్సరాలకు ఏర్పాటు చేసిన తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం (ఉమెన్స్ యూనివర్సిటీ)కి సంబంధించి.. తాళం వేసితిని.. గొళ్లెం మరచితిని అన్నట్టుగా వ్యవహారించింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం. రాష్ట్రంలో మహిళా విశ్వవిద్యాలయం (ఉమెన్స్ యూనివర్సిటీ)ను ఏర్పాటు చేస్తున్నట్టు ఏప్రిల్ 22, 2022లో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 12ను జారీ చేసింది. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని కోఠిలో కొనసాగుతున్న అటానమస్ మహిళా కళాశాలను మహిళా యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. జీవో జారీ చేసిన సమయంలో 2022-23 విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లను తీసుకోనున్నట్టు జీవోలో ప్రకటించారు. గత




విద్యా సంవత్సరంలోనే పిజి మొదటి సంవత్సరంలో తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు కూడా మహిళా యూనివర్సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నట్టు అసెంబ్లీలో యూనివర్సిటీ సవరణ బిల్లును ప్రవేశ పెట్టలేదు.

కానీ రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని .. ఇందుకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో పెట్టి చట్టం చేశారు. చట్టం చేసిన తరువాత కొన్ని ప్రైవేటు యూనివర్సిటీలకు అనుమతి ఇచ్చారు. కానీ రాష్ట్రంలో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతూ.. మహిళా సాధికారత >>2

## రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా.. ఒక్క ఎకరాకైనా రాని నీళ్లు

**కెసిఆర్ కుటుంబ ధనదాహానికి కుంగిపోయిన మేడిగడ్డ**

**సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితుడు వంశీచంద్ రెడ్డి**

**కాంగ్రెస్ ఆధ్వర్యంలో చలో పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు**


శుక్రవారం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును సందర్శించిన వంశీచంద్ రెడ్డి తదితరులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 1, ప్రభాతవార్త:** పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పండబెట్టి, ఉత్తర తెలంగాణలో ఉన్న కాళేశ్వరం, మేడిగడ్డను బొందపెట్టి మాజీ సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని, పాలమూరును ఎడారిగా మార్చేందుకు కుట్ర చేశారని, తెలంగాణకు దక్కాల్సిన నీటి వాటాను ఆంధ్రాకు తాకట్టుపెట్టారని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జి మధుసూదన్‌రెడ్డి, జనంపల్లి అనిరుధ్‌రెడ్డి, చిట్టెం పర్ణికారెడ్డి, వాకిటి శ్రీహరి, వీర్లపల్లి శంకర్‌తో కలిసి పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు సందర్శనకు వెళ్లారు. ముందుగా మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండలంలోని >>2



సిఎం రేవంత్‌తో జరిగిన సమావేశంలో కోదండరాం తదితరులు

# త్వరలో రైతు, విద్యా కమిషన్లు

>> కౌలురైతుల రక్షణకు చట్టం తీసుకురావాలనే ఆలోచనలను పంచుకున్నారు. రైతు భరోసా అనేది రైతులకు పంటలకు పెట్టుబడి సాయంగా అందించేదని రైతు భరోసా ఎవరికి ఇవ్వాలనే దానిపై విస్తృత చర్చ జరగాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. నిస్సహాయులకు,నిజమైన లబ్దిదారులకు అవసరమైతే చెప్పిన దానికంటే ఎక్కువ సాయం చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా ఉందని చెప్పారు. పంటల బీమా పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తామని సిఎం ప్రకటించారు. రాష్ట్రంలో పంట మార్పిడి పథకాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందని, అన్ని పంటలు విస్తరించేలా రైతులు సరికొత్త విధానాలను అనుసరించాలని అన్నారు. రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాలయాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్దం చేస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ గురుకులాలను వేర్వేరు చోట్ల కాకుండా,దాదాపు 25 ఎకరాల్లో ఒకే ఇంటిగ్రేటెడ్ క్యాంపస్‌లో ఏర్పాటు చేస్తామని చెప్పారు. పైలట్ ప్రాజెక్టుగా ముందుగా కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ నెలకొల్పుతామని అన్నారు. దశలవారీగా అన్ని నియోజకవర్గాలకు విస్తరిస్తామని అన్నారు. దీంతో కుల,మత వివక్ష తొలిగిపోతుందని అన్నారు. విద్యార్థుల ప్రతిభా పాఠశాలతో పాటు పోటీతత్వం పెరుగుతుందని అన్నారు. గురుకులాల నిర్వహణ,పర్యవేక్షణ,అజమాయిషీ మరింత సమర్థంగా జరుగుతుందని సిఎం అభిప్రాయపడ్డారు.
నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న చిక్కుముడులు తొలగించి ఉద్యోగాలను భర్తీ చేసినట్లు సిఎం గుర్తు చేశారు. గ్రూప్1,మెగా డిఎస్సీ నోటిఫికేషన్లు విడుదలయ్యాయని చెప్పారు. యుపిఎస్సీ తరహాలో టిఎస్‌పిఎస్సీ ద్వారా నియామకాలు చేపడతామన్నారు. కాగా, సిఎంను కలిసిన వారిలో ఎమ్మెల్సీ మహేశ్‌గౌడ్, యోగేంద్ర యాదవ్,ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ విశ్వేశ్వర్‌రావు, రామా మేల్కోటే, ప్రొఫెసర్ రియాజ్, ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, గాదె ఇన్నయ్య తదితర ప్రతినిధులు ఉన్నారు.

# నిమిషం నిబంధన లేదు..

>> నిర్దిష్ట కారణాల వల్ల విద్యార్థులు పరీక్షా కేంద్రానికి ఆలస్యంగా చేరుకుంటే 5 నిమిషాల గ్రేస్ పిరియడ్‌ను అనుమతించాలని ఇంటర్ బోర్డు అధికారులు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారులకు, సెంటర్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శుక్రవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు.
ఇంటర్ పరీక్షల నిర్వహణలో అవకతవకలకు పాల్పడితే వారు ఎంత పెద్దస్థాయిలో ఉన్నా కఠిన చర్యలు తప్పవని సిఎస్ శాంతి కుమారి హెచ్చరించారు. ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణ, ప్రజా పాలన సేవా కేంద్రాల ఏర్పాటుపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో డిజిపి రవి గుప్తా, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా, సీనియర్ ఐఎఎస్ అధికారులు ఎస్ఎం రిజ్వీ, నదీమ్ అహ్మద్ పాల్గొన్నారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటం ఆడే ఏ విధమైన చర్యలను సహించేది లేదని సిఎస్ హెచ్చరించారు. ఈ సందర్భంగా గత ఏడాది కామారెడ్డి జిల్లాలో ఇంటర్ పరీక్ష పేపర్ లీకేజీకై ప్రయత్నించిన పలువురు అధ్యాపకులు, సిబ్బందిని గుర్తించి వారిని అరెస్టు చయడమే కాకుండా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన విషయాన్ని సిఎస్ గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు 1521 కేంద్రాల్లో 9,80,000 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణపై సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఇంటర్ తరువాత ఎస్ఎస్‌సి పరీక్షలు ప్రారంభం కానున్నాయని.. వాటి నిర్వహణకు కూడా ఇదేవిధమైన నిబంధనలను అమలు చేయాలని సిఎస్ ఆదేశించారు.






శుక్రవారం బెంగళూరులోని కేఫ్ వద్ద తనిఖీలు చేస్తున్న భద్రతా సిబ్బంది

# కేఫ్‌లో పేలిన బాంబు

## బెంగళూరులో సంచలనం, తొమ్మిది మందికి తీవ్ర గాయాలు

**బెంగళూరు, మార్చి 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు రామేశ్వరం కేఫ్‌లో చోటుచేసుకున్న పేలుడులో తొమ్మిదిమంది గాయాలపాలయ్యారు. ఈఘటనపై ముఖ్యమంత్రి సిద్ద రామయ్య స్పందిస్తూ అది బాంబు పేలుడేనని, తీవ్రస్థాయి పేలుడు పదార్థం ఉంచారని అన్నారు. ఒక వ్యక్తి కేఫ్‌లోకి వచ్చి ఒక బ్యాగ్ పెట్టి వెళ్లినట్లు సిసిటివి ఫుటేజిలో కనిపించిందన్నారు. బ్యాగ్‌లో ఉన్న వస్తువు పేలడంతోనే ఈఘటన జరిగిందని ప్రాథమికంగా అంచనా వేస్తున్నప్పటికీ ఫోరెన్సిక్ బృందం నివేదిక కోసం వేచి చూస్తున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. రామేశ్వరం కేఫ్‌లో పేలుడు సంభవించినట్లు మధ్యాహ్నం 12.30కి సమాచారం వచ్చింది. అక్కడొక బ్యాగ్‌కూడా ఉంది. అది పేలుడు పదార్థం అని తెలిసింది. తక్కువ తీవ్రత ఉన్నదని కేఫ్‌లోకి వచ్చిన ఒక వ్యక్తి బ్యాగ్‌ను అక్కడపెట్టి కౌంటర్‌లో టోకెన్ తీసుకున్నాడని, పోలీసులు క్యాషియర్‌ను ప్రశ్నిస్తున్నారని సిఎం సిద్ద రామయ్య అన్నారు. మైసూరులో విలేకరులతో మాట్లాడిన ఆయన పోలీసులు సిసిటివిఫుటేజిని పరిశీలిస్తున్నారన్నారు. ఈ ఘటనలో హోటల్ సిబ్బందితోసహా మొత్తం తొమ్మిదిమందికి గాయాలయ్యాయి. ఐఇడికారణంగానే ఆ పేలుడు సంభవించిందా లేదా అన్న విషయం నిర్ధారించేందుకు నమూనాలు సేకరిస్తున్నారని రాష్ట్ర హోంమంత్రి పరమేశ్వర వెల్లడించారు.

# కాంగ్రెస్ కుట్ర

>> కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజిలు, 15రిజార్వాయర్లు, 21 పంపింగ్ స్టేషన్‌లు, 1600కిలో మీటర్ల ప్రవాహ కాల్వలు, 270కిలో మీటర్ల సోరంగ మార్గాలు ఉన్నట్లు చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తమ బాధ్యత మరిచి వ్యవహరిస్తోందని కేటిఆర్ ఆరోపణలు చేసుకొచ్చారు. కాంగ్రెస్ మరోమారు రైతులను గోసపెట్టేందుకే చవి చూస్తోందని అన్నారు. తప్పు ఏమాత్రం జరిగినా బాధ్యులపై చర్యలు చేపట్టేలా చూడాలే కానీ ఆకోపాన్నీ రైతులపై ఏమాత్రం చూపొద్దని అన్నారు. ప్రజాధనంతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వ కుట్రలను బట్టబయలు చేస్తామని కేటిఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉంటే బ్యారేజ్‌కి మరమ్మతులు చేసి రైతులను ఆదుకోవాలని కేటిఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ కపట బుద్ధిని ప్రదర్శించేందుకు ప్రాజెక్టును సందర్శించడం జరిగిందని కేటిఆర్ ధ్వజమెత్తారు. మేడిగడ్డ బ్యారేజ్ లోపలకి ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలను పోలీసులు అనుమతించగా కానీ కార్యకర్తలు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోగా మాటమంతి పెరిగిపోయింది. దీంతో అనుమతించాలంటూ బిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ నాయకులకు ప్రాజెక్టులపై కనీస అవగాహన లేదని కేటిఆర్ అన్నారు. ఫ్లిలర్లు కుంగలం వంటి చిన్న ఘటనలు జరిగితే మరమ్మతులు చేయకుండా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.

# సవరణ బిల్లు మరిచారు!

>> ధ్యేయంగా మహిళా విశ్వవిద్యాలయం (ఉమెన్స్ యూనివర్సిటీ)ను ఏర్పాటు చేస్తున్నామంటూ ఆర్భాటంగా ప్రకటించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడాది పాటు అసెంబ్లీలో మహిళా వర్సిటీకి సంబంధించిన సవరణ బిల్లును పెట్టకపోవడంతో యూనివర్సిటీ గురించి పట్టించుకోలేదనే విమర్శలు వినబడుతున్నాయి. అసెంబ్లీలో సవరణ బిల్లు ఆమోదం పొందలేదు కాబట్టే.. కొద్ది రోజుల క్రితం రాష్ట్రంలోని 10 యూనివర్సిటీల్లో వీసీల నియామకం కోసం అర్హులైన ప్రొఫెసర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించే సమయంలో మహిళా వర్సిటీని చేర్చలేదని తెలిసింది. కనీసం ఇప్పటికైనా మహిళా యూనివర్సిటీ ఏర్పాటుకి సంబంధించిన యూనివర్సిటీ సవరణ యాక్ట్‌ను అసెంబ్లీలో పెట్టి ఆమోదింప చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**8 ఏళ్ల తరువాత మహిళా వర్సిటీ ఏర్పాటు జీవో జారీ..**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తరువాత 8 సంవత్సరాలపాటు రాష్ట్రంలో మహిళా వర్సిటీ లేకుండానే ఉన్నత విద్య కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలోనూ మహిళా విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో కొనసాగుతున్న కోఠిలోని యూనివర్సిటీ మహిళా కాలేజీనే మహిళా విశ్వవిద్యాలయంగా కొనసాగించనున్నట్లు ఉత్తర్వులో స్పష్టం చేశారు. మహిళా వర్సిటీని ఏర్పాటు చేసిన తరువాత నిర్వహించాల్సిన కార్యక్రమాలను వేటిని కూడా ప్రభుత్వం ఇప్పటి వరకు కొనసాగించలేదు. పూర్తిస్థాయి యూనివర్సిటీగా ఏర్పాటు చేయకపోయినప్పటికీ డిగ్రీ మొదటి సంవత్సరంలో.. అలాగే పీజీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లను తీసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ మహిళా వర్సిటీకి ఇన్‌చార్జ్ వీసీ తప్ప మిగిలిన ఎటువంటి సిబ్బంది కూడా అధికారికంగా లేని పరిస్థితి. ఇప్పటికీ యూనివర్సిటీకి మహిళా యూనివర్సిటీ అని బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. ఇప్పటికీ కోఠి మహిళా కళాశాల పేరుతోనే బోర్డు కొనసాగుతోంది.

**రూ. 100 కోట్ల కేటాయింపు.. రూపాయి కూడా విడుదల లేదు**

2023లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో రూ. 100 కోట్లు యూనివర్సిటీకి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కానీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ జీవో ఇచ్చిన సుమారు ఏడాది తరువాత 2023 మార్చి 4న ఇన్‌ఛార్జ్ వీసీని నియమిస్తూ ఉత్తర్వులిచ్చారు. ఇప్పటికీ కోఠి ఉమెన్స్ కాలేజీలో మహిళా యూనివర్సిటీకి కేటాయించిన భవనాలు ఏమిటీ..కళాశాలకు కేటాయించిన భవనాలు ఏమిటనేది స్పష్టత లేదు. కోఠిలోని మహిళా కళాశాలను పూర్తిగా ఉమెన్స్ వర్సిటీకి ఉపయోగిస్తారా? అంటే దానిపై కూడా స్పష్టత లేదు.

# హై అలర్ట్

>> సోదాలు చేబట్టారు.
బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో ఆ హోటల్‌లో వున్న సిబ్బంది గాయపడ్డారు. అయితే ఇందులో ఎవరికీ ప్రాణాపాయం లేదని అక్కడి పోలీసులు తెలిపారు. ఈ పేలుడుకు ఐఇడి అమర్చిన టిఫిన్ బాక్స్ కారణమని సాయంత్రం నాలుగు గంటల తరువాత తేలింది. వెంటనే రంగంలో దిగిన కేంద్ర హోం శాఖ పేలుడుకు గల కారణాలను వెలికి తీసేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) చేత విచారణ చేబట్టింది. కాగా బెంగళూరు నగరంలో ఐఇడీ పేలుడు దరిమిలా హైదరాబాద్ నగరంలో హై అలర్ట్ ప్రకటించారు. బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలలో తనిఖీలు చేబట్టారు. నగరంలోని జన సమ్మర్థం కలిగిన ప్రాంతాలలో సోదాలు చేబడుతూ ప్రజలను అప్రమత్తంగా వుండాల్సిందిగా హెచ్చరించసాగారు.

# బాబ్లీ నుంచి ఎస్సారెస్పీకి నీటి విడుదల

**హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:** మహారాష్ట్రాలో గోదావరి నదిపై నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు నుంచి ఎస్సారెస్పీకి 0.6టిఎంసిల నీటిని విడుదల చేశారని ఎస్సారెస్పీ డిఇ గణేష్ తెలిపారు.సుప్రీం కోర్టు ఆదేశాలమేరకు జులై ఒకటి నుంచి అక్టోబర్ 28 వరకు బాబ్లీగేట్లు ఎత్తి వుంచుతారు. అక్టోబర్ 29నుంచి జూన్30వరకు వరకు బాబ్లీ గేట్లు దించుతారు. ఈ యేడు ఎస్సారెస్పీలో నీటి నిల్వలు తక్కువ ఉండటంతో తాగునీటి అవసరాలకోసం నీటిని బాబ్లీ నుంచి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇఇ వెంకటేశ్వర్లు నాందేడ్ నీటిపారుదలశాఖ అధికారులు సిఆర్ బాన్సద్ ప్రశాంత్ ఎఇఇ రవి,ప్రణీత్ పాల్గొన్నారు.

| SINGAM KUIL ORANGE FRIDAY DrawDate on:01/03/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:228 | DAY - KUIL SERIES Dr No:228 |
| 1st Prize Rs.100000/- 547336 | 1st Prize Rs.100000/- 954262 |
| 2nd Prize Rs.7000/- 34193 | 2nd Prize Rs.7000/- 16838 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03616 12166 12881 57378 59236 | 23322 44972 58555 62424 73378 |
| 66473 74166 75953 81250 99532 | 77007 79092 83671 84796 92544 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0950 2230 2547 3294 5592 6217 6856 | 1233 1954 2457 4337 4370 4720 5243 |
| 6888 7913 8402 | 5778 8127 9778 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0954 3010 4170 4751 5872 6769 7160 | 0258 0676 1022 1477 2553 3425 3810 |
| 7675 8574 8939 | 6026 9225 9726 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1413 3041 4318 6054 7311 9155 | 0003 1377 3060 4342 5840 7839 8927 |
| 0186 1427 3130 4481 6162 7349 9172 | 0026 1446 3140 4418 5947 8010 8962 |
| 0294 1494 3149 4570 6165 7546 9205 | 0079 1471 3208 4618 6046 8016 9134 |
| 0531 1508 3309 4706 6247 7564 9280 | 0178 1545 3217 4918 6278 8062 9177 |
| 0610 1516 3581 4780 6253 7575 9553 | 0237 1784 3221 5167 6333 8076 9205 |
| 0628 1738 3782 4820 6258 7924 9584 | 0289 2082 3254 5211 6503 8106 9450 |
| 0741 1798 3827 4966 6320 7976 9704 | 0306 2287 3434 5240 6783 8287 9477 |
| 0860 1942 4007 5231 6385 8238 9708 | 0316 2435 3449 5307 6855 8309 9610 |
| 0949 1998 4064 5704 6390 8347 9894 | 0323 2471 3650 5330 6872 8468 9641 |
| 1036 2082 4070 5718 6583 8504 9962 | 0658 2519 3790 5339 6902 8546 9997 |
| 1056 2158 4073 5791 6640 8622 | 0745 2587 3963 5387 7080 8716 |
| 1260 2203 4142 5894 6986 8778 | 0755 2713 3982 5416 7429 8793 |
| 1285 2264 4178 5935 7093 8834 | 0912 2898 4096 5563 7556 8822 |
| 1353 2720 4225 5948 7219 8847 | 1042 2958 4221 5595 7644 8851 |
| 1360 2928 4290 6027 7250 8951 | 1189 2964 4334 5635 7697 8897 |

| ROSA DEAR GOLD FRIDAY DrawDate on:01/03/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:228 | DAY - DEAR SERIES Dr No:228 |
| 1st Prize Rs.100000/- 782973 | 1st Prize Rs.100000/- 123700 |
| 2nd Prize Rs.7000/- 29249 | 2nd Prize Rs.7000/- 99590 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08147 46026 49767 69222 69802 | 06517 12267 28120 32077 68238 |
| 74714 75916 80376 82400 87387 | 71392 72854 80603 81715 92865 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0522 1694 1757 2795 4096 4220 4944 | 0853 1358 4020 4787 5334 5826 6294 |
| 6327 6635 8862 | 7247 9411 9810 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1116 1403 1982 2632 3040 3952 6510 | 0107 0643 0733 3563 3608 6809 8126 |
| 8562 8990 9918 | 8434 8811 9127 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0042 2222 3622 4523 5851 7342 9465 | 0010 1272 2704 4501 5970 7416 8750 |
| 0590 2233 3786 4697 5948 7475 9513 | 0048 1324 2729 4536 6053 7450 8936 |
| 0626 2271 3857 4752 5959 7499 9567 | 0094 1384 2798 4719 6095 7471 8946 |
| 0764 2314 4020 4796 5973 7639 9629 | 0239 1427 2943 4757 6179 7575 9094 |
| 0864 2374 4026 4817 5987 7695 9662 | 0317 1542 3216 4810 6252 7650 9124 |
| 0919 2441 4038 4910 6013 7735 9687 | 0512 1904 3314 4840 6262 8077 9137 |
| 1087 2444 4067 5078 6106 7780 9700 | 0686 1972 3489 5229 6345 8100 9234 |
| 1115 2727 4107 5105 6108 7847 9847 | 0797 2000 3611 5253 6418 8191 9305 |
| 1205 2928 4109 5269 6378 7893 9892 | 0820 2214 3656 5343 6442 8253 9393 |
| 1522 2994 4291 5289 6705 8337 9910 | 0834 2263 3734 5485 6447 8260 9450 |
| 1840 3430 4344 5381 6913 8494 | 0994 2390 3843 5509 6795 8468 |
| 1866 3447 4356 5453 6930 8539 | 1000 2392 4099 5532 7271 8485 |
| 2009 3470 4359 5567 7038 8589 | 1058 2509 4218 5573 7386 8498 |
| 2097 3502 4391 5571 7103 9042 | 1102 2576 4380 5620 7398 8587 |
| 2157 3558 4428 5830 7117 9424 | 1124 2613 4418 5927 7399 8708 |

| THANGAM VAIRAM CHARM FRIDAY DrawDate on:01/03/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:228 | DAY - VAIRAM SERIES Dr No:87 |
| 1st Prize Rs.100000/- 237301 | 1st Prize Rs.50000/- 357357 |
| 2nd Prize Rs.7000/- 28617 | 2nd Prize Rs.7000/- 56020 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01770 15337 18243 25392 37193 | 14522 17419 18045 19075 44635 |
| 43828 78851 81028 93502 97666 | 73746 74224 86061 90503 97514 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1287 1620 1687 3083 3646 4658 4683 | 0174 1088 1639 2440 2844 2891 4809 |
| 5374 8505 9750 | 5183 7191 7316 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0077 0083 0365 0605 2821 4435 4566 | 0186 1393 1502 1810 2412 4359 5065 |
| 7658 8360 9597 | 6201 9697 9825 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0106 1233 3556 4811 6938 8025 9115 | 0006 1222 2388 4239 6168 7576 9333 |
| 0163 1340 3686 5058 6980 8046 9418 | 0025 1512 2509 4262 6258 7654 9385 |
| 0306 1644 3698 5061 7200 8070 9421 | 0083 1546 2954 4647 6298 7739 9669 |
| 0469 1661 4054 5144 7252 8135 9484 | 0140 1582 3111 4746 6358 7743 9710 |
| 0510 1851 4060 5310 7262 8212 9614 | 0448 1633 3135 4832 6582 7784 9886 |
| 0623 2064 4255 5689 7446 8357 9693 | 0540 1665 3234 4929 6636 7822 9897 |
| 0656 2180 4308 5755 7531 8424 9773 | 0585 1762 3393 4977 6718 7877 9928 |
| 0699 2202 4380 5764 7535 8441 9789 | 0730 1902 3469 5033 6849 8053 9961 |
| 0808 2445 4393 5850 7558 8462 9886 | 0811 1971 3591 5158 6879 8286 9978 |
| 0872 2662 4407 6196 7609 8463 9909 | 0835 2079 3600 5161 6908 8352 9995 |
| 0874 2822 4444 6249 7621 8738 | 0913 2113 3748 5207 7105 8483 |
| 1020 2861 4460 6378 7634 8797 | 0972 2144 3766 5320 7110 8651 |
| 1054 2930 4549 6495 7692 8907 | 1046 2178 3837 5658 7134 8660 |
| 1088 3102 4697 6501 7742 8984 | 1176 2225 3961 5711 7362 8841 |
| 1136 3418 4753 6790 7839 9054 | 1177 2230 4236 5789 7445 9142 |

| NALLANERAM MANI CHARM FRIDAY DrawDate on:01/03/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:228 | DAY - MANI SERIES Dr No:87 |
| 1st Prize Rs.50000/- 412165 | 1st Prize Rs.50000/- 843824 |
| 2nd Prize Rs.7000/- 81520 | 2nd Prize Rs.7000/- 23341 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 21229 36546 37368 42310 44015 | 03274 31404 34773 36168 37705 |
| 61297 82772 88508 93099 95997 | 47848 53299 86885 92102 93812 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0828 2472 2793 3609 4428 4803 6641 | 0189 0498 1468 1909 2840 3521 3961 |
| 6833 7326 8373 | 4160 7456 9442 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0875 1739 1787 2327 2619 6698 6971 | 0553 1415 3335 4459 4662 5592 5724 |
| 7262 7652 9383 | 8287 9461 9960 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0074 2066 3151 4586 6213 7113 8791 | 0271 1329 2462 4104 6307 7477 8994 |
| 0575 2160 3229 4650 6228 7152 8896 | 0352 1380 2477 4182 6312 7488 9080 |
| 0588 2175 3235 4797 6249 7193 9023 | 0646 1482 2546 4277 6388 7547 9242 |
| 0949 2186 3253 5135 6320 7696 9167 | 0649 1644 2557 4349 6393 7561 9532 |
| 1020 2302 3555 5230 6333 7742 9463 | 0666 1704 2808 4646 6493 7568 9569 |
| 1126 2326 3850 5259 6527 7922 9552 | 0816 1735 2831 4847 6570 7695 9593 |
| 1175 2342 3884 5368 6541 7924 9565 | 0822 1814 2832 4850 6594 7742 9620 |
| 1266 2456 4080 5418 6606 7951 9763 | 0854 1933 2838 4977 6686 7832 9681 |
| 1381 2464 4100 5424 6626 8064 9822 | 1064 2075 2944 4985 6689 8103 9688 |
| 1439 2466 4106 5457 6650 8407 9869 | 1124 2077 3256 5049 6740 8711 9987 |
| 1493 2671 4187 5500 6829 8436 | 1130 2158 3632 5129 6808 8736 |
| 1909 2796 4286 5518 6830 8439 | 1168 2197 3646 5176 6895 8799 |
| 1919 2901 4333 5561 6873 8535 | 1262 2239 3802 5536 7024 8865 |
| 2007 3094 4335 5739 7005 8652 | 1287 2268 3979 5910 7079 8875 |
| 2041 3146 4553 6150 7103 8745 | 1308 2365 4074 5997 7105 8926 |

| KUMARAN VISHNU STORM FRIDAY DrawDate on:01/03/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:228 | DAY - VISHNU SERIES Dr No:228 |
| 1st Prize Rs.50000/- 678619 | 1st Prize Rs.50000/- 737117 |
| 2nd Prize Rs.7000/- 62929 | 2nd Prize Rs.7000/- 82203 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04832 07919 39916 43883 54412 | 00448 14477 23285 34084 39123 |
| 54546 62430 83531 84464 97143 | 39415 52968 57680 66287 72005 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0188 0284 2949 3149 3849 4664 4928 | 1372 1963 3893 5285 6648 6854 7650 |
| 5876 8825 9798 | 9756 9795 9932 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1337 1389 3746 3900 5634 8167 8325 | 0323 1087 3464 3818 4579 5137 6631 |
| 8600 8844 8845 | 7068 7701 9024 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1559 3130 5543 6566 7921 9076 | 0095 1541 3776 4927 6009 7500 9178 |
| 0091 1800 3227 5548 6604 7931 9100 | 0351 1602 3834 5004 6017 7530 9192 |
| 0098 2075 3236 5587 6689 8189 9257 | 0467 2002 3997 5006 6045 7828 9224 |
| 0596 2125 3277 5720 6766 8202 9313 | 0547 2231 4076 5097 6065 7921 9248 |
| 0677 2185 3347 5723 6771 8209 9490 | 0563 2275 4126 5104 6221 7922 9471 |
| 0709 2370 3582 5739 6783 8221 9681 | 0648 2309 4149 5129 6309 8044 9682 |
| 0889 2494 3732 5749 6810 8372 9683 | 0922 2325 4390 5195 6343 8086 9707 |
| 1004 2607 3737 5900 6846 8439 9751 | 0933 2649 4506 5274 6480 8381 9719 |
| 1047 2641 3819 5966 6872 8537 9755 | 1000 2887 4571 5298 6628 8513 9849 |
| 1119 2645 3921 5981 6978 8546 9877 | 1170 2934 4666 5384 6655 8530 9910 |
| 1239 2657 3936 5984 7216 8590 | 1262 3074 4684 5460 6713 8606 |
| 1243 2699 4174 6198 7291 8773 | 1328 3179 4708 5661 6752 8636 |
| 1262 2753 4265 6223 7512 8786 | 1383 3428 4740 5680 6891 8692 |
| 1340 3023 5103 6317 7514 8925 | 1409 3659 4861 5746 7227 8928 |
| 1429 3061 5329 6400 7618 8951 | 1426 3667 4872 5906 7416 8932 |

| SWARNALAXMI LION DIAMOND FRIDAY DrawDate on:01/03/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:228 | DAY - LION SERIES Dr No:87 |
| 1st Prize Rs.50000/- 258855 | 1st Prize Rs.50000/- 135932 |
| 2nd Prize Rs.7000/- 82260 | 2nd Prize Rs.7000/- 46222 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14856 25735 36180 36835 47944 | 13509 24989 35250 46586 57437 |
| 58146 69818 71257 82778 93246 | 68334 79284 79994 81397 92523 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1359 1621 1801 2562 3478 3815 4793 | 1578 2643 2817 2997 3141 4628 5084 |
| 5681 6138 9333 | 6346 8895 9725 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1174 3031 4133 4695 7386 8174 8535 | 1671 2870 3373 4037 4848 6200 6680 |
| 9285 9315 9834 | 6854 6961 7777 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0129 1067 2740 4303 5772 6965 8677 | 0100 1319 2950 4346 5666 7244 9374 |
| 0179 1410 2879 4306 5856 6970 8683 | 0240 1512 3052 4475 5802 7471 9394 |
| 0259 1418 3047 4402 5860 7017 8843 | 0315 1538 3061 4497 5851 7607 9478 |
| 0304 1754 3085 4580 5964 7192 8896 | 0422 1573 3120 4553 5993 8068 9540 |
| 0309 1869 3275 4742 5966 7198 9178 | 0569 1663 3149 4576 6032 8246 9558 |
| 0423 1871 3419 4773 5989 7303 9188 | 0745 1697 3427 4733 6171 8262 9711 |
| 0461 1915 3625 4786 6076 7343 9272 | 0779 1811 3478 4799 6189 8735 9853 |
| 0473 1939 3794 4814 6204 7644 9349 | 0784 1812 3492 4882 6391 8736 9886 |
| 0587 2080 3801 5054 6278 7747 9463 | 0801 1851 3505 4890 6539 8744 9981 |
| 0676 2106 3845 5075 6350 7762 9702 | 0805 2046 3711 4964 6565 8873 9999 |
| 0758 2165 3953 5272 6580 7829 | 0835 2213 4028 5087 6757 8990 |
| 0801 2199 4065 5520 6656 8128 | 0883 2605 4071 5280 6929 9057 |
| 0901 2293 4102 5540 6841 8274 | 1059 2619 4211 5407 6983 9185 |
| 0916 2420 4186 5601 6852 8402 | 1164 2807 4224 5523 7172 9244 |
| 0971 2674 4263 5755 6949 8662 | 1167 2862 4297 5560 7217 9320 |

# రెండు ప్రత్యేక కారిడార్లు

>> నుంచి కరీంనగర్-రామగుండంను కలిపే రాజీవ్ రహదారిలో ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, ఎంట్రీ,ఎగ్జిట్ ర్యాంపుల నిర్మాణానికి మొత్తంగా 11.30 కిలోమీటర్ల కారిడార్ నిర్మాణానికి 83 ఎకరాల భూమి అవసరమని రక్షణ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. నాగ్‌పూర్ హైవే (ఎన్‌హెచ్-44)పై కండ్లకోయ సమీపంలోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి అవుటర్ రింగ్ రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ మొత్తంగా 18.30 కిలోమీటర్ల మేర ప్రతిపాదించామని, అందులో 12.68 కిలోమీటర్లమేర ఆరు లేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి నాలుగు ప్రాంతాల్లో ఎగ్జిట్, ఎంట్రీలకు,భవిష్యత్తులో డబుల్ డెక్కర్ మెట్రో కోసం కారిడార్,ఇతర నిర్మాణాలకు మొత్తంగా 56 ఎకరాల రక్షణ శాఖ భూములు బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.
కేంద్రం ఇచ్చిన అనుమతులతో ఉత్తర తెలంగాణ దిశగా రవాణా మార్గాల అభివృద్ధికి మార్గం సుగమమైంది. హైదరాబాద్ నుంచి శామీర్‌పేట,హైదరాబాద్ నుంచి మేడ్చల్ దిశగా ట్రాఫిక్ ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. అటు నిజామాబాద్,ఆదిలాబాద్,ఇటు కరీంనగర్ రామగుండం వెళ్లేందుకు సికింద్రాబాద్ ఏరియాలోని అత్యంత ఇబ్బందికరంగా మారిన ట్రాఫిక్ సమస్య తొలిగిపోనుంది. హైదరాబాద్ నుంచి కండ్లకోయ వరకు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంతో గ్రేటర్ సిటీ ఉత్తర దిశగా అభివృద్ధి పరుగులు తీయనుంది. జాతీయ రహదారుల విస్తరణకు సంబంధించి అడ్డంకిగా మారిన రక్షణ శాఖ భూముల అడ్డంకులు తొలిగిపోయాయి. గత ప్రభుత్వం కేంద్రంతో అనుసరించిన అహంకార పూరిత వైఖరితోనే ఏళ్లకేళ్లుగా ఎలివేటెడ్ కారిడార్ల అనుమతి ప్రక్రియ నిలిచిపోయింది. ఎనిమిదేండ్లుగా అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభించటం పట్ల ముఖ్యమంత్రి ఆనందం వ్యక్తం చేశారు. కేవలం 80 రోజుల కొత్త ప్రభుత్వం ఈ అనుమతులు సాధించటం తమ చిత్తశుద్ధిని చాటిందని చెప్పారు. ఢిల్లీకి వెళ్లినప్పుడల్లా తెలంగాణ రాష్ట్రానికి సాధించుకోవాల్సిన అవసరాల కోసం కేంద్ర మంత్రులను కలిసి లేఖలు అందించిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరినైనా ఎన్నిసార్లయినా కలిసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో సన్నిహిత,స్నేహ సంబంధాలను కొనసాగిస్తామని చెప్పారు. రాజకీయ వైషమ్యాలు,పార్టీల సిద్దాంతాలేవైనా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలే తమకు అత్యంత ప్రాధాన్యమని ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు. కేంద్ర రక్షణ శాఖ సూచనల మేరకు త్వరలోనే ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాలు తలపెడుతున్నామని అన్నారు.

# ప్రారంభమైన ఉచిత విద్యుత్

>> గృహజ్యోతి పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా 1,09,01,255 దరఖాస్తులురాగా, ఇందులో 64,57,891 దరఖాస్తులు ఆధార్‌తో అనుసంధానమైన తెల్లరేషన్ కార్డులను కలిగి ఉన్నారని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం నిర్ధారించింది. వీరిలో కూడా 39.09 లక్షల మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ కలిగి ఉండటంతో, వీరికి 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్‌ను వర్తింప చేసేందుకు ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎస్పీడీసీఎల్) పరిధిలో కొందరికే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందుతోంది. ఇప్పటి వరకూ పరిశీలిన దరఖాస్తుల్లో 30 లక్షల మంది వినియోగదారుల వివరాలను ఉచిత విద్యుత్ అమలు కోసం సెంటర్ ఫర్ గుడ్ దవర్నెన్స్ (సీజీజీ)కి సమర్పించినట్లు సంబంధిత విద్యుత్ శాఖ అధికారవర్గాల ద్వారా సమాచారం. దీంతో శుక్రవారం నుండి వీరికి మాత్రమే ఉచిత విద్యుత్ అమలు చేసి సున్నా బిల్లులు జారీ చేస్తున్నారు. ఇందులో హైదరాబాద్‌కు సంబంధించి కేవలం 55 శాతం మందికి మాత్రమే ఉచిత విద్యుత్ అమలు చేసే అవకాశం ఉందని ఎస్పీడీసీఎల్ అధికారవర్గాలు చెబుతున్నాయి. తెల్ల రేషన్ కార్డు తప్పని సరి కావడం, ఒకే ఇంట్లో ఒక్కరికి మాత్రమే వర్తింప చేయడం, నేరుగా విద్యుత్ కనెక్షను దరఖాస్తుదారుని పేరుతో కలిగి, వారి పేరు మీదనే ఆధార్ ఉన్న వారిని ఎంపిక చేశారు. ప్రజాపాలనలో హైదరాబాద్ పరిధిలోని జీహెచ్ఎంసి, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 19.85 లక్షల మంది ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో ఇప్పటి వరకూ 99 శాతం దరఖాస్తుల పరిశీలన పూర్తి అయిందని అంటున్నాయి. అయితే హైదరాబాద్ పరిధిలో కేవలం 11 లక్షల మందికి మాత్రమే ఉచిత కరెంటు పథకానికి ఎంపిక చేశారు. మిగిలిన 8.85 లక్షల మందికి సంబంధించిన దరఖాస్తులు రకరకాల సాకులతో ఎస్పీడీసీఎల్ అధికారులు పక్కనపెట్టడం పట్ల వినియోగదారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది..

# ఒక్క ఎకరాకైనా రాని నీళ్లు

>> కర్వేన, జడ్చర్ల మండలంలోని ఉదండాపూర్ ప్రాజెక్టులను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వంశీచంద్‌రెడ్డి మాట్లాడారు. 2009లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పాలమూరు ప్రజలు ఓట్లేసి కెఆర్‌ను ఎంపిగా గెలిపిస్తే ఆయన మాత్రం పాలమూరు ప్రజలపై పగపెంచుకున్నారని తెలిపారు. రైతుల నోట్లో మట్టికొట్టిన దుర్మార్గపు రాజకీయ నాయకుడు కెసిఆర్ అని దుయ్యబట్టారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు 70శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. అందుకే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు రూపంలో కెసిఆర్‌కు ప్రజలే బుద్ధి చెప్పారని అయినా బుద్ధి రాలేదన్నారు. పదేండ్లు తెలంగాణ ప్రజలను మోసం చేసి, రాష్ట్రాన్ని దోచుకున్న గజదొంగలు మళ్లీ నేడు చలో మేడిగడ్డ అంటూ డ్రామాలు చేస్తున్నారని చెప్పారు.

## వారం - వర్జ్యం

తేది: 02-03-2024, శనివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
షష్ఠి ఉ 7. 55, విశాఖ మ 2:41
వ:సా 6:54-8:34, దు:ఉ 06:34 - 08:09,
శుభసమయం ఉ.7:45-8:00,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు

## వార్తాఫలం

**మేషం:** కోర్టు తిరుపులు అనుకూలం. కొత్త అవకాశాలు లభిస్తాయి.

**వృషభ:** పారిశ్రామిక రాజకీయ అనుకూలం కొత్త వాహనం లాభం.

**మిథునం:** ఓర్పు సహనం నశిస్తాయి. ఖర్చులు పెరుగుతాయి. శుభవార్త వింటారు.

**కర్కాటకం :** వీసా పాసుపోర్టు అనుకూలం ప్రమోషన్ లభిస్తుంది

**సింహం:** రాజకీయులు అనుకూలం పదవి ప్రప్తి. ఆరోగ్యం జాగ్రత్త.

**కన్య:** విందు వినోదాలు శుభకార్యాలలో పాల్గొంటారు. ఖర్చులు అధికం

**తుల :** కల రంగంలోని వారికి కొత్త అవకాశాలు. కాంట్రాక్టు లభిస్తాయి

**వృశ్చికం:** మంచి సంబంధం కుదురుతుంది. కొత్త పరిచయాలు లాభం.

**ధనుస్సు:** మీ ప్రణాళికలో మార్పులు. ఆదాయం, వ్యయాలు సమానం.

**మకరం :** దీర్ఘకాలిక సమస్యలు కొలిక్కి వస్తాయి. సొంత ఇల్లు కొనుగోలు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆదాయం, వ్యయాలు సమానం.

**మీనం :** కొత్త సరుకు ఆముడు పోతుంది. కార్యక్రమాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బిజెపి మాకు ప్రత్యామ్నాయం.. బిఆర్ఎస్ పోటీ అనుకోవడలేదు

## మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి, పొన్నం చిట్‌చాట్

**హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ నల్లగొండలో పోటీ చేస్తే దేశంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం ఆయన నల్లగొండ నుంచి పోటీ చేయాలని నా వ్యక్తిగత అభిప్రాయం అని తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వాళ్ళు పోటీ చేస్తారా లేదా అనేది క్లారిటీ లేదు పోటీ చేస్తే నాలుగులక్షల మెజార్టీతోగెలిపిస్తాం. నల్లగొండ పార్లమెంట్ సెగ్మంట్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అత్యధిక మెజార్టీతో గెలుపొందామని మా అందరిలో కంటే ఎక్కువ కొమటిరెడ్డి ఓట్లు సంపాదించాడని ఉత్తమ్ అనగానే ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతి లేదు లేదు నేను ఎక్కువ మెజార్టీ పొందానని అనగానే కొమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఆమె వ్యాఖ్యలను బలపరుస్తూ 58,172ఓట్లు సంపాదించారని అన్నారు. రాహుల్‌గాంధీ పోటీ చేయాలని మేం బలంగా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు.లోక్‌సభ ఎన్నికలలో 17స్థానాలకు 16స్థానాలు గెలుచుకుంటామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆర్అండ్‌బి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో మాకు ప్రత్యర్ధి బిఆర్ఎస్ మాత్రమేనని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీని నల్లగొండ, భువనగిరి ఎక్కడి నుంచైనా పోటీ చేయమని ప్రపోజల్ పెట్టామని కొమటిరెడ్డి గుర్తుచేశారు. నరేంద్రమోడీ కన్నా ఒక లక్ష మెజార్టీ ఎక్కువ తెచ్చే బాధ్యత నాది అని ఆయన తెలిపారు. బండిసంజయ్‌ను అర్వింద్‌ను ప్రజలు మరిచిపోయారని ఆయన అన్నారు. నాకు రెండు వేల కోట్లు ఉన్నాయంటే భయమైందని కొమటిరెడ్డి అన్నారు. రాజకీయాలతో ఆస్తులు పోగొట్టుకున్నాం అని ఆయన అన్నారు. నా పేరు మీద ఎక్కడైనా ఆస్తులు ఉంటే అర్వింద్‌కు ఇస్తాను అని ఆయన తెలిపారు.

ప్రభాకర్ తల్లిపై జుగుప్సాకరంగా మాట్లాడినారని ఆయన అన్నారు.రాజీకీయాల్లో ఇంతదిగజారుడు తగదని ఆయన అన్నారు ప్రభుత్వాలను కూల్చడం మోడీ చర్యలు దుర్మార్గం అని అన్నారు. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల తరువాత బిఆర్ఎస్ బిజెపి ఉనికి ఉండదు.బిజెపికి ఒకటి రెండు సీట్లుకూడా రావు .పొన్నంకు ప్రధాని క్షమాపణ చెప్పాలి. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నేను రాముడి భక్తుడిని అని నేను ఎన్నడు రాముడి పుట్టకపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయలేదని ఆయన తెలిపారు. ఏదైనా తప్పుమాట్లాడితే రికార్డు ఉంటుందికాదా చూపుమను అని అన్నారు. కానీ నా తల్లి స్వర్గంలో నుంచి బాధపడుతుందని ఆయన బతికున్న మా అమ్మ పట్ల వ్యాఖానించారని అన్నారు.

# కేంద్రంలో మూడోసారి అధికారంలోకి బిజెపి

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ధీమా

**హైదరాబాద్ (అడ్డగుట్ట), మార్చి 1, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోడి వచ్చిన తరువాతనే దేశం ప్రశాంతంగా మారిందని, భారత్‌ను ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయని, 3వ సారి కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తుదని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి తెలిపారు. బిజెపి సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం అడ్డగుట్టలో నిర్వహించిన యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడి వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వికలాంగులను దివ్యాంగులుగా ప్రకటించి వారికి సరైన గుర్తింపు ఇచ్చారన్నారు. దేశం వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎన్నికల సర్వేలో కేంద్రంలో బిజెపి 3వ సారి టాప్‌లో నిలుస్తుందని ప్రకటించాయన్నారు. దేశంలో అవినీతి రహిత శాంతి భద్రతలు,బడుగు బలహీనులకు సంక్షేమ పాలనకు అందించే విధంగా తొమ్మిదిన్నర యేండ్లు నరేంద్ర మోడి ప్రభుత్వ పాలన కొనసాగుతుం దన్నారు. దేశం కోసం, పిల్లల భవిష్యత్తు కోసం పేద ప్రజల సంక్షేమం కోసం ఓటువేసే విధంగా ప్రజలను చైతన్యం చేయడానికి విజయ సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహంకాలి జిల్లా అధ్యక్షుడు శ్యామ్ సుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాని, గ్రేటర్ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎన్వీ.ఎస్.ఎస్.ప్రభాకర్,వికలాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి నాగేశ్వర్ రావ్, బిజెపి నేత ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి విద్యా సంస్థల చైర్మన్ మల్క కొమురయ్య, బిజెపి నాయకులు రవిప్రసాద్ గౌడ్, నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అడ్డగుట్టలో భారీ బైక్‌ర్యాలీ**

బిజెపి తలపెట్టిన విజయం సంకల్ప యాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ అడ్డగుట్ట బిజెవైఎం అధ్యక్షుడు గెల్లు ఉదయ్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్వాగతం పలికి బారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.



మహేంద్రహిల్స్ డిపిఎస్ స్కూల్ వద్ద దివ్యాంగులతో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు



మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసు..

## రూ.580 కోట్లు స్తంభింపచేసిన ఇడి

**ఛత్తీస్‌గఢ్, మార్చి 1:** చత్తీస్‌గఢ్‌లో సంచలనం సృష్టించిన మహాదేవ్ బెట్టింగ్ యాప్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఢిల్లీ ముంబయి,కోల్‌కతాలో దాడులు నిర్వహించిన ఈడీ యాప్ ప్రమోటర్‌కి చెందిన రూ. 580 కోట్లు స్తంభింప చేసింది. ఏడాదికి పైగా ఈ విచారణ కొనసాగుతుండగా.. బెట్టింగ్ యాప్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటి వరకు దాదాపు రూ.1200 కోట్లకు పైగా ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. 9 మందిని అరెస్టు చేశారు. ఫిబ్రవరి 28న కోల్‌కత్తా, గురుగ్రామ్, ఢిల్లీ, ఇండోర్, ముంబయి, రాయ్‌పుర్‌లోని వివిధ ప్రాంతాల్లో జరిపిన సోదాల్లో రూ.1.86 కోట్ల విలువైన నగదు, రూ.1.78 కోట్ల విలువైన వస్తువులను ఈడీ స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. కోల్‌కత్తాకు చెందిన టిబ్రేవాల్ అనే వ్యక్తి దుబాయ్‌లో ఉన్నట్లు ఈడీ తెలిపింది.

## కెఆర్ఎంబికి ప్రాజెక్టులు అప్పగించేది లేదు

### కేంద్ర జలశక్తికి చేరిన అసెంబ్లీ తీర్మానం

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** కృష్ణానది యాజమాన్య బోర్డుకు ప్రాజెక్టులు అప్పగించలేమని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మాణం కేంద్రజలశక్తి శాఖకు శుక్రవారం చేరింది. కృష్ణా ప్రాజెక్టులు కెఆర్ఎంబి సంబంధిత అంశాలపై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం తరుపున నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రవేశపెట్టారు. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శాసనసభ్యులకు వివరించారు. అసెంబ్లీ ఎన్నికలరోజు ఎపి ప్రభుత్వం సాగర్‌పై పోలీసులను మోహరించి చేసిన హంగామాను కూడా వివరించారు. ఏపిప్రభుత్వం రోజుకు 3 టిఎంసిలను తరలించుకు పోతూ ఉంటే ఆనాటి తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోలేదని తెలిపారు. తెలంగాణలో కృష్ణానదికి 62 శాతం క్యాచ్‌మెంట్ ఏరియా ఉందని అదే నిష్పత్తిలో నీటివాటా అడగకుండా 219టిఎంసిల నీటిని మాత్రమే తెలంగాణ ప్రభుత్వం ఒప్పు కోవడం కూడా ఉత్తమ్ నిందించారు. బిఆర్ఎస్ పాలకుల అసమర్థత వల్ల మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలు తీవ్రంగా నష్టపోతున్నాయని కెఆర్ ఎంబికి, కేంద్రజసంఘంకు అసెంబ్లీ తీర్మాణాలు పంపారు. అసెంబ్లీ తీర్మానాలు కెఆర్‌ఎంబి జలశక్తి మంత్రిత్వశాఖ దృష్టికి తెచ్చింది.

# గృహజ్యోతిని ప్రారంభించిన డిప్యూటీ సిఎం

## జీరోబిల్ తీసి లబ్ధిదారులకు ఇచ్చిన భట్టి విక్రమార్క

### వడ్డీలేని రుణాలు ఇస్తున్నాం

### మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**ఖమ్మం, మార్చి1, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా పేదలకు 200యూనిట్ల ఫ్రీ కరెంట్ పథకాన్ని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించారు.ఇది వరకే సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఫ్రీకరెంట్‌తో పాటు రూ.500లకే ఇచ్చే పథకాన్ని భట్టి విక్రమార్క ప్రారంభించినప్పటికి శుక్రవారం తన సొంత నియోజకవర్గం మధిర పరిధిలోని గ్రామంలో ఫ్రీకరెంట్‌కు సంబంధించిన జిరో బిల్లును తన చేతుల మీదుగా తీసి లబ్దిదారులకు అందజేశారు.పేదల ఇండ్లలోకి తాము వెళ్లి స్వయంగా విద్యుత్ బిల్లును స్కాన్ చేసే మిషన్‌ను ఉపయోగించి జిరో బిల్లు తీసి ఆ ఇంటి యజమానులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేద ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించి వారికి ఉపయోగపడే పథకాలను అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గత ప్రభుత్వ తప'డు విధానాలతో పూర్తిగా దెబ్బతిన్నప్పటికి ప్రజాపాలనను అందించే లక్ష్యంతో పనిచేస్తున్న తమ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వందశాతం అమలు చేస్తామని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల్లో ఇప్పటికే 4గ్యారెంటీలు అమలు చేస్తున్నామని మరో 2 గ్యారెంటీలు కూడా త్వరలోనే అమల్లోకి తెస్తామని ఆయన ప్రకటించారు.

**రూ.11.25 కోట్లతో రోడ్లకు శంకుస్థాపనలు**

మధిర నియోజక వర్గంలోని ముదిగొండ మండల పరిధిలో రూ.11.25కోట్ల ఖర్చుతో సీతారామపురం, మేడిపల్లి, గోకినపల్లి గ్రామాల నుంచి వెళ్లే రహదారుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు.మల్లు భట్టి విక్రమార్క గతంలో మధిర నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించిన సందర్భంగా తన నియోజకవర్గంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలన్నింటిని ఆయన అద్యాయనం చేశారు.ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకొని వాటిన్నంటిని పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా సీతారామపురం రోడ్డు,రూ.2.20కోట్లతో నిర్మించేందుకు శంకుస్థాపన చేయగా, మేడేపల్లి రోడ్డు రూ.3.75కోట్లు, గోకినపల్లిరోడ్డుకు రూ.5.30కోట్ల రూపాయల ఖర్చుతో శంకుస్థాపనలు చేశారు. రాష్ట్రంలో టిఎస్‌పిఎస్సీని భ్రష్టు పట్టించి ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను గత ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని తమ ప్రభుత్వం రాగానే టిఎస్‌పిఎస్సీని ప్రక్షాళన చేసి రెండున్నర నెలల్లోనే 25వేల ఉద్యోగాలు ఇచ్చామని తాజాగా 11వేలకు పైగా మెగా డిఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు వేశామని డిప్యూటి సిఎం పేర్కొన్నారు.

# త్వరలోనే మహిళలకు వడ్డీలేని రుణాలు

## ప్రతి పేదవాడు చదువుకునేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

### స్వయంగా జీరో బిల్లింగ్ తీసి లబ్ధిదారులకు అందజేసిన భట్టి

**ముదిగొండ, మార్చి 1, ప్రభాతవార్త :** త్వరలోనే మహిళలకు వడ్డీలేని రుణాలు అందజేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పేదల పిల్లలు ప్రతి ఒక్కరూ చదువుకునేలా చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. శుక్రవారం ముదిగొండ మండలంలో సీతారాంపురం, గోకినపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. ముందుగా గృహజ్యోతి లబ్ధిదారులకు స్వయంగా జీరో బిల్ తీసి ఇచ్చి పథకాన్ని ప్రారంభించారు. ప్రతి విద్యార్థి ఇకనుండి కోచింగ్ తీసుకోవడం కోసం లక్షల్లో అప్పు చేయాల్సిన అవసరం ఉండదని వారి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే 15 రోజుల్లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ ద్వారా ఆన్‌లైన్ లో ఉచిత శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీల నియోజకవర్గాల్లో నిపుణులైన లెక్చరర్లతో పోటీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ప్రారంభిస్తామన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేస్తాం అని ఎన్నికలవేళ చెప్పామని, ప్రస్తుతం చేసి చూపిస్తున్నాం అన్నారు. గత పది సంవత్సరాలుగా గ్రూప్ 1 ఉద్యోగాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 25 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశాం అన్నారు. లీకులు లేకుండా పారదర్శకంగా ఉద్యోగాలు వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. పేద తల్లులు కూలీనాలి చేసి హైదరాబాదులో పిల్లల కోచింగ్‌లకు, హాస్టల్లో ఉండేందుకు డబ్బులు పంపితే గత ప్రభుత్వంలో నోటిఫికేషన్ లేక తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు. తమ బిడ్డలను కూలి చేసి కోచింగ్ లకు పంపాం, పేపర్ లీకేజీలతో అల్లాడిపోతున్నాం, మా బిడ్డలకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయని ఆదిలాబాద్ జిల్లాలో పీపుల్స్ మార్చ్ పేరిట చేసు పాదయాత్ర చేస్తున్నప్పుడు పేద తల్లులు చేతులు పట్టుకుని ఏడ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. మొదటిసారిగా తాను బడ్జెట్ ప్రవేశపెడుతున్నప్పుడు తన పాదయాత్రలో ఎదురైన సంఘటనలు అన్నిటిని గుర్తుకు చేసుకున్నానని తెలిపారు. డిసెంబర్ 7ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, నాటి నుంచి డ్వాక్రా సంఘాలకు వడీ లేని రుణాలు ఇవ్వాలని నిరయించాం. డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని నిర్ణయించాం. డ్వాక్రా సంఘాల మహిళలు తీసుకున్న రుణాల వడ్డీని ప్రభుత్వమే చెల్లిస్తుంది. కొద్ది రోజుల్లో బారీ సభ పెట్టి వడ్డీ మాఫీ కి సంబంధించిన చెక్కులను పంపిణీ చేస్తామన్నారు. వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు గ్రామాల్లో చదువులు, ఆరోగ్యం, వ్యాపారం వంటి వాలటిపై ఖర్చు చేయడం మూలంగా మార్కెట్లో పెద్ద ఎత్తున మనీ సర్కులేషన్ జరిగి ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడుతుందన్నారు. డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ఎదిగి గ్రామాల్లో కొన్ని చోట్ల వడ్డీలకు ఇచ్చే స్థాయికి చేరిన సంఘటనలు మనం చూస్తామన్నారు.

# సివిల్స్ పాసయినా.. మోసాలు చేస్తూ..!

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** అతని పేరు సీతయ్య (35). ఉన్నత చదువులు చదివి ఐఎఎస్ సాధించాలనే పట్టుదలతో సివిల్స్‌కు కష్టబడి చదివి మెయిన్స్‌లో కూడా ఉత్తీర్ణుడయ్యాడు. అయితే ఇంటర్వ్యూలో సరిగ్గా జవా బులు ఇవ్వకపోవడంతో ఏ ఉద్యోగానికి ఎంపిక కాలేదు. మరోసారి ప్రయ త్నించి వుంటే అతను కచ్చితంగా ఐఎఎస్ లేదా మరేదైనా ఉద్యోగం సాధించేవాడేమో..? కానీ దారితప్పాడు. కార్పొరేట్ కంపెనీల్లో మంచి ఉద్యోగం ఇప్పిస్తానని ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడుతూ నమ్మించి అమాయకులను మోసం చేయసాగాడు. అనేక మందిని మోసం చేసి లక్షలాది రూపాయలను కాజేశాడు. అయితే మోసపోయిన ఓ బాధితుడి ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు సీతయ్యను కటకటాల్లో నెట్టారు. వివరాలను సైబర్ క్రైం డిసిపి ధరావత్ కవిత శుక్రవారం మీడియాకు వెల్లడించారు. విజయవాడకు చెందిన సీతయ్య (35) 2020లో సివిల్స్‌లో మెయిన్స్ పాసైనా ఇంటర్వ్యూలో ఎంపిక కాలేదు.

ఆ తరువాత ఇతను హైదరాబాద్‌లోని బాచుపల్లికి మకాం మార్చి ఆన్‌లైన్ గేమింగ్‌కు అలవాటు పడి లక్షలాది రూపాయాలు పోగొట్టుకున్నాడు. ఇదే సమయంలో హైదరాబాద్ నుంచి విజ యవాడకు కారులో వెళుతున్న సమయంలో తనకు తారసపడ్డ యువకులను బడా కంపెనీల్లో ఉన్నత ఉద్యోగం పేరిట ఎరవేస్తూ లక్షలాది రూపాయలు తీసుకుని నకిలీ అప్పాయింట్‌మెంట్ లెటర్లను ఇచ్చే వాడు. ఇతడి మాటలు నమ్మి మోసపోయిన హైదరాబాద్‌కు చెందిన పవన్‌కుమార్ మాదిరిగానే ఈ తరహా కేసులు ఆరు వున్నట్లు తేలింది. దీంతో బాధితుడు సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై కేసు నమోదు చేసిన సైబర్‌క్రైం పోలీసులు సీతయ్యను హైదరాబాద్‌లోని బాచుపల్లిలో అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత మరణానికి కారణమైన టిప్పర్ గుర్తింపు

**అమీన్‌పూర్, మార్చి 1, ప్రభాతవార్త:** కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత గతవారం పటాన్‌చెరు ఒఆర్ఆర్‌పై కారు ప్రమాదంలో మృతి చెందిన ఘట నలో మరణానికి కారణమైన టిప్పర్‌ను గుర్తించారు. ప్రమాదం జరిగిన దగ్గర నుంచి ముత్తంగి ఎగ్జిట్ దగ్గర సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా ఆర్టీవో అధికా రుల సహకారంతో టిప్పర్ వెనుక వైపున డ్యామేజ్ కావడంతో టిప్పర్‌ను గుర్తించిన పటాన్‌చెరు పోలీసులు సీజ్ చేశారు. టిఎస్ 08 యూజే 0025 టిప్పర్‌ను వెనుక నుండి ఢీకొట్టిన ఎమ్మెల్యే లాస్య నందిత కారు. ఎమ్మెల్యే లాస్యనందిత కారు వేగంగా టిప్పర్‌ను ఢీకొట్టడంతో టిప్పర్ వెనక భాగం దెబ్బతింది. ప్రమాదం జరిగిన రోజు నుండి వాహనంపై సస్పెన్షన్ కొనసాగుతుంది. ఇప్పటి వరకు ఈ టిప్పర్ ఎక్కడిది అనే సస్పెన్స్ వీడలేదు.



పోలీసులు సీజ్ చేసిన టిప్పర్

# ఉమ్మడి జిల్లాకు రూ.9.38 కోట్లు ఎంపి నిధులు

## వందశాతం నిధులు సద్వినియోగం

### బిఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం ఎంపి నామా



**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఎంపీ నిధుల నుంచి మొత్తం 218 పనులకు రూ.9కోట్ల 80లక్షలకు ప్రతిపాదనలు పంపగా ఇప్పటివరకు 201 పనులకుగాను రూ.9.కోట్ల 38లక్షలు మంజూరైనట్లు బిఆర్ఎస్ లోక్‌సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన పదవికాలంలో వందశాతం ఎంపీ నిధులను సద్వినియోగం చేసుకున్నామని పేరొ ్కన్నారు. మంజూరైన ఎంపీ నిధులను సిసిరోడ్లు, కల్వర్టులు,స్కూల్ హెల్త్ సెంటర్, అంగన్‌వాడి భవనాల కాంపౌండ్ గోడల నిర్మాణానికి,కరెంట్‌పోల్స్, కొత్తలైన్ ఏర్పాటుకు ఖర్చు చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ మొత్తం నిధుల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 19 పనుల కోసం రూ.79లక్షల 50వేలు, ఖమ్మంజిల్లాకు రూ.4కోట్ల 14లక్షల,60వేలు కేటాయించినట్లు నామ పేర్కొన్నారు.పార్టీ స్థానిక ప్రజా ప్రతినిధులు,బడుగు,బలహీన వర్గాలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని, అన్ని వర్గాల వారికి ఎంపీ నిధులు కేటాయించినట్లు చెప్పారు. మధిరలో ఎస్సీ కమ్యూనిటీహాలు నిర్మాణానికి రూ.20లక్షలు,జిలుగుమాడు జడ్పీ స్కూల్ కాంపౌండ్‌వాల్‌కు, మాటురుపేటలో పిహెచ్‌సి, అంగన్‌వాడి సెంటర్‌లకు కాంపౌండ్ వాల్‌కు,అశ్వారావుపేటలో రైతుల కోసం కల్వర్టు నిర్మాణానికి నిధులు ఇచ్చామన్నారు. రఘునాధపాలెం మండలం జికె బంజర గ్రామ పంచాయితి భవనం,దుబ్బతండలో ఎంపిపిఎస్ స్కూల్ కాంపౌండ్‌వాల్‌కు, చింతగుర్తి హెల్త్ సబ్‌సెంటర్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. ఖమ్మంజిల్లా ఏరియాలో సిసి రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి రూ.28లక్షలు కేటాయించా మన్నారు. తల్లాడ మండలం రామనుజవరంలో ఓపెన్ జిమ్, చిల్డన్ పార్క్‌కోసం రూ.10లక్షలు మంజూరు చేశామని నామ వివరించారు. సింగరేణి మండలం గాదెపాడు, రఘునాధపాలెం మండలం రేగల చెలక,బోనకల్ మండలం రావినూతల, ఎర్రుపాలెంమండలం నర్సింహాపురం గ్రామాల్లో కరెంట్‌పోల్స్, కొత్తలైన్ల ఏర్పాటుకోసం రూ.15లక్షలు మంజూరు చేసి నట్లు నామ వెల్లడించారు. మధిర మండలం ఆత్కూరు, సిరిపురం, మాటూరుపేట, కూసుమంచి మండలం లోక్యతండా, కొత్తతండా, మురళితండా,పోచారం, గంగబండతండా, లింగారంతండా, పెరికసింగారం మొదలైనవి. వైరా మండల పరిధిలోని గొల్లపూడి,పాలడుగు, దాచాపురం, ఖానాపురం, రెబ్బవరం, తాటిపూడి నేలకొండపల్లి మండలం చెర్వుమాదారం, కోరట్లగూడెం గ్రామాలకు ఎంపీ నిధులు మంజూరు చేశామన్నారు.అలాగే బోనకల్ మండలం ముష్టికుంట్ల, బ్రాహ్మణపల్లి, రావినూతల, మోటమర్రి,ఆళ్లపాడు, చొప్పకట్లపాలెం,లక్ష్మీపురం, ముదిగొండ మండలం న్యూలక్ష్మీపురం, గంధసిరి,బాణాపురం,వేంసూరు మండలం కంద్రుగట్ల మల్లెల, కల్లూరుమండలం యజనారాయణ పురం, చింతకాని మండలం ప్రొద్దుటూరు, లచ్చగూడెం, బస్వాపురం, తిమ్మినేనిపాలెం, రఘునాధపాలెం మండలం జికె బంజర, రఘునాధపాలెం చింతగుర్తి రేగలచెలక, ఖమ్మం రూరల్ మండలం కొండాపురం, ముత్తగూడెం ఎంవీపాలెం తదిరాలకు తాజాగా ఎంపీ నిధులు కేటాయించినట్లు ఆయన పేర్కొన్నారు.

# దళారుల తీరుపై మిర్చి రైతుల ఆందోళన

## క్వింటాకు రూ.3వేలు పతనమైన ధర

### మార్కెట్ అధికారుల తీరుపై మంత్రి తుమ్మల ఆగ్రహం

**ఖమ్మం, మార్చి1, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** ఖమ్మం మిర్చి మార్కెట్‌లో దళారుల మాయాజాలం కొనసాగుతోంది. మూడు రోజుల్లో మిర్చి ధర క్వింటాకు 3వేలు పతనం కావడంతో మిర్చిరైతులు శుక్రవారం ధర్నాకు దిగారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పరిధిలో మిర్చి కొనుగోలు చేసే వ్యాపారులు కుమ్మకై సిండికేట్ అయ్యారు. మిర్చిధరను తగ్గిస్తున్నారని రైతులు ఆరోపిస్తూ పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.గతంలో కూడా ఖమ్మం మార్కెట్‌లో దళారుల తీరుపై రైతులు నిరసన తెలిపి అయినప్పటికి మారకపోతే చివరకు తిరగబడి దాడులు చేసిన విషయం తెలిసిందే.ఒక సందర్భంలో మార్కెట్‌కు నిప'పెట్టడం, రైతులపై కేసులు వంటి రాష్ట్ర స్థాయి సంచలన ఘటనలకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కేంద్ర బిందువుగా మారింది.కాగా ఇప'డు కూడా ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో దళారుల తీరు మారలేదని రైతులు ఆందోళనకు దిగారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటినే అందిన వేతనాలు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు ఫిబ్రవరి నెలకు సంబంధించిన వేతనాన్ని తెలంగాణ రాష్ట్ర సర్కార్ 1వ తేదీనే చెల్లించింది. వారి బ్యాంకు ఖాతాలకు శుక్రవారం రోజునే వేతనాలను జమ చేసింది. ఈ మేరకు 3,69,200 మంది రెగ్యులర్ ఉద్యోగులు, మరో 2,88,000 మంది పెన్షన్‌దారుల ఖాతాల్లో వారి వేతనాలను విడుదల చేసింది. నెల మొదటి తేదీనే జీతాలు పడటంతో ప్రభుత్వ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నెలలో మొదటి తేదీనే వేతనాలు చెల్లిస్తోంది.

## రాడిసన్ హోటల్ డ్రగ్స్ కేసు

# పోలీసు విచారణకు డైరెక్టర్ క్రిష్

### వైద్యపరీక్షలు నిర్వహించిన పోలీసులు

### మరో ఇద్దరు డ్రగ్స్ సరఫరాదారుల గుర్తింపు



డైరెక్టర్ క్రిష్(ఫైల్)

**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 1, ప్రభాతవార్త:** గచ్చిబౌలి రాడిసన్ బ్లూ డ్రగ్స్ పార్టీ కేసులో నిందితుడిగా ఉన్న టాలివుడ్ డైరెక్టర్ క్రిష్ గచ్చిబౌలి పోలీసుల విచారణకు హాజరయ్యాడు. శుక్రవారం ఉదయం హైకోర్టులో ముందస్తు బెయిలు పిటీషన్ దరఖాస్తు చేసుకున్న క్రిష్ సాయంత్రం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు వచ్చాడు. ఈ సందర్భంగా గచ్చిబౌలి పోలీసులు రాడిసన్ డ్రగ్స్ పార్టీపై క్రిష్‌ను విచారించారు. అనంతరం క్రిష్‌ను వైద్య పరీక్షల కోసం తరలించిన పోలీసులు న్యాయవాదుల సమక్షంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఓవైపు తాను రాడిసన్ డ్రగ్స్ పార్టీలో పాల్గొనలేదని ప్రకటించిన క్రిష్, మరోవైపు డ్రగ్స్ పార్టీ కేసు వెలుగు చూడడంతోనే అజ్ఞాతంలోకి వెళ్లాడు. పోలీసులు క్రిష్ కోసం 160 సిఆర్‌పిసి నోటీసులు జారీ చేసి అతని ఇంటికి అంటించారు. పోలీసులు నోటీసులను రెండు, మూడుసార్లు జారీ చేయడంతో చివరికి ముందస్తు బెయిలు కోసం హైకోర్టులో దరఖాస్తు చేసుకున్న క్రిష్ శుక్రవారం సాయంత్రం గచ్చిబౌలి పోలీసుల ముందుకు వచ్చాడు. వైద్య పరీక్షల్లో క్రిష్ కొకైన్ తీసుకున్నట్లు తేలితే పోలీసులు అరెస్టు చేయనున్నారు.

**మిగిలిన నిందితులు మిస్సింగ్...**

ఈ కేసులో సంబంధం ఉన్న మిగిలిన నిందితులు సైతం పరారీలో ఉన్నారు. డ్రగ్స్ పార్టీని నిర్వహించిన వివేకానంద, టాలివుడ్ నిర్మాత కేదారినాథ్, వ్యాపారవేత్త నిర్భయ్, డ్రగ్స్ సరఫరాదారులు అబ్బాస్‌అలీ జాఫ్రీ, మీర్జా వహీద్, వివేకానంద డ్రైవర్ ప్రవీణ్‌లను పోలీసులు అరెస్టు చేయగా, డైరెక్టర్ క్రిష్‌తోపాటు నటి లిషీగణేషా, యూట్యూబర్ శ్వేత, సందీప్, నీల్‌లు పరారీలో ఉన్నారు.

**మరో ఇద్దరు డ్రగ్స్ సరఫరాదారుల కూపీ**

కాగా రాడిసన్ హోటల్ డ్రగ్స్ పార్టీ కేసు పోలీసు విచారణలో అబ్బాస్ పాతబస్తీకి చెందిన మీర్జా వహీద్ వద్ద డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు వెల్లడించడంతో మీర్జా వహీద్‌ను సైతం పోలీసులు అరెస్టుచేసి విచారించారు. ఈ క్రమంలో వహీద్‌కు డ్రగ్స్ సరఫరా చేసిన మరో ఇద్దరు సప్లయర్ల వివరాలను సైతం పోలీసులు సేకరించినట్లు సమాచారం.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.55/VMC/CDB/2023-24, Dt.01-03-2024
GGMP, Roads, Drains, Steps, Patches, RCC, Approaches, Repairs, HDPE Pipe Line, Pipe Lines, New Ramp, UGD, Wall, Culverts, Slabs, Toilets, Demolition of existing Sujala Water Plant on Nunna-Nuzvid Road (Open Auction- Box Tender) (Total 79 works)-Est. Amount 2043.27 Lakhs
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@www.tender.apeprocurement.gov.in.
S/d-
For COMMISSIONER

తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR డివిజన్, భద్రాచలం
Lr నెం.D4/టెండర్స్/2023-24,తేది: 29.02.2024కు అనుబంధం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR భద్రాచలం
క్ర.సం. 01. మండలం పేరు: బూర్గంపహాడ్, టెండర్ ప్రకటన నెట్ నం & తేది: 07/2023-24, తేది: 29-02-2024. పని పేరు : కరకగూడెం (మం) లో సమత్ బట్టుపల్లి (గ్రా & గ్రా.పం) వద్ద చెరువు ఫూటీస్ మెట్లు నిర్మాణం. గ్రాంట్: CDP 2022-23. అంచనా ధరలు: లక్షల్లో 10.00. సంబంధిత EE యొక్క పేరు,చిరునామా: బి.మాంగ్యా EE.PR భద్రాచలం. 1 పై పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి. టెండర్‌దారులు పై పనికి టెండర్ షెడ్యూల్‌ను 04-03-2024 నుండి ఆపై ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోనవచ్చును. చివరి తేది,సమయం: 11-03-2024 మ. 3:30గం. వరకు. సంప్రదించవలసిన నం: 08743-231312 2) తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
DIPR.No.2866-DP/CL/Advt/1/2023-24 తేదీ:01.03.2024 సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, PR భద్రాచలం.

NFL
నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
జోనల్ కార్యాలయం : # 3-6-666 బర్కాత్ చాంబర్స్, స్ట్రీట్ నెం. 10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం, వెబ్- www.nationalfertilizers.com; ఫోన్: 040-29701389
తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా NFL రిటైలర్‌ల యొక్క నియామకం
NFL ఉత్పత్తులు యూరియా, DAP, MOP, కాంప్లెక్స్ ఎరువులు, కంపోస్ట్, విత్తనాలు మరియు క్రిమి సంహారకాలు/చీడ సంహారిణిలు వంటి వగైరాల అమ్మకానికి తెలంగాణ రాష్ట్రంలో జిల్లా/బ్లాక్ స్థాయిలో ప్రత్యేకమైన రిటైలర్‌ల నియామకానికి దరఖాస్తులు NFL ఆహ్వానిస్తోంది. భర్తీ చేయవలసిన ఖాళీల వివరాలు, ఏరియా కార్యాలయం మరియు సంప్రదించవలసిన సంబంధిత వ్యక్తులు NFL వెబ్‌సైట్‌లో (www.nationalfertilizers.com) పేర్కొనబడినవి. హైదరాబాద్ జోనల్ కార్యాలయం వద్ద పూర్తిగా నింపబడిన దరఖాస్తు ఫారాలు అంగీకారానికి చివరి తేదీ: 31.03.2024 సా.5.00గం. వరకు. సవరణ (ఏదైనా) NFL వెబ్‌సైట్‌పై మాత్రమే జారీ చేయబడును. ఏదైనా లేదా అన్ని దరఖాస్తు ఫారాలను అంగీకరించే/తిరస్కరించే హక్కు NFL కు రిజర్వ్ అయివున్నది. జోనల్ మేనేజర్

వార్త

చదరంగంలో మాదిరిగానే జీవితంలో కూడా ముందు చూపు ఎంతో అవసరం.

-ఐ.జాన్సన్

# పెరుగుతున్న వైట్‌కాలర్ నేరాలు

కుల,మత, వర్గ, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా మన పెద్దలు శాసనాన్ని రూపొందించారు. అవి నిష్పక్షపాతంగా అమలుచేస్తారని ఆశించారు.కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడిలకు లొంగో లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో విఫలమవుతున్నారు.కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావంవల్ల దర్యాప్తు సక్రమంగా, సకాలంలో ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో అధికారులు కేసులు వీగిపోయేవిధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతోకాలంగా వినిపిస్తున్నాయి. అయితే గతంలోకంటే ఇప్పుడు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షలశాతం కొంత పెరిగినా లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో అధికారులు సకల అవస్థలు పడి కోర్టుల ముందు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు ప్రభుత్వమే ఏకంగా కేసును ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి ఇవ్వకపోవడం లేక ఉపసంహరించడంతో సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహపెంచుతుంది.దీంతోపాటు ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలు కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారులవాదన కూడా సమంజసమే. తాజాగా కేంద్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు చేసి అమలుకు సిద్ధంచేసింది.ఆ విషయాన్ని అలాఉంచితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏ మేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేది ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా ఎంతమేరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండ లేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తున్నారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలో బోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి కోట్లాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం పాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యచేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి.తెలుగు రాష్ట్రాల్లో గత పదేళ్లలో దాదాపు ఇరవైవేలకోట్ల రూపాయలకుపైగా ఫైనాన్స్‌కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కొన్ని మాత్రమే పోలీసుల దృష్టికి వస్తున్నాయి. రికవరీమాట ఎలాఉన్నా నిందితుల్లో పది శాతం మందిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.ఇరవైఐదు లక్షలుమొదలు రూ.250 కోట్లవరకు మోసం చేసిన ఫైనాన్స్‌కంపెనీల యజమానులపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో విఫలమవు తున్నారనే విమర్శలను కొట్టివేయలేం. ఇక ఇళ్లస్థలాలు, అపార్ట్‌మెంట్ల అమ్మకాల్లో ఘరానా మోసంచేసిన పెద్దలెందరో నిర్భయంగా తిరుగుతున్నారు.అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడిప్రజలను మోసంచేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. ఈ విషయాల్లో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కువెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా కేసు నమోదు చేసుకోవడానికి కూడా ఇష్టపడడంలేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా?ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభంవస్తే మావద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించేవారు. బాధితులు మళ్లీ పోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో ఇదిపూర్తిగా సివిల్ తగాదా అనిజోక్యం చేసుకోవడానికి వీలు లేదని, కోర్టుకు వెళ్లి కేసులు పెట్టి వసూలు చేసుకొని సలహాలు ఇస్తున్నారు. ఒకవేళ ఏదైనా కారణాలతో కేసు నమోదు చేయాల్సి వస్తే సాక్ష్యాధారాలున్నాయా? లేవా? రికార్డులు పరిశీలించి దర్యాప్తులో సంతృప్తి చెందితేనే కేసు నమోదుచేసి చర్యలు చేపడుతున్నారు. ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదు చేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపిల బందోబస్తుల్లో ఎక్కువ సమయం గడుపుతున్నారు.ఆయా ప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచకశక్తులు విజృంభించడంతోపాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పు తప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలు విస్మరించి నేతల సేవవైపే మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులను నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు.దీంతో వైట్‌కాలర్ నేరాలు పెరగడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. నేరగాళ్లలో పోలీసులన్నా భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి.నిరుద్యోగులను మోసంచేసే దళారులు ఎక్కువైపోయారు. ఉద్యోగం ఇప్పిస్తామని లక్షలాది రూపా యలు వసూలు చేసుకుంటూ పరారుఅవుతున్న దగాకోర్లు పెరిగిపోతున్నారు. మానవజాతికి ముప్పుగా పరిణ మిస్తున్న మాదకద్రవ్యాల వ్యాపారం, వినియోగం కేసుల్లో కూడా అధికశాతం కేసులు వీగిపోయి నిందితులు బయట పడి మళ్లీమళ్లీ అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇలా ఒకటనికాదు. ఎన్నోనేరాలకు సంబంధించిన కేసులు వీగిపోవడానికి కారణాలు ఏమిటో? కారుకులు ఎవరో? సమగ్రంగా పరిశీలించి ఆ కోణంలో నిర్దిష్టమైన చర్యలు చేపట్టాలి.



సాహిత్యం అకస్మాత్తుగా లభించదు. తరగని విశ్వాసం, గట్టి ప్రయత్నం ద్వారానే మనం సాహిత్యాన్ని పొందగలం.

అబిగైల్ ఆడమ్స్



మంచి కార్యం తలపెట్టిన వాడికి దృఢచిత్తము, సింహ బలము వాటంతట అవే సమకూరుతాయి.

థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



### రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యమే

యువత అతివేగంతో విహరిస్తుంటే,మరికొందరు మద్యం సేవించివాహనాలు నడిపిస్తున్నారు.వాహనాలు నడిపించేటప్పుడు ఒక క్షణం అజాగ్రత్త వహించినా ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ఔటర్ రింగ్‌రోడ్ మీద జరిగే ప్రమాదాలు మరి దారుణంగా ఉంటున్నాయి. అనాలోచితమైన ఆలోచనలతో యువత విన్యాసాలు చేస్తూ వాహనాలను నడిపిస్తూ, ఏమరపాటులో జరుగుతున్న ప్రమాదాలలో విలువైన జీవితాలను కోల్పోతున్నారు. కుటుంబాలకు శోకాన్ని మిగిలిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవాళ్లను కట్టుదిట్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద ఉంది. వాళ్ల ఉదాసీనత వలన కూడా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం వాహనదారులందరిని వివిధ కేటగిరిలలో విభజించి ప్రతి జిల్లాలో అవగాహనా కార్యక్రమాలనునిర్వహించి చర్యలు తీసుకోగలిగితే కొంతవరకైనా ప్రమాదాలను నియంత్రించే అవకాశం ఉంటుంది. నిబంధనలను అతిక్రమించినవారి లైసెన్సులు పూర్తిగా రద్దు చేయాలి.

-వై.సంజీవ కుమార్, హైదరాబాద్

### విద్యార్థి ఆత్మహత్యకు బాధ్యులెవరు?

తెలంగాణ ఇంటర్మీడియేట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఇతర అధికారులు పరీక్షలు నిర్వహించుటలో సమయపాలన పాటించి ఒక్కనిమిషం ఆలస్యంగావచ్చినా అనుమతించకుండా వెనక్కి పంపించి వారి నీతి నిజాయితీ చిత్తశుద్ధిని చాటుకున్న ఫలితంగానే ఆదిలాబాద్ జిల్లాకు చెందిన జైనత్ మండలంలోని మాంగుర్ల గ్రామానికి చెందిన శివకుమార్ ఆత్మహత్య చేసుకున్నాడు. అందరినీ కలచి వేసింది. గ్యారెంటీలు సంక్షేమ పథకాలున్నాయి.విద్యార్థుల చావుకు కూడాగ్యారంటీ ఇస్తుంది.సమయం సడలింపుచేసి విద్యార్థులకుఅవకాశం ఇవ్వాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలుగా గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ పదవికీలకం.కాబట్టి గ్రామం అభివృద్ధిలో సర్పంచులది కీలకపాత్ర ఉంటుంది. అందుకే గ్రామ సర్పంచ్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలి. స్పెషల్ ఆఫీసర్లు అన్ని సమస్యల మీద దృష్టి పెట్టలేరు. గ్రామ సమస్యల మీద స్థానికులకేఎక్కువగా అవగాహన ఉంటుంది. ప్రభుత్వం వెంటనే గ్రామసర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి.

-ముచ్చుర్ సుమన్ గౌడ్, కరీంనగర్

### ఓటరు చైతన్యమే రాజకీయాలకు వెలుగు

ప్రజాస్వామ్యవ్యవస్థలో విలువైన ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికల ప్రలోభాలైన వాగ్దానాలు ధనం, మద్యంవీటికి లొంగకుండా స్వార్థసేవాభావం, సచ్ఛీలత కలిగిన నాయకులకు జనం మద్దతిచ్చి గెలిపించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. అప్పుడే మంచివారు మన చట్టసభలకు ఎన్నికై ప్రజలకు సేవ చేయగలుగుతారు. ఓటు చైతన్యంతో వేయాలి. మన చైతన్యం సమాజంలో అందరికి స్ఫూర్తికావాలి. అప్పుడే మన ఓటుకు విలువ. మసకబారుతున్న రాజకీయాలకు ఆనాడే కొత్త వెలుగు వస్తుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

### ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

గతమూడేళ్లుగా నిత్యావసరాలు, విద్యుత్ ఆర్టీసీ, వైద్యఖర్చులు రెట్టింపు అయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగ విశ్రాంత ఉద్యోగులకు మూడేళ్లక్రితం భత్యాలే చెల్లింపుతో విపరీతమైనఅప్పుల బారినపడుతున్నారు. ఐదు కిస్తీల కరవు భత్యం, గత వేతనసవరణ బకాయిలు వంటివి చెల్లించకపోవడంతో పెరిగిన ధరలతో కొనుగోలు శక్తిలేక అవస్తలను ఎదుర్కొంటున్నారు. జీతాలు ఎప్పుడు వస్తాయో తెలియక దుకాణాదారులు అరువు ఇవ్వడం లేదు. ముప్పై సంవత్సరాలపైబడి ప్రభుత్వ ఉద్యోగాలు చేసి దర్జాగా బతికినవారు పచారీ దుకాణాల వద్ద అవమానం పాలవుతున్నారు. చెల్లించాల్సిన బకాయిలపై ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూ ప్రభుత్వం దాటివేత ధోరణి అవలంభిస్తుంది. ఇటీవల నెలలోపు బకాయిలు చెల్లిస్తానని హామీ ఇచ్చినా వారికి నమ్మకం గలగడం లేదు.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### చిరుతల వృద్ధి శుభసూచకం

దేశంలో చిరుత పులుల జనాభా పెరగడం శుభసూచికం. నేషనల్ టైగర్స్ కన్జర్వేషన్ ఆథారిటీ, వైల్డ్ లైఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా రూపొందించిన ఐదవ చిరుత పులుల జనాభా నివేదిక ప్రకారం దేశంలో 13,874 చిరుతపులులు ఉన్నట్లుగణాంకాలు చెబుతున్నాయి.చిరుతల జనాభా 2018లో 12,852 నాటికి 13,874కు పెరిగింది. మధ్యప్రదేశ్‌లో అత్యధికంగా 3907 చిరుతలు ఉన్నాయి. మహారాష్ట్రలో 1985 కర్ణాటకలో 1879, తమిళనాడులో 1070 చిరుతలు ఉన్నట్లు గణాంకాలుచెబుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో 569,తెలంగాణలో 297చిరుతలు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అంతులేని ప్రమాదాలకు అంతం లేదా?

**ఇష్టానుసారంగా వాహనాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందన్న భావన పోవాలి. కొన్ని విదేశాల్లో లాగా మొదటి తప్పుకు హెచ్చరిక, రెండో తప్పుకు మూడునెలల లైసెన్స్ సస్పెన్షన్, ఆతర్వాత కూడా అలాగే చేస్తే ఇక ఆ వ్యక్తి జీవితంలో స్టీరింగ్ పట్టకుండా చేయడం వంటి నిబంధనలు ఇక్కడా అమలు చేయాలి. అందుకు అవసరమైతే చట్టాన్ని సవరించాలి. తెలుగు రాష్ట్రాల్లో నిరుపయోగంగా ఉన్న రోడ్‌సేఫ్టీ అథారిటీకి తగినన్ని నిధులు, విధులు, సిబ్బందిని అప్పగించి పటిష్టం చేయాలి. అందుకు మనసొప్పకపోతే ఆ విభాగాలను మూసివేయాలి. ఇప్పటికయినా కేంద్రరాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇలాగే నిర్లక్ష్యంచేస్తే వాహనాలు మృత్యుదేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు.**

దామెర్ల సాయిబాబ

మానవుడు సుఖానికి సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రహదారులు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికీ తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యుమార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డుప్రమాదాలలో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన సన్నిహితులు, బంధువులు గుండెలు బాదుకుని ఏడ్చేవారిని చూసి కన్నీరుసైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నదేమోననిపిస్తున్నది. రహదారిభద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని ఇటు ఆయా రాష్ట్రప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్దపెద్దప్రమాదాలు జరిగినప్పుడో లేక ప్రముఖులెవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడో చర్చోపచర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం ఆ తర్వాత మరిచిపోవడమో లేక మరిచిపోయినట్లు నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కార్యదర్శి సీనియర్ ఐఎఎస్ అధికారి రాఘవేంద్రరావు విజయవాడలో స్కూటర్‌పై వెళుతుండగా సిటీబస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మరణించారు. ఎన్టీఆర్ చలించిపోయారు. ఆగ్రహావేశాలు కట్టలు తెంచుకుంది. ఆనాడు మొత్తం రాష్ట్రప్రభుత్వ యంత్రాంగమే విజయవాడకు తరలివెళ్లింది. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలగురించి సుదీర్ఘ చర్చలు జరిపారు.ఎన్నో కమిటీలు వేసారు. అధ్యయనాలు చేయించారు. అందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోడ్‌సేఫ్టీ ఆథారిటీని ఏర్పాటుచేసారు. డిజిపి స్థాయి అధికారిని నియమించారు. ఏటా లక్షలాది రూపాయల జీతభత్యాల రూపేణా ప్రజాధనం చెల్లిస్తున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత విడివిడిగా రెండు రోడ్‌సేఫ్టీ విభాగాలు ఏర్పాడ్డాయి. తమ మాట వినని, తమకు ఇష్టంలేని అధికారులను పనిష్మెంట్ కింద అక్కడ పోస్టుచేసి ఏళ్లతరబడి పనిలేకుండా కూర్చోబెడుతున్నారు. గత నాలుగుదశాబ్దాలుగా ఇదే సాంప్రదాయం కొనసాగుతున్నది. ప్రమాదాలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. మొన్న మహబూబ్‌నగర్‌జిల్లా జడ్చర్ల వద్ద జరిగిన ప్రమాదంలో తండ్రి,భర్తను కోల్పోయిన ఒక నవవధువు వివాహం జరిగి నాలుగైదు రోజులు కాకముందే ఇద్దరు ఆప్తులను కోల్పోయిన ఆ యువతి ప్రస్తుతం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నది. కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత ఒక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయింది. మూడునెలల క్రితమే ఆమె కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నికైంది.ఉజ్వల భవిష్యత్తు ఉన్న నందితను రోడ్డుప్రమాదం బలితీసుకుంది. అన్నమయ్య జిల్లాలో జరిగిన రోడ్డుప్రమాదంలో ఏకంగా తొమ్మిది మంది మరణించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పత్తిపాడు హైవే వద్ద లారీ టైరుమార్చుకుంటున్న ముగ్గురుడ్రైవర్లపై బస్సు వేగంగా దూసుకుపోవడంతో క్లీనర్‌తో సహా నలుగురు అక్కడికక్కడే మరణించారు. తెలంగాణలో సిద్దిపేట, సూర్యాపేట జిల్లాల్లో బుధవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఎనిమిది మంది మృతిచెందగా, మరో పది మందివరకు గాయపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా రోడ్డుప్రమాదాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ప్రతి గంటకూ 53 ప్రమాదాలు జరుగుతుంటే 19 మంది మృత్యువాత పడుతున్నారని 2022 నాటి గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అంతకు క్రితం ఏడాదితోపోలిస్తే 11.9శాతం ప్రమాదాల్లో పెరుగుదల కనిపిస్తుంటే మృతుల సంఖ్యలో 9.45శాతం క్షతగాత్రులు 15.3శాతం పెరిగినట్లు రికార్డులు స్పష్టంచేస్తున్నాయి. ఈరోడ్డుప్రమాదాల్లో మరణించేవారిలో 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్కులే దాదాపు 70శాతం దాకా ఉంటున్నారనే ప్రభుత్వ లెక్కలు వెల్లడిస్తున్నాయి.ఒక్క

### ఒక్క మాట

మాటలో చెప్పాలంటే దేశంలోకానీ, తెలుగు రాష్ట్రాల్లోకానీ రక్తసిక్తంకాని రోజులేదనే చెప్పవచ్చు. అధిక ప్రమాదాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయనేది పోలీసుల దర్యాప్తులోనే వెల్లడవుతున్నది. రహదారిభద్రతలో వేగంకన్నాప్రాణం మిన్న అనేప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు.అటు కేంద్రం ఇటు రాష్ట్రప్రభుత్వాలు అనేకచర్యలు చేపడుతున్నాయి. కోట్లాదిరూపాయలు గుమ్మరిస్తున్నారు. మరోక పక్క గంటకు రెండువందల కిలోమీటర్ల వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారుచేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలు రూపొందిస్తున్నారు.మరోపక్క ప్రమాదాలకు సంబంధించి కొత్తకొత్త చట్టాలు తీసుకువస్తున్నారు. నిబంధనలపై నిబంధనలు పెడుతున్నారు. భారీగా జరిమానాలు విధిస్తున్నారు. అయినా ప్రమాదాల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రమాదాలు పెరుగుతున్నా భారత్‌అగ్రస్థానంలోఉంది. ప్రపంచంలో ఏటా ప్రమాదాల్లో దాదాపు 14లక్షలమంది ప్రాణాలు కోల్పోతున్నట్లు అంచనా.భారత్‌లో ఏటాలక్షా 50వేలవరకూ ప్రాణాలుపోతున్నాయి. ప్రపంచంలోని మోటారు వాహనాల్లో భారత్‌లోఉన్నది కేవలం రెండుశాతంమాత్రమే. అయినా రహదారి ప్రమాదాలు 11శాతం భారత్‌లోనే జరు గుతున్నాయన్నది ఆందోళనేకాదు ఆవేదన కలిగిస్తున్నది. ఇక ప్రమాదాల్లో క్షతగాత్రులయ్యే వారిసంఖ్య అంచనాలకు అందదం లేదు. ఆస్తినష్టంకూడా భారీగా జరుగుతున్నది. ఆస్ట్రేలియా బ్రిటన్ తదితర దేశాల్లో ఆయాప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలుతీసుకురావడంవల్ల కొంతవరకూ ప్రమాదాలు నియంత్రించగలిగాయి. భారత్‌లోప్రయత్నాలు జరుగుతున్నా ఆశించిన ఫలితాలు చేకూరడంలేదు. 2014లో అప్పటి కేంద్ర మంత్రి జోగినాథ్‌ముండే రహదారిప్రమాదంలో మరణించినప్పటి నుంచి రహదారిప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నాలు వేగవంతంచేసారు. 2020నాటికి రహదారి ప్రమాదాల మరణాలు సగానికి తగ్గించాలంటూ బ్రెసిలియా ఒప్పందంపై భారత్‌సంతకంచేసిన తర్వాత నూతన బిల్లుకు రూపకల్పన జరిగింది.మోటారు వాహనాల సవరణబిల్లు 2019కి పార్లమెంటు ఆమోద ముద్రవేసింది.నిబంధనలు అతిక్రమించే వాహన చోదకులపై భారీ జరిమానాలుప్రతిపాదించింది. ఈ చట్టంతోనైనా కొంతలోకొంత మార్పు వస్తుందని ఆశించారు. తగ్గడం అటుంచి పెరిగిపోతూనేఉంది. ఈప్రమాదాల్లో మరణించేవారి మృత దేహాలను కనీసం కడసారి చూపులకైనా ఇంటికి తీసుకు వెళ్లాలని మనసులోఉన్నా ఆర్థికపరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదం జరిగినప్రదేశంలోనే ఖననంచేసి వెళ్లిపోతున్నారు.ఇక ఒంటరిగాప్రయాణించేస్తూ ప్రమాదాలకు గురై, ఏఆధారాలు లేక, గుర్తింపునకు నోచుకోలేక మరణించినవారు అనాథ శవాలుగా మిగిలిపోతున్నారు. కొన్ని ప్రమాదాలు వెలుగుచూడకుండా పోలీసు రికార్డులకెక్కకుండా కనుమరుగై పోతున్నాయి. దళారులు రంగప్రవేశం చేసి రాజీపథకాన్ని ప్రవేశపెడుతున్నారు.మరణించినవారు ఎలాగూ తిరిగిరారు డ్రైవరును కానీ వాహనయజమానిని కానీ ఇబ్బంది పెడితే వచ్చేదేమీ లేదని డబ్బు ఎరచూపి కేసులు లేకుండా చూడ గలుగుతున్నారు. ప్రమాదాలకు కారణాలెన్నోఉన్నా మద్యమే కీలకపాత్ర పోషిస్తుందన్నది అందరికీ తెలిసిన రహస్యమే. అయినా ఆదాయం ఆశఆరాటంలో మద్యాన్ని వదిలిపెట్ట లేకపోతున్నారు.రహదారుల పక్కనో, లేక అందుబాటులో ఉండేవిధంగా మద్యంషాపులు పెట్టించిఅమ్మేందుకు ప్రభుత్వాలు ప్రోత్సహించడం దురదృష్టకరం. దానివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలు పట్టించుకోకపోవడం విచారకరం.భర్తలను కోల్పోయిన భార్యలు, తల్లితండ్రులను కోల్పోయిన పిల్లలు,పిల్లల్ని కోల్పోయిన తల్లితండ్రులు ఇలా ఒక్కరేమిటి, గతపదేళ్లలో ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే లక్షకుపైగా కుటుంబాల్లో పడుతున్న మానసిక వేదన వర్ణనాతీతం. కుటుంబ సభ్యులను కోల్పోయిన అభాగ్యులకు ఏమిచ్చినా,మాటలతో ఎంత ఊరటకలిగించినావారి బాధ తీర్చలేం,పూడ్చలేం.చట్టాలు చేయడంలో కాదు వాటిని త్రికరణ శుద్ధితో అమలు చేసేందుకు కృషిజరగాలి. డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చే విధానంలో సమగ్ర మార్పులు తేవాలి. ఆర్టీయే విభాగంలో అవినీతిపైనా, మధ్యదళారీ వ్యవస్థ జోక్యంపైనా ఉక్కుపాదం మోపాలి. ఇష్టానుసారంగా వాహ నాలు నడిపి ఎంతమందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరి పోతుందన్న భావన పోవాలి. కొన్ని విదేశాల్లో లాగామొదటి తప్పుకు హెచ్చరిక, రెండోతప్పుకు మూడునెలల లైసెన్స్ సస్పెన్షన్, ఆ తర్వాతకూడా అలాగే చేస్తే ఇక ఆవ్యక్తి జీవితంలోస్టీరింగ్ పట్టకుండా చేయడం వంటి నిబంధనలు ఇక్కడా అమలు చేయాలి.అందుకు అవసరమైతే చట్టాన్నిసవరించాలి. తెలుగు రాష్ట్రాల్లో నిరుపయోగంగా ఉన్నరోడ్‌సేఫ్టీ ఆథారిటీకితగినన్ని నిధులు, విధులు, సిబ్బందిని అప్పగించి పటిష్టం చేయాలి. అందుకు మనసొప్పకపోతే ఆ విభాగాలను మూసి వేయాలి. ఇప్పటికైనా కేంద్రరాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడంమాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి. ఇలాగే నిర్లక్ష్యం చేస్తే వాహనాలు మృత్యు దేవతల్లా రోడ్లపై వీరవిహారం చేయకమానవు. ●

# జైలుశిక్ష నేరస్థులను సంస్కరించేలా ఉండాలి

జోస్యుల వేణుగోపాల్

చేసిన నేరానికి, ఆరోపణలు మోపబడ్డ దానికి కూడా ఎఫ్.ఐ.ఆర్‌లో పొందుపరచబడి రిమాండ్‌కు పంపబడిన ఖైదీలు సుదీర్ఘకాలపు జైలు శిక్షతో మానసికంగా కుంగిపోయి, అనారోగ్యంపాలై జీవితం మీద విరక్తి చెందుతున్నారు. అందులో అధికారులు, అగ్రనాయకులన్న తేడాలేదు. నలభై, యాభై సంవత్సరాల క్రితం సామాన్య ప్రజలలో నేచరితులు తక్కువ. ఆంగ్లేయుల పాలనలో స్వాతంత్ర్య పోరాటం చేసిన భారతీయ నాయకులెందరినో అకారణంగానే జైళ్లలో బంధించారు. వారందరూ పోరాటాలు తప్ప ఎటువంటి నేరాలు చేయలేదు. జైలు శిక్ష అనుభవిస్తున్న కాలంలో గాంధీ, నెహ్రూ లాంటి చాలా మంది నాయకులు మానవాళి సంస్కరణకు అనేక విశిష్ట రచనలు చేశారు. కాలక్రమేణా వచ్చిన మార్పులతో ఇప్పుడిప్పుడే విదేశాల్లోను, మనదేశంలో కూడా చాలా చోట్ల శిక్షాకాలంలో ఖైదీలతో పనిచేయిస్తూ ఉపాధి కూడా కల్పిస్తూ సరైన మార్గంలో నడిచే విధంగా కొత్త ఆలోచన చేస్తుండడం ఆహ్వానించదగ్గ పరిణామం. కొన్ని చోట్ల చిన్న చిన్న కుటుంబ తగాదాలు, ఆర్థిక నేరాలకు పాల్పడ్డవారిని కూడా కరుడుగట్టిన నేరస్తుల మధ్య ఉంచి అగౌరవంగా చూడడం, కొన్ని సందర్భాల్లో థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, జైల్లో మరుగుదొడ్లు కడిగించడం లాంటి పనులు చేయిస్తూ వారు మానసికంగా కృంగిపోయేలా చేస్తున్నారు. క్షణికావేశంలో నేరంచేసి పశ్చాత్తాపానికి కూడా అవకాశం లేక జైలుశిక్ష అనుభవిస్తున్నవారి మానసిక వేదన ఆత్మహత్యా సదృశ్యం. నేరస్వభావంతోనే నేరంచేసినా వారి దుష్ప్రవర్తన జైలుశిక్షా కాలంలో మానసిక పరివర్తన చెంది మంచిగా మారాలనేది భారతీయశిక్షాస్మృతిలో అంతర్లీనంగా ఉన్న సందేశం. బయట తప్పించుకు తిరుగుతున్న వారంతా క్లీన్ ఇమేజ్‌తో మంచివారని, జైల్లో ఉండేవాళ్లంతా కరుడుగట్టిన నేరస్తులని భావించే వీలులేదు. ఇదంతా ఒకఎత్తయితే తమకు నచ్చని వ్యక్తులమీద కేసులు బనాయించి జైలుశిక్ష వేయించాలనే సంస్కృతితో అనేకమంతి జైలుపాలవుతున్నారు. అన్యాక్రాంతంగా కేసులు పెట్టడం కూడా ప్రత్యక్షంగా కనపడని నేర ప్రవృత్తే. కానీ దానికి శిక్షలేదు. సామాన్యులకైతే జైల్లో సౌకర్యాల లేమితో నరకం చూపిస్తారు.న్యాయవాదుల ఖర్చు భరించలేక, బెయిలురాక సుదీర్ఘకాలం జైల్లోనే మగ్గుతున్న వారు కొందరైతే జడ్జీల కొరతతో పనిఒత్తిడితో, విచారణలో రుజువులు దొరకక న్యాయస్థానాల్లో వాయిదాలుపడుతూ జైల్లోనేగడుపుతున్నవారు కొందరు. సత్వర న్యాయం లేదా సత్వర శిక్ష అమలు జరిగితే జైళ్లపై ఒత్తిడి తగ్గుతుంది.నాసిరకపు తిండి,అపరిశుభ్ర పరిసరాలతో మూకుమ్మడిగా రోగాలబారినపడుతున్నారు.ఇటీవల లక్నో జైల్లో ఏకంగా60మందికి పైగా ఎయిడ్స్‌బారినపడడం దేనికి సంకేతం.హత్యలు,మానభంగాలు, ఉగ్రవాద చర్యలకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులద్వారా సత్వరశిక్షలు అమలుజరగాలి.కేంద్రన్యాయ శాఖ, కోర్టులు, మేధావులు ఈ దిశగా ఆలోచించి కేసునుబట్టి విచారణకు గరిష్ట కాలపరిమితి నిర్ణయించాలి. సుదీర్ఘకాలపు శిక్షలు మనిషిజీవితకాలాన్ని హరించివేసినట్లే.కాలయాపన నేర తీవ్రత కూడా హెచ్చుతగ్గుతులకు కారణమవుతుంది. స్టేషన్‌లోనే పరిష్కరింపబడే కేసులు రిమాండు దాకా రాకుంటే జైళ్లకు కొంత వెసులుబాటు కలుగుతుంది.ప్రభుత్వ పర్యవేక్షణలో ఖైదీలకు ఊరికేవెట్టిచాకిరీకాకుండా ఉపాధికల్పన చూపించి, నేరచరితులను సంస్కరించే సంస్కరణాలయాలుగా జైళ్ల మారాలి. ●

# వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణ

మోటె చిరంజీవి

మానవులు, ఇతర జీవరాశులతో కలిసి ఏర్పడే సహజ ప్రపంచమే ప్రకృతి. మనం ప్రగతి సాధిస్తే మొదటగా నష్టం వాటిల్లేది వన్యప్రాణులకే. వన్యప్రాణులు ప్రకృతితో స్నేహంగా ఉంటాయి. వన్యప్రాణులు ప్రకృతిలో భాగమై జీవావరణ, జీవ వైవిధ్య సంరక్షణలో కీలకపాత్ర వహిస్తాయి. భూగోళంపై వన్యప్రాణులు మానవ జీవనానికి ఆర్థికంగా, వాణిజ్యపరంగా,విజ్ఞానపరంగా,వ్యవసాయ పరంగా, సాంస్కృతికపరంగా దోహదపడుతూ ప్రకృతికి సౌందర్యాన్నిస్తాయి. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని మార్చి 3వ తేదీన అంటే రేపు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటారు.వన్య ప్రాణులను రక్షించడం ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.ప్రతి సంవత్సరం వారి లక్ష్యం మన సహజ ప్రపంచం అందం, ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం, దానిని రక్షించడానికి, సంరక్షించడానికి మార్గాలను అన్వేషించే కార్యక్రమాలను చేస్తారు. డిసెంబరు 2013లో అంతరించిపోతున్న జంతుజాలం, వృక్షజాతులలో అంతర్జాతీయ వాణిజ్యంపై ఒప్పందంపై సంతకాలు చేసిన 40 సంవత్సరాల తరువాత, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచంలోని వన్యప్రాణులు, మొక్కలు,వాటిని రక్షించడం ప్రాముఖ్యతపై అవగాహన పెంచడానికి ఒక రోజును రూపొందించాలని నిర్ణయించింది. వారు దానిని ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా పిలవాలని నిర్ణయించుకున్నారు. దానినే మనం మార్చి 3వ తేదీని ప్రపంచ వన్యప్రాణి దినోత్సవంగా జరుపుకుంటున్నాం. భూమి, ఆకాశం, నీటిలో ఉన్న ఎన్నోరకాల వన్యప్రాణులు మన చుట్టూ జీవిస్తున్నాయి. అనేక కారణాలరీత్యా వైవిధ్యమైన వన్యప్రాణులు రోజురోజుకు అంతరించిపోతూ వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం జరుగుతుంది. మాంసం కోసం వేట,పర్యావరణ మార్పులు అడవులు అంతరించిపోవడం, మానవజాతి ఆహారం,ఆక్రమణకు గురికావడం,సెల్‌ఫోన్ టవర్స్ రేడియేషన్ వలన అంతరించిపోవడం జరుగుతున్నాయి. అదే విధంగా అభివృద్ధిపేరుతో జరుగుతున్న పట్టణీకరణ, పారిశ్రామీకరణ వలన అడవులు అంతరించిపోవడంతో వన్యప్రాణుల ఆవాసాలకు,వాటి ఆహారానికి తీవ్రముప్పు ఏర్పడుతుంది. ప్రపంచ భూభాగం పరిమాణంలో 2.4 శాతం ఆక్రమించిన భారతదేశం జీవవైవిధ్యంలో 8శాతం ఆవాసంగా ఉంది.అడగకుండానే అన్నీ ఇచ్చే పర్యావరణానికి మనం విఘాతం కలిగిస్తున్నాం. అడవుల నరికి వేత, కాలుష్యం వన్యప్రాణుల జీవనానికి అడ్డంకిగా మారాయి. వన్యప్రాణులు సుభిక్షంగా ఉండాలంటే వనాలు కళకళలాడాలి. కానీ, నేడు వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, భూకాలుష్యం,సముద్ర, ఉష్ణ, వ్యర్థ,రేడియో ధార్మికత కాలుష్యం, పట్టణీకరణ కారణంగా జీవరాశులకు ఆవాస యోగ్యం లేక



నశించిపోతున్నాయి. దురదృష్టవశాత్తు, మైనింగ్, వ్యవసాయం, నిర్మాణం వంటి అనేక మానవ కార్యకలాపాలు నిరంతరం వన్యప్రాణులను ప్రమాదంలో పడేస్తున్నాయి. మనం చాలా చెట్లను నరికివేస్తున్నాము. చాలా భూమిని క్లియర్ చేస్తున్నాము, అనేక రహదారులను నిర్మిస్తున్నాము.తద్వారా లక్షలాది జాతుల సహజ ఆవాసాలను నాశనం చేస్తున్నాం. ప్రపంచంలోని జీవవైవిధ్యాన్ని ప్రమాదంలో పడేస్తున్నాం. రాబోయే 50 సంవత్సరాలలో అన్ని జాతులలో దాదాపు నాలుగింట ఒక వంతు అంతరించేపోయే ప్రమాదం ఉంది. వాటి అదృశ్యం మనలను, మానవులను కూడా ప్రమాదంలో పడేస్తోంది. 2024లో తీసుకున్న థీమ్ ప్రజలు, గ్రహాలను కనెక్ట్ చేయడం, వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణను అన్వేషించడం అనే అంశాన్ని తీసుకోవడం జరిగింది. డిజిటల్ పరిరక్షణ సాంకేతిక సేవలు,వన్యప్రాణుల సంరక్షణ, స్థిరమైన, చట్టబద్ధమైన వృప్రాణుల వాణిజ్యం, మానవ వన్యప్రాణుల సహజీవనాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఇందులో వివరిస్తారు. ప్రపంచంలో డిజిటల్ విప్లవం అనేక కొత్త పుంతలు తొక్కుతుంది. మెరుగైన కనెక్టివిటీ, ఇంటర్నెట్ సదుపాయం మన ప్రపంచ జనాభాలో 66 శాతం జనాభాకు చేరువైనప్పటికీ, మన ప్రపంచ జనాభాలో దాదాపు 2.7 బిలియన్ల మంది ప్రజలు ఇప్పటికీ ఆన్‌లైన్‌లో లేరు.తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు, ల్యాండ్ లాక్డ్ అభివృద్ధి చెందుతున్న దేశాలలో సగటున 36 శాతం జనాభా మాత్రమే ఆన్‌లైన్‌లో ఉన్నారు. మహిళలు, యువకులు ఇంటర్నెట్ యాక్సెస్ ఉద్యోగానికి సిద్ధంగా వున్నారు. సాంకేతిక ఆవిష్కరణ పరిశోధన, కమ్యూనికేషన్, ట్రాకింగ్, డిఎన్ఎ విశ్లేషణ, వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించిన అనేక ఇతర అంశాలను సులభతరం చేసి అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. 2030 నాటికి పూర్తి చేయాలని ఉద్దేశంతో దీనిని ప్రవేశ పెడుతున్నారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం 2024 అనేది డిజిటల్ వన్యప్రాణుల సంరక్షణలో మన భాగస్వామ్య స్థిరమైన భవిష్యత్తు కోసం రాబోయే అవకాశాలపై కళ, ప్రెజెంటేషన్లు, సంభాషణల ద్వారా తరతరాల మార్పిడి, యువత సాధికారత కోసం ఒక వేదికనిలుపనుంది. 2024 ఇప్పుడు ఏ డిజిటల్ ఆవిష్కరణలు అందుబాటులో ఉన్నాయి, మనం ఏ ఖండన వ్యత్యాసాలను ఎదుర్కొంటున్నాము, ప్రజలందరు డిజిటల్ కనెక్టివిటీ ఎలా అభివృద్ధి పర్చుకోవాలో అవగాహన కార్యక్రమాల ద్వారా తెలపడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం, ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం వన్యప్రాణుల సంరక్షణ నిర్దిష్ట అంశంపై దృష్టిసారించే విభిన్న థీమ్‌ను కలిగి ఉంటుంది.2024 థీమ్‌ను చూస్తే 'ప్రజలు, గ్రహాలను కనెక్ట్ చేయడం,వన్యప్రాణి సంరక్షణలో డిజిటల్ ఆవిష్కరణలను అన్వేషించడం' వన్యప్రాణుల సంరక్షణ ప్రయత్నాలలో డిజిటల్ ఇన్నోవేషన్‌పోషించే కీలకపాత్రను థీమ్ హైలెట్ చేస్తుంది. వన్యప్రాణులపై మన అవగాహనను పెంపొందించడానికి, వాటి జనాభాను పర్యవేక్షించడానికి, అంతరించిపోతున్న జాతులు,వాటి ఆవాసాలను రక్షించడానికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి సాంకేతికను ఉపయోగించుకోవడం ప్రాముఖ్యతను ఇది హైలెట్ చేస్తుంది. ●

POWERED BY
NPCI
भारतीय राष्ट्रीय भुगतान निगम
NATIONAL PAYMENTS CORPORATION OF INDIA

"నేను అనుకుంటాను BHIM
**సురక్షితమైనది**

నేను అనుకుంటాను BHIM
**సులభమైనది**

నేను అనుకుంటాను BHIM
**సమస్యలు లేనిది**

BHIM కొనసాగుతుందని నేను
అనుకుంటున్నాను నా
**నమ్మకమైన డిజిటల్**
**పేమెంట్ యాప్‌గా**"

డౌన్‌లోడ్ చేయండి

BHIM
BHARAT INTERFACE FOR MONEY

GET IT ON Google Play
Available on the App Store

BHIM
BHARAT INTERFACE FOR MONEY

### కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో..

# ఏ అసెంబ్లీ స్థానం నుంచైనా పోటీకి సిద్ధమా?

## కెటిఆర్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్



హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : బీఆర్ఎస్ హయాంలో అవినీతిపై జరిగిన చర్చ సందర్భంగా భవిష్యత్తులో శిక్ష తప్పదేమో అన్న భయంతో కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరే స్థాయి కేటీఆర్‌కు లేదని వ్యాఖ్యానించారు. శుక్రవారం మంత్రి పొన్నం తెలంగాణ సచివాలయం మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ కేటీఆర్ సిరిసిల్ల శాసనసభ్యత్వానికి రాజీనామా చేసి కరీంనగర్ పార్లమెంటు పరిధిలో ఉన్న మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఏ ఎమ్మెల్యేపై అయినా పోటీకి సిద్ధమా ? అని సవాల్ విసిరారు. పూర్తి అవినీతిమయంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు 40, 50 పిల్లర్లు ఉన్న దగ్గర రెండు పిల్లర్లు కుంగి పోతే నష్టమేంటని కేటీఆర్ అంటున్నాడనీ, మన ఇల్లులో రెండు పిల్లర్లు కుంగిపోతే నష్టం లేదా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీడిజైన్ రూపకర్త ఏ ఇంజినీర్ అనేది బీఆర్ఎస్ నేతలు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు.నీళ్ల వదిలి ప్రాజెక్టు కొట్టుకుపోకుండా కాపాడుకున్నామనీ, ఏ ఇంటి యజమాని కూడా ఇల్లు కూలిపోవాలని అనుకోడనీ, నీళ్ల వదిలి ప్రాజెక్టు కొట్టుకుపోకుండా కాపాడుకున్నామని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై డ్యాం సేఫ్టీ అధికారుల సలహా మేరకు ముందుకు వెళతామనీ, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించినప్పుడు బీఆర్ఎస్, బీజేపీలను

**గౌరవెల్లి ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలి : మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డికి విజ్ఞప్తి**

హుస్నాబాద్ నియోజకవర్గం పరిధిలోని గౌరవెల్లి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అలాగే, రాజీవ్ రహదారి పరిధిలో ఉన్న కొత్తపల్లి హుస్నాబాద్ వరకు రోడ్డు వెడల్పు పనులను పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం సచివాలయంలో ఇద్దరు మంత్రులకు వేర్వేరుగా వినతిపత్రాలు సమర్పించారు.

# 4 నుంచి ఇంటర్ మూల్యాంకనం

## మార్చి 16 నుంచి సబ్జెక్టులతో కలిపి 4 విడతల్లో పూర్తి

### ఏప్రిల్ చివరి వారంలో ఫలితాలు

హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమై కొనసాగుతున్నాయి. మూడవ రోజైన శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరిగింది. నేడు(శనివారం) ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ పేపర్-2 పరీక్ష కొనసాగనుంది. ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనం ఈ నెల 4 నుంచి ప్రారంభం కానుంది. ఈ నెల 4 నుంచి సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. అనంతరం ఈ నెల 16 నుంచి విడతల వారీగా లాంగ్వేజెస్, సబ్జెక్టుల మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు.

మొత్తం 4 విడతల్లో మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. సంస్కృతం జవాబు పత్రాలు సుమారు 7 లక్షలకుపైగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో.. వాటి మూల్యాంకనానికి సమయం పడుతుంది కాబట్టి ప్రతి ఏడాది సంస్కృతం మూల్యాంకనాన్ని మొదట ప్రారంభిస్తారు. ఈ ఏడాది కూడా ఇప్పటికే సంస్కృతంకు సంబంధించిన జవాబు పత్రాలను పోస్టల్ శాఖ ద్వారా సంబంధిత జిల్లాల మూల్యాంకన కేంద్రాలకు చేరవేసినట్టు సమాచారం. నేటి(శనివారం) నుంచి 3 రోజులపాటు డీకోడింగ్ పనులను పూర్తి చేసి ఈ నెల 4 నుంచి మూల్యాకంనాన్ని ప్రారంభించనున్నారు. అయితే సంస్కృతం కాకుండా మిగిలిన సబ్జెక్టులకు సంబంధించిన మూల్యాంకనాన్ని ఈ నెల 16 నుంచి ప్రారంభించనున్నారు. 16 నుంచి ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, పొలిటికల్ సైన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది. మార్చి 20 నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్ జవాబు పత్రాలు, మార్చి 22 నుంచి కెమిస్ట్రీ, కామర్స్ జవాబు పత్రాలు అలాగే మార్చి 24 నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ జవాబు పత్రాల మూల్యాంకనంను నిర్వహించాలని ఇంటర్ బోర్డు నిర్ణయించింది. ఏప్రిల్ రెండు వారంలోగా మూల్యాంకన పనులు ముగించుకొని ఆ తరువాత జరిగే ప్రక్రియను పూర్తి చేసి ఏప్రిల్ చివరి వారంలోనే ఇంటర్ ఫలితాలను విడుదల చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

# బిసి హాస్టళ్లకు మెస్, అద్దె బిల్లులను చెల్లించండి

### మంత్రి పొన్నంకు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : బిసి కాలేజీ హాస్టళ్ల మెస్‌బిల్లులు, అద్దె, కరెంట్ బిల్లులు చెల్లించాలని అలాగే విదేశీ విద్యా స్టైఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న అర్హులం దరికీ అందజేలా చూడాలని ఎంపి.ఆర్.కృష్ణయ్య రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈమేరకు శుక్రవారం సెక్రటేరియట్ లోని మంత్రి కార్యాలయంలో తమ ప్రతినిధి బృందంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 10నెలలుగా బిసి హాస్టళ్లలో మెస్‌బిల్లు చెల్లించడం లేదన్నారు, అలాగే ఏడాది నుంచి అద్దెభవనాల్లో ఉన్న హాస్టళ్లకు అద్దెలు, కరెంట్ బిల్లులు ఇవ్వడం లేదని దీంతో అక్కడ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అంతేకాకుండా కూరగాయలు, మాసం, పప్పులు ఇలా నిత్యావసర సరుకుల సప్లై చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు సరఫరా నిలిపివేస్తామని అంటున్నారని దీని మూలంగా హాస్టళ్లు మూసివేసే పరిస్థితి వస్తుందన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో బిసికాలేజీ హాస్టళ్లన్ని అద్దెభవనాల్లోనే నడుస్తున్నాయని భవన యజనమానులకు అద్దె చెల్లించకపోవడంతో ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. కావున మంత్రి పొన్నం ప్రభాకర్‌కు దృష్టి సారించి బిల్లులు మంజూరు చేసే విధగా చూడాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

# భారత్ వాయుసేన శిక్షణ విమానంలో సాంకేతిక లోపం

## తెరుచుకోని హైడ్రాలిక్ వింగ్స్

## బేగంపేట విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్

## పైలట్లుసహా 14 మంది సురక్షితం



బేగంపేట విమానాశ్రయంలో సేఫ్‌గా ల్యాండింగ్ అయిన భారత వాయుసేన విమానం

హైదరాబాద్ (బేగంపేట) మార్చి 1, ప్రభాతవార్త : భారత వాయుసేన కు చెందిన విమానం గాల్లో చక్కర్లు కొట్టడం తీవ్ర ఆందోళణ కలిగించింది.శుక్రవారం మధ్యాహ్నం సుమారు గం 1.46నిలకు ఇద్దరు పైలట్లు, 12మంది ట్రైనీలు మొత్తం 14మందితో టేకాఫ్ అయిన భారత వాయుసేన శిక్షణ విమానం,టేకాఫ్ అయిన కొద్ది సేపటికే సాంకేతిక లోపం కారణంగా హైడ్రాలిక్ వీల్స్ క్లోజ్ కావాల్సి ఉంది.బేగంపేట విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన తర్వాత కొద్ది సేపటికి హైడ్రాలిక్ వీల్స్ క్లోజ్ కాకపోవడంతో పైలట్లు ఒక్కసారిగా ఆందోళణకు గురయ్యారు.గగన తల ప్రయాణంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తవచ్చున్న ఆందోళణతో విషయాన్ని ఎయిర్‌పోర్ట్‌లోని ఏటీసీ సెంటరు కు సమాచారం ఇచ్చారు.అయితే ఆ సమయంలో విమానంలో ఫ్యూయల్ నిండుగా ఉంది.విమానం ఒక సారి టేకాఫ్ అయిన తరువాత నిండుగా ఉన్న ఫ్యూయల్‌తో ఆ ఆవెంటనే విమానాన్ని ల్యాండింగ్ చేయడం సురక్షితం కాదు.దీంతో ఫ్యూయల్ ఖర్చు అయ్యే వరకు గాలిలో చక్కర్లు కొట్టాల్సిందిగా ఏటీసీ నుంచి పైలట్లకు ఆదేశాలు అందాయి.దీంతో మూడు గంటల పాటు గాల్లోనే విమానం చక్కర్లు కొట్టింది.ఈ విమానం బేగంపేట నుంచి కొచ్చికి బయలు దేరింది.సాంకేతిక లోపం కారణంగా గాల్లో చక్కర్లు కొట్టారు.ఆ తరువాత ల్యాండింగ్ కు అనుమతి ఇవ్వడంతో గం 4.28నిలకు సురక్షితంగా ల్యాండింగ్ అయింది.దీంతో విమానంలో ఉన్న వారంతా ఊపిరి పీల్చుకున్నారు.అయితే విమానం 90శాతం వరకు గాల్లోనే చక్కర్లు కొట్టింది.ఈ లోపు ఎయిర్ పోర్ట్ అధికారులు బేగంపేట విమానాశ్రయంలో అత్యవసర ఏర్పాట్లు చేసారు.ఏం జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధం అయ్యారు.ఫైర్ సర్వీసెస్,అంబులెన్స్,డిజాస్టర్ టీం లను బేగంపేట ఎయిర్ పోర్ట్‌కు రప్పించారు.దీంతో హైటెన్షన్ నెలకొంది.సీనియర్ పైలట్లు కావడంతో ఎలాంటి క్రాష్ ల్యాండింగ్ లేకుండా సురక్షితంగా విమానాన్ని రన్‌వేపై ల్యాండ్ చేసారు.ఎలాంటి ప్రమాదం లేకుండా విమానం దిగడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.పైలట్ శిక్షణ కోసం విమానంలో ఉన్న 14మంది స్టూడెంట్స్ సేఫ్ గా బయట పడ్డారు.ఎయిర్ పోర్ట్‌కు వచ్చిన అంబులెన్స్‌లు,ఫైర్‌సేఫ్టీ వాహనాలు,డిజాస్టర్ టీం తిరిగి వెనక్కి వెళ్లిపోయారు.విమానంలో లోపాలను టెక్నికల్ టీం పరిశీలిస్తుంది.గతంలో ఎప్పుడూ ఇలా జరగలేదని మొట్టమొదటి సారి ఇలా జరిగిందని అధికారులు పేర్కొన్నారు.

**రాంచరణ్, జూనియర్ ఎన్టీఆర్‌లకు అనుమతి నిరాకరణ..**

వాయుసేన విమానం గాలిలో చకర్లు కొడుతుండగా అదే సమయంలో తమ వ్యక్తి గత విమానాలలో సినీ నటులు రాంచరణ్,జూనియర్ ఎన్టీఆర్ వివిధ చోట్లకి వెళ్లాల్సి ఉంది.తన సతీమణి ఉపాసనతో కల్సి రామ్ చరణ్ బెంగుళూరుకు,జూనియర్ ఎన్టీఆర్ జైపూర్‌కు వెళ్లేందుకు అక్కడకు వచ్చారు.గాలిలో చక్కర్లు కొడుతున్న వాయుసేన విమానం సేఫ్‌గా ల్యాండ్ అయిన అనంతరం వారు వెళ్లేందుకు ఎయిర్ పోర్ట్ అధికారులు అనుమతించారు.

# సిఎం రేవంత్‌రెడ్డిపై కెటిఆర్ సవాల్ హాస్యాస్పదం

## ఇకనైనా ఆయనకు జ్ఞానోదయం కావాలి

### ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్‌పార్టీ ధ్యేయమని కెటిఆర్ మాట్లాడే మాటల్లో నక్కకు నాగలోకానికి ఉన్న తేడా ఉన్నదని, జ్ఞానోదయంతో మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. దమ్ముంటే ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి పదవికి రాజీనామా చేసి రావాలని కెటిఆర్ సవాలు విసరడంపై నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉంది అన్నారు. కెటిఆర్ తీరుతో మెదక్ కూడా గెలిచే అవకాశం ఉండదన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద 160 టిఎంసిల నీరు లభ్యం ఉందని నివేదిక ఉండగా తుమ్మిడి హెట్టి నుండి కిందికి దించడానికి మరో నివేదికలో సైతం ఇచ్చారు. 148 మీటర్ల ఎత్తు బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకుంది.ఒక్క లిఫ్ట్‌తో ఎల్లంపల్లికి నీరు చేరేది అన్నారు. మేడిగడ్డ పిల్లర్లు కుంగడం టెక్నికల్ లోపం అని పేర్కొంటున్నారన్నారు. ఇకనైనా జ్ఞానోదయం చేసుకోవాలని అన్నారు.కెటిఆర్ నిజామాబాద్ లేదా కరీంనగర్ నుండి అయిన పోటీ చేయాలని సవాలు విసిరారు.ఒక్కస్థానం గెలిచే అవకాశం కూడా లేనప్పుడు మాట్లాడే తీరు ఇదేనా,కాంగ్రెస్‌కు ఓటేస్తే పెన్షన్ రాదు,ఇళ్లు రాదు అనే ప్రచారం చేశారు. ఆచరణ సాధ్యం కాని హామీ ఇచ్చారని ప్రచారం చేశారని,నేడు కాంగ్రెస్ హామీలు అమలు చేస్తున్నామని అన్నారు. అనంతరం పోచంపేటకు చెందిన బిఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్‌పార్టీలో చేరగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

# పర్యాటక రంగంలో అగ్రగామిగా తెలంగాణ

## శిల్పారామానికి పూర్వవైభవం తీసుకువస్తాం

### పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : రాష్ట్రాన్ని పర్యాటక రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలుపుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు అన్నారు. ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. శుక్రవారం గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథం), మాదాపూర్‌లోని శిల్పారామంను మంత్రి జూపల్లి సందర్శించారు. ముందుగా నిథమ్‌లోని అకడమిక్ బ్లాక్‌లోని క్లాస్ రూంలు, హాస్పిటాలిటీ బ్లాక్‌లోని కిచెన్, బేకరీ, ట్రైనీ, రెస్టారెంట్ రూమ్స్, తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లోకి వెళ్లి బెంచ్‌పై కూర్చుని విద్యార్థులతో సంభాషించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో పర్యాటక, అతిధ్య రంగానికి ప్రాధాన్యం పెరుగుతోందనీ, దీంతో ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థులు కూడా తమకు అందిస్తున్న ప్రపంచ స్థాయి సౌకర్యాలను, నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకుని తెలంగాణ పర్యాటక రంగాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. పర్యాటక రంగంలో టూరిస్ట్ గైడ్‌ల పాత్ర కీలకమనీ, వారు పర్యాటక ప్రాంతాలు, చరిత్ర గురించి పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. అంతర్జాతీయ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని గైడ్స్‌కు ఫారెన్ లాంగ్వేజ్ కోర్సులను కూడా నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం మంత్రి మాదాపూర్‌లోని శిల్పారామాన్ని సందర్శించి నిర్వహణ, అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ హయాంలో శిల్పారామం నిర్వహణ అస్తవ్యస్థంగా తయారైందనీ, లోతుగా అధ్యయనం చేసి శిల్పారామ ఆదాయం పెరిగే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ, నిథమ్ డైరెక్టర్ కె.నిఖిల, టీఎస్టీడీసీ ఎండి రమేశ్ నాయుడు, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి.కిషన్‌రావు పాల్గొన్నారు.

# నేడు శ్రీపాదరావు జయంతి వేడుకలు

మంథని, మార్చి 1, ప్రభాతవార్త: దివంగత స్పీకర్ శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను ప్రభుత్వం నేడు అధికారికంగా నిర్వహించ నున్నది. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో సాయంత్రం 5 గంటల నుండి నిర్వహించే జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు జీవన్‌రెడ్డి, ఎంఎస్ ప్రభాకర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ విజయారెడ్డి పాల్గొంటారు. వీరిని సీనియర్ ఐఏఎస్ అధికారిని శైలజారామయ్యర్, మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానిస్తారు. సాయంత్రం 5 నుండి సాంస్కృతిక కార్యక్రమాలు, 6 గంటలకు శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలాంకరణ, తరువాత శ్రీపాదరావు స్మారక పురస్కార విజేతలకు సన్మానం, ప్రసంగాలు ఉంటాయి.

# కాళేశ్వరం ప్రాజెక్టుతో ఆర్థిక సంక్షోభంలోకి తెలంగాణ

## మార్చి 10న బహిరంగ చర్చకు సిద్ధమా ?

### బిఆర్ఎస్ నేతలకు టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం సవాల్



హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త : ప్రణాళిక లోపం, నాణ్యత పాటించకపోవడం, సరైన డిజైన్ లేని కారణంగానే కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ ప్రజల పాలిట గుదిబండగా మారిందని టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ.కోదండరాం అన్నారు. కమీషన్ల కక్కుర్తితో మాజీ సీఎం కేసీఆర్ లోపభూయిష్టంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం లోనికి నెట్టి వేశారని విమర్శించారు. శుక్రవారం నాంపల్లిలోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంప్ హౌస్‌ల లోకేషన్ మార్చండి లేకపోతే మునిగిపోతాయని సిడబ్ల్యుసి హెచ్చరించినా పట్టించుకోలేదని ఆరోపించారు. కేసీఆర్ దుర్మార్గమైన పాలనను ఎప్పుడూ చూడలేదనీ, భవిష్యత్తులో కూడా చూడలేమన్నారు. బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డ సందర్శనకు వెళ్లడం అంటే తమ తప్పులను తామే అద్దంలో చూసుకోవడమే అని ఎద్దేవా చేశారు. మూడు పిల్లర్లు కుంగినప్పటికీ మేడిగడ్డ పటిష్టంగా ఉందని చెప్పడం శుద్ధ తప్పన్నారు. మూడు పిల్లర్లే కదా కుంగిపోయింది అని బీఆర్ఎస్ నేతలు వితండవాదం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఫామ్ హౌస్ ప్రయోజనాల కోసమే కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును డిజైన్ చేశారని ఆరోపించారు. కాళేశ్వరం తప్పిదాలపై బీఆర్ఎస్ తమతో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. మిలియన్ మార్చ్ స్ఫూర్తితో ఈనెల 10న చర్చకు రావాలనీ, స్థలం కూడా బీఆర్ఎస్ నేతలే చెప్పాలని డిమాండ్ చేశారు. లక్షల కోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోతే కామధేనువు ఎలా అవుతుందని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కామధేను కాదు, తెలంగాణ పాలిట గుదిబం అని ధ్వజమెత్తారు. కేసీఆర్ కమీషన్ల కోసం కంట్రాక్టర్ల జేబులు నింపారనీ, దాంతో సాగునీరు, ఇంజనీరింగ్ వ్యవస్థ, నిధుల సంక్షోభానికి గురైందని వ్యాఖ్యానించారు. తన స్వప్రయోజనాల కోసమే కేసీఆర్ ప్రాజెక్టును అక్రమ పద్ధతిలో నిర్మించారనీ, ఇంజనీర్లతో సంబంధం లేకుండా డిజైన్లు మార్చారనీ, వాటికి సైతం కేంద్ర జల సంఘం అనుమతులు తీసుకోలేదన్నారు.

# ఎసిబికి చిక్కిన విద్యుత్ శాఖ అకౌంట్స్ అధికారి



ఎసిబికి చిక్కిన విద్యుత్ శాఖ జూనియర్ అకౌంట్స్ అధికారి విజయసింహారెడ్డి

హైదరాబాద్ (ఉప్పల్), మార్చి 1, ప్రభాతవార్త : అర్టిజన్ జీతం చెల్లించేందుకు లంచం డిమాండ్ చేసిన హబ్సిగూడ విద్యుత్ శాఖ అకౌంట్స్ అధికారి ఎసిబి వలలో పడ్డారు. ఎసిబి సిటి రేంజ్ అధికారులు హబ్సిగూడలోని విద్యుత్ కార్యాలయంలో దాడులు నిర్వహించి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. హబ్సిగూడలోని టిఎస్ఎస్‌పిడిసిఎల్ కార్యాలయంలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ అకౌంట్స్ ఆఫీసర్ సామ విజయసింహారెడ్డి నాచారం ఎడిఇ కార్యాలయంలో పనిచేస్తున్న అర్టిజన్ భరత్ బిల్లు ప్రాసెస్ చేసేందుకు లంచం డిమాండ్ చేశారు. దీంతో అతను ఎసిబి అధికారులను ఆశ్రయించగా ఎసిబి అధికారులు శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో భరత్ నుంచి అకౌంట్స్ అఫీసర్ విజయసింహారెడ్డి రూ.35వేలు నగదు తీసుకుంటుడగా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం అతని ఇంటిపై కూడా ఎసిబి అధికారులు దాడులు చేసి సోదాలు చేస్తున్నారు. అతనిని అరెస్ట్ చేసి నాంపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే ఎసిబి టోల్ ఫ్రీ నెంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు కోరారు.

# ఇంటర్ పరీక్షల్లో నాలుగు మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు

హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో బుధవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఇంటర్ మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్-1 పరీక్ష జరిగింది. రాష్ట్రంలో నాలుగుమాల్ ప్రాక్టీస్ కేసులు నమోదైనట్టు అధికారులు ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ పేపర్-1 పరీక్షకు 95.93 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు వార్షిక పరీక్షలు బుధవారం మొదటి సంవత్సరం వారికి ప్రారంభం కాగా.. గురువారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మొదలయ్యాయి. శుక్రవారం జరిగిన పరీక్షలకు 5,00,936 మంది విద్యార్థులు రిజిష్టర్ చేసుకోగా వారిలో 4,80,542 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 95.93 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.

# వరంగల్ బల్దియాలో ముసలం

## మేయర్‌పై తిరుగుబావుట.. స్వపక్ష కార్పొరేటర్ల వ్యతిరేక గళం

## చర్చనీయాంశమైన బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, కౌన్సిలర్ల తీరు




వరంగల్, ప్రభాతవార్త : గ్రేటర్ వరంగల్ మునిసిపాలిటీలో ముసలం పుట్టింది. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన మేయర్ గుండు సుధారాణిపై అదే పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే, కౌన్సిలర్లు తిరుగుబావుటకు సిద్ధమయ్యారు. మేయర్, బీఆర్ఎస్ కార్పొరేటర్ల మధ్య నెలకొన్న విభేదాలు తారస్థాయికి చేరడం.. వారంత కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్లతో కలిసి ఇటీవల రహస్య సమావేశమవడం చర్చనీయంశమైంది. వీరు మేయర్, డిప్యూటీ మేయర్‌ను దించేందుకు అంతర్గతంగా వ్యూహ రచన చేసినట్లు తెలిసింది. వీరిపై అవిశ్వాసం పెట్టాలంటే మే 6వ తేదీ వరకు ఆగాలి. కానీ, రెండు నెలల ముందే తిరుగుబావుటా మొదలైంది.

**35 మంది రహస్య సమావేశం..**

మేయర్ ఏకపక్షంగా వ్యవహరిస్తుందని మొత్తం 66 మంది కార్పొరేటర్లలో సోమవారం 35 మంది కార్పొరేటర్లు వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలో అంతర్గత సమావేశం నిర్వహించారు. వీరిలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీకి చెందిన వారు కూడా ఉన్నారు. ఈ సమావేశం వాడీవేడిగా సాగింది. మేయర్ సొంత పనులు, సొంతం ఆదాయం చూసుకోవడం తప్ప కార్పొరేటర్లను పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మేయర్, టౌన్‌ప్లానింగ్, పన్నుల విభాగం అధికారులు, క్షేత్రస్థాయి ఉద్యోగులపై ఆక్రోశం వెళ్లగక్కారని సమాచారం. ఆమె ఒంటెద్దు పోకడలతో తమకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**అవిశ్వాసం నిజమే..**

ఇటీవల పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లు పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డితో రహస్య సమావేశం జరిపారని స్వపక్ష నేతలే బయటపెట్టారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు తమ గోడు వెళ్లబోసుకున్నట్లు తెలిసింది. ఎన్నో కష్టాలకు ఓర్చి బీఆర్ఎస్ కార్యకర్తలు గుండు సుధారాణిని మేయర్‌గా చేశారని ఎమ్మెల్యే ధర్మారెడ్డి తెలిపారు. అలాగే ఇప్పటికే మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే ఆమె పార్టీ మారినా..మారక పోయినా అవిశ్వాసం తీర్మానం పెడుతామని ఎమ్మెల్యే స్పష్టం చేసినట్లు తెలిసింది. మేయర్‌పై అవిశ్వాసం విషయంలో ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యాలు బీఆర్ఎస్‌లో ప్రకంపనాలు సృష్టించాయి.

**'హస్త'గతం కోసమే..**

వరంగల్ బల్దియాలో కాంగ్రెస్ పాగా వేసేందుకు సిద్ధమవుతుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎలక్షన్స్‌లో బల్దియా పరిధిలోని వరంగల్, హనుమకొండ, వర్ధన్నపేట, పరకాల నియోజకవర్గాలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ క్రమంలో బల్దియాను కాంగ్రెస్ చేజిక్కించేందుకు వ్యూహాలు పన్నుతుంది. ఇటీవల బీఆర్ఎస్‌కు చెందిన ఆరుగురు కార్పొరేటర్లు కాంగ్రెస్ చేరగా, మిగతా చాలామంది బీఆర్ఎస్ కార్పొటర్లు కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది.

# బైక్‌ను ఢీ కొట్టిన లారీ

## ఇద్దరు యుపి యువకులు మృతి.. మరొకరికి తీవ్రగాయాలు

తొగుట, మార్చి 1, ప్రభాతవార్త : తొగుట మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం బైక్‌ను లారీ ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరో యువకుడు తీవ్రగాయాలకు గురయ్యారు. తొగుట ఎస్ఐ బి.లింగం వివరాల మేరకు మల్లన్నసాగర్ కెఎన్అర్ కంపెనీలో సెక్యూరిటీ గార్డ్‌గా పని చేస్తున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన అజయ్‌కుమార్(22), విద్యాసాగర్(22), సచిన్‌కుమార్(19) కలిసి బైక్‌పై తొగుట వెళ్తుండగా మార్గమధ్యంలో తొగుట శివారులోకి రాగానే టిఎస్22టి2299 అనే నంబరు గల లారీ డ్రైవర్ అతివేగంగాబైక్‌ను ఢీ కొట్టినట్లు తెలిపారు. బైక్‌పై వెళ్తున్న యువకులు కింద పడడంతో అజయ్‌కుమార్, విద్యాసాగర్ ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తీ గాయాలకు గురైన సచిన్‌కుమార్‌ను సిద్దిపేట ప్రభుత్వ అసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండడంతో హైదారాబాద్‌కు రెఫర్ చేసినట్లు వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కేంద్రానికి రూ.2,441 కోట్ల డివిడెండ్‌ను చెల్లించిన ఎల్ఐసి



**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** దేశీయ అతి పెద్ద బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) కేంద్ర ప్రభుత్వానికి 2,441.44 కోట్ల రూపాయల మేర డివిడెండ్‌ను చెల్లించింది. దీనికి సంబంధించి డివిడెండ్ సొమ్మును చెక్కును శుక్రవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్‌కు జీవిత బీమా సంస్థ చైర్మన్ సిద్దార్థ మొహంతి అంద చేశారు. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి ట్విట్టర్‌లో (ఎక్స్) పోస్టు చేశారు. డివిడెండ్ చెక్కును కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి వివేక్ జోషి, ఇతర అధికారుల సమక్షంలో కేంద్ర మంత్రికి అందించారు. కాగా శుక్రవారం ట్రేడింగ్‌లో ఎల్ఐసీ సంస్థ షేర్ ధర 0.69 శాతం పెరిగి 1,029.90 వద్ద ముగిసింది.

## మేడిగడ్డకు వెళుతున్న బిఆర్ఎస్ కాన్వాయ్‌కు ఘనస్వాగతం

### కాన్వాయ్‌లో పేలిన బస్సు టైర్!.. ఉలిక్కిపడిన నాయకులు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ అన్నారం బ్యారేజీలపై ప్రభుత్వం చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు గాను బీఆర్ఎస్ సిద్ధమైంది. ఈనేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో కేటీఆర్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. అనంతరం తెలంగాణ భవన్ నుంచి తలపెట్టిన బీఆర్ఎస్ ర్యాలీగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ముఖ్యనాయకులు ప్రత్యేక బస్సుల ద్వారా మేడిగడ్డకు బయల్దేరారు. ఈసందర్భంగా మేడిగడ్డకు బయలుదేరిన కాన్వాయ్ బీబీనగర్, భువనగిరి మీదుగా ఉమ్మడి జిల్లా ముఖ ద్వారమైన జనగామ మండలం పెంబర్తి కాకతీయ కళాతోరణం వద్దకు చేరుకోగా స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో తరలివచ్చి బీఆర్ఎస్ నేత కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికారు. అదేవిధంగా నెల్లుట్ల బైపాస్ వద్ద ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ పుష్పగుచ్ఛం అందచేశారు. కేటీఆర్ బస్సు దిగి నాయకులు, కార్యకర్తలకు అభిమానులకు అభివాదం తెలియచేశారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ మేడిగడ్డ విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలియచేయడంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

**కాన్వాయ్‌లో పేలిన బస్సుటైర్**

మేడిగడ్డ పర్యటనలో భాగంగా జనగామ పరిధి నెల్లుట్ల-యశ్వంతాపూర్ మధ్య బీఆర్ఎస్ బృందం కాన్వాయ్‌లోని ఓ బస్సుటైరు పేలడంతో ప్రమాదం తప్పింది. ఈ బస్సులో మాజీ ఎమ్మెల్యేలు, హైదరాబాద్‌కు చెందిన మీడియా ప్రతినిధులు ఉన్నారు. బస్సుటైర్ పేలి పెద్దశబ్ధం రావడంతో బస్సులో ఉన్నవారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. దీంతో ఆ బస్సును అక్కడే నిలిపివేసి అందులో ప్రయాణిస్తున్న నాయకులు ఇతర బస్సులు, కార్లలో అక్కడినుంచి వెళ్లిపోగా టైరు మార్చిన తరువాత బస్సు అక్కడినుంచి తరలివెళ్లింది.

## మోడీ పర్యటనకు సిఎం రేవంత్ వెల్‌కమ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 1:** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణలో పర్యటిస్తున్న నేపథ్యంలో సిఎం రేవంత్‌రెడ్డి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పమన్నారు. ఈనెల 4న ఆదిలాబాద్, 5న సంగారెడ్డిలో ప్రధాని పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ప్రధాని నరేంద్రమోడీకి సిఎం హోదాలో తొలిసారి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతించనున్నారు. అధికారులు ఏర్పాట్లపై శుక్రవారం దృష్టి సారించి సమీక్ష నిర్వహించారు. ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి పటిష్టమైన బందోబస్తు భద్రతా చర్యల గురించి సమీక్ష చేశారు. మార్చి 4వ తేదీన ప్రధాని మోడీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు రానున్నారు. అక్కడి నుంచి నేరుగా ఆదిలాబాద్ జిల్లా పర్యటనకు వెళ్తారు. అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఈమేరకు ఆదిలాబాద్ విమానాశ్రయ స్థలంలో మూడు హెలిప్యాడ్లు ఏర్పాటు చేస్తున్నారు. పిఎం ఇన్విటేషన్‌తో ప్రధానమంత్రికి రేవంత్ స్వాగతం పలికే అవకాశం ఉంది. గతంలో ప్రధాని మోడీ రాష్ట్రానికి వచ్చినప్పుడల్లా అప్పటి సిఎం కెసిఆర్ దూరంగా ఉన్నారు. మార్చి5న సంగారెడ్డి జిల్లాలో మోడీ పర్యటిస్తారు. ఆ తర్వాత తిరిగి ఢిల్లీ వెళ్తారు.

## టిఎస్‌పిఎస్‌సి సభ్యులుగా అమీర్‌ఉల్లాఖాన్ బాధ్యతల స్వీకరణ

### కమిషన్ కార్యాలయంలో ప్రమాణం చేయించిన ఛైర్మన్ మహేందర్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** తెలంగాణ తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) సభ్యులుగా అమీర్ ఉల్లా ఖాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి నాంపల్లిలోని కమిషన్ కార్యాలయంలో ఆయనతో ప్రమాణం చేయించారు. జనవరి 26న ఛైర్మన్‌తోపాటు మరో ముగ్గురు సభ్యులు బాధ్యతలు స్వీకరించగా.. రాంమోహన్ రావు కొద్ది రోజుల క్రితం కమిషన్ సభ్యులుగా ప్రమాణం చేసి సభ్యులుగా కొనసాగుతుండగా.. ప్రభుత్వం నియమించిన సభ్యుల్లో మిగిలిన అమీర్ ఉల్లా ఖాన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంటర్ కమిషనరేట్ పరిధిలోని లైబ్రేరియన్ల పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 5న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ఉదయం 10.30 గంటలకు నిర్వహించనున్నట్టు కమిషన్ కార్యదర్శి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## గొర్రెల నిధుల గోల్‌మాల్ కేసుపై ఎసిబి విచారణ

### ముగిసిన నలుగురు నిందితుల రెండవరోజు విచారణ

### నిందితుల వాంగ్మూలం ఆధారంగా మరికొందరి అరెస్టు?

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ సర్కారు ఏలుబడిలో పశు సంవర్ధక శాఖలో గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన రెండు కోట్ల పది లక్షల రూపాయల గోల్‌మాల్ కేసుకు సంబంధించి నలుగురు నిందితుల రెండవ రోజు కస్టడీ విచారణ శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఈ కేసులో నలుగురు నిందితులను ఎసిబి అ ధికారులు గురువారం నుంచి విచారిస్తుండడం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటి వరకు అరెస్టయిన నలుగురు నిందితులు కామారెడ్డి పశువైద్యశాల సహాయ సంచాలకుడు డాక్టర్ రవి, మేడ్చల్ జిల్లా పశు వైద్య శాఖ సమాయ సంచాలకుడు డాక్టర్ ఎం. ఆదిత్య కేశవసాయి, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల శాఖ అధికారి పసుల రఘుపతి రెడ్డి, వయోజన విద్యా శాఖ ఉ ప సంచాలకుడు సంగు గణేష్‌లను గురువారం ఉదయం ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకుని బంజారా హిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయానికి తరలించి ఆరు గంటలకు పైగా విచారించారు. తిరిగి శుక్రవారం కూడా ఇదే రీతిన విచారించారు. కాగా ఎసిబి విచారణలో నలుగురు నిందితులు గొర్రెల నిధుల గోల్‌మాల్‌కు సంబంధించి అనేక అంశాలను వెల్లడించినట్లు తెలిసింది. ఈ నలుగురి కస్టడీ విచారణ శనివారంతో ముగియనుంది. ఈలోపే వీరి నుంచి నిధుల గోల్‌మాల్‌కు సంబంధించి పూర్తి వివరాలను రాబట్టాలని ఎసిబి అధికారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ కేసులో నిందితులు వెల్లడించిన వివరాల ఆధారంగా గొర్రెల నిధుల గోల్‌మాల్ వ్యవహారంలో మరికొందరు అరెస్టయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ అరెస్టులు రెండు మూడు రోజుల్లో జరిగే వీలుందని తెలుస్తోంది.

# మేడారం హుండీల్లో కోట్లు, కోట్లు

## ఒక రౌండ్‌లోనే రూ.3.5 కోట్ల ఆదాయం

### మొత్తం 516 హుండీలు ఏర్పాటు



**మేడారం, ప్రభాతవార్త :** హుండీలలో వేసిన కానుకలు ఈ సారి మహాజాతరలో సంచలనంగా మారాయి. ఆ తల్లుల దీవెనలు మేడారానికి కోట్ల రూపంలో కానుకలు సమకూరుతున్నాయి. ఈ సారి మాఘశుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని ఫిబ్రవరి 21, 22, 23, 24 తేదీలలో పూజారులు తేదీలను నిర్వహించారు. సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పండుగను నిర్వహించారు. కోట్లాది మంది భక్తులు రావడం ఆ తల్లుల మహిమలేనని అంటున్నారు. కోటిన్నరకు పైగా వస్తారని అంచనా వేశారు. కానీ అధికారులు, ప్రజాప్రతినిధుల అంచనాలను తలకిందల చేసి అంతకు మించిన భక్తజనం హాజరయ్యారు. కానుకలు మాత్రం కోట్లలోనే వెలువడుతున్నాయి. నిండు గద్దెలపై కాకుండా గద్దెల చుట్టూ ప్రాంగణంలో ఇనుపడబ్బాలను ఏర్పాటు చేశారు. ఇవే కాకుండా గుడ్డతో చేసిన బస్తాలను గద్దెల ప్రాంగణంలో కట్టించారు. నలుగురు దేవతల ప్రాంగణంలో 516 హుండీలను పెట్టగా మహాజాతర అనంతరం హన్మకొండలోని టీటీడీ కళ్యాణ మండపానికి తరలించిన హుండీలను ఈ నెల 29న లెక్కించారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఉంచారు. ఈవో రాజేందర్, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో హుండీల మొదటిరౌండ్‌ను, 134 హుండీలలో లెక్కించగా రూ.3.5కోట్ల కానుకలు వచ్చాయని వెల్లడించారు. ఇంకా రెండవ రౌండ్ కొనసాగుతుంది. ఈ విషయం రాష్ట్రంలోనే సంచలనం కలిగిస్తుంది. గతంలో మునుపెన్నడూ లేని విధంగా మొదటి రౌండ్‌కు భారీ మొత్తంలో రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇంకా నాలుగు రౌండ్‌లు కానుకలను లెక్కించాల్సి ఉంది. భక్తులు ప్రతీరోజు రావడం నేరుగా గద్దెల వద్దకు వెళ్ళి దర్శనం చేసుకుని కానుకలు వేసి వెళ్తున్నారు. వీళ్ళేకాకుండా బస్సుల్లో వచ్చిన వాళ్ళు అధికంగా ఉన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం వల్లనే భక్తుల సంఖ్య పెరిగిందని అంచనాలు వేస్తున్నారు. గతంలో కాకుండా ఈ సారి ఆదాయం పెరగడం మహిళా భక్తుల వల్లనే అయ్యిందని అంటున్నారు. మిగతా హుండీలలో ఇంకెంత భారీ మొత్తంలో ఉండవచ్చునని అంటున్నారు.

**అడవిల్లో విడిది చేసింది ఇంకెందరో**

ప్రైవేటు వాహనాలలో వచ్చిన లక్షలాది మంది భక్తులు అడవిలో నిలుపుకున్నారు. వాళ్ళంతా లోపలికి వెళ్ళకుండా చెట్లకిందనే ఆగిపోయారు. వాళ్ళ వాహనాలను పోలసులకు లోపలికి రానివ్వలేదు. దీంతో చెట్ల కిందనే భోజనాలు చేసి వెళ్ళారు. వాళ్ళు వేయాల్సిన కానుకలు వేయకుండా వెళ్ళిపోయారు. పోలీసులు అటకాయించిన మూలంగా భయపడిన భక్తులు వాహనాలు ఎక్కడివి అక్కడే అణిగిపోయాయి. దీంతో కానుకలు ఇంకా పెద్ద మొత్తంగా పడాల్సి ఉంది. ఈ సారి పెరిగే విధంగా అంచనాలు ఉన్నాయి.

**భక్తులను వదిలితేనే కానుకలు మరింత పెరిగే అవకాశం**

దైవ దర్శనానికి వచ్చిన భక్తులను లోపలికి వెళ్ళేందుకు వదిలితేనే కానుకలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. గద్దెల ముందట క్యూలైన్‌ల ద్వారా పంపించడం ప్రధాన గేటు తీసి పంపించాల్సి ఉంది. అక్కడక్కడ బాగా వచ్చే భక్తుల తొక్కిసలాటను తగ్గించాలని పోలీసు అధికారులను కోరారు. కానీ పోలీసు అధికారులు, సిబ్బంది ప్రభుత్వ ఆదేశాలను కానీ, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను కానీ పట్టించుకోకుండా తోసుకొచ్చారన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత



**పటాన్‌చెరు,మార్చి 1, ప్రభాతవార్త:** అక్ర మంగా గంజాయి రవాణా చేస్తున్న కేటుగాళ్ల ఆట కట్టించారు ఎక్సైజ్ అధికారులు. అక్రమం గా గంజాయి రవాణా చేస్తున్నారనే పక్కా సమాచారంతో ము త్తంగి ఔటర్ రింగు రోడ్డు వద్ద మాటు వేసి పెద్దఎత్తున గం6జాయిని స్వాదీ . నం చేసుకు న్నారు. మెదక్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ హరికిషన్ మీడియా సమావేశంలో వెల్ల డించిన వివరాల ప్రకారం... ఒరిస్సా నుండి ముంబై తదితర ప్రాంతాలకు తరలిస్తున్న 220 కిలోల గంజాయిని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇస్నాపూర్ వద్ద పట్టుకున్నట్లు వెల్లడించారు. కార్‌లో పెద్ద ఎత్తున గంజాయి రవాణా చేస్తున్నారన్నా సమాచారంతో జిల్లా టాస్క్‌ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు వాహనాలను తనిఖీ చేస్తుండగా మహెంద్ర ఎక్స్‌యూవి 500 వాహనంలో 220 కిలోల గంజాయిని స్వాధినం చేసుకున్నామని తెలిపారు. గంజాయిని తరలిస్తున్న డ్రైవర్ చంద్రకాంత్‌ను అదుపులోకి తిసుకొని విచారించగా మహరాష్ట్ర సతార్ జిల్లాకు చెందిన విశాల్ దిలిప్ అనే వ్యక్తి గంజాయి సరఫరాకు సూత్రధారి అని తెలినట్లు తెలిపారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న కార్‌ని సీజ్ చేసి గంజాయిని స్వాధీనం చేసుకొని డ్రైవర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## విదేశాల్లో పెట్టుబడుల పేరిట అమాయకులకు టోకరా

### సైబర్ క్రైం పోలీసులకు చిక్కిన కేటుగాళ్లు

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త:** దక్షిణాఫ్రికా సహా పలు విదేశాల్లో బడా కంపెనీల్లో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని నమి మ్మించి అమాయకులను నిండా ముంచుతున్న ఇద్దరు ఉత్తరాది నేరగాళ్లను సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సైబర్ క్రైం డిసిపి ధ రావత్ కవిత శుక్రవారం మీడియాకు వెల్లడించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన ఠాకూర్ కుల్‌దీప్ అర్వింద్ కుమార్ (26), వఘేలా రుతురాజ్ ఘన్‌శ్యాంసింగ్ (38) సహా మరికొందరు కొంతకాలంగా దేశ వ్యాప్తంగా అమాయకులను ఒక పథకం ప్రకారం దక్షిణాఫ్రికా సహా పలు విదేశాల్లో బడా కంపెనీల్లో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి వారి నుంచి లక్షలాది రూపాయలు దండుకోసాగారు. ఇందుకోసం దక్షిణాఫ్రికాలోని ఉకుచుమా ఫైనాన్సియల్ సర్వీసెస్ లిమిటెడ్ పేరిట ఓ గోల్‌మాల్ కంపెనీని ఏర్పాటు చేసి ఇందులో పెట్టుబడులు పెట్టాలని వెబ్‌సైట్, ఆన్‌లైన్ ద్వారా ప్రచారం చేయసాగారు. ఇందుకోసం ఆన్ లైన్ ట్రేడింగ్ అకౌంట్‌ను ప్రారంభించి గోల్‌మాల్ వ్యవహారాలకు తెరలేపారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి వీరిని నమ్మి 66 లక్షల 56 వేల 350 రూపాయలను పెట్టుబడులుగా పెట్టి మోసపోయాడు.

దీనిపై అందిన ఫిర్యాదు మేరకు సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టగా ఈ ఇద్దరు మోసగాళ్ల బండారం రట్టయ్యింది. దీని తరువాత ఓ ప్రత్యేక బృందం అహ్మదాబాద్ వెళ్లి అరెస్టు చేసి ఇద్దరిని హైదరాబాద్‌కు తరలించి ఇక్కడి కోర్టులో హాజరుపరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు.

# ఎన్‌డిఎస్‌ఎ సూచనల మేరకు మేడిగడ్డ సుందిళ్లపై తదుపరి చర్యలు

**విజిలెన్స్ నివేదికపై న్యాయనిపుణుల సలహా స్వీకరణ..**

**చట్టం తనపనితాను చేస్తుంది**

**తుమ్మడిహట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ఆనకట్ట**

**మా ఎన్నికల ప్రణాళికలో ప్రాధాన్యత అంశం**

**నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ**

**మంత్రి నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్, మార్చి 1,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ డిజైనర్‌గా, చీఫ్ కన్స్ట్రక్టర్‌గా కెసిఆర్ వ్యవహరించి పేకమేడలా కూలిపోయే కాళేశ్వరం లిఫ్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించి కెసిఆర్ లెగసీ(వారసత్వం) తెలంగాణ భవిష్యత్ తరాలను కూడా తాకట్టుపెట్టిందని రాష్ట్రనీటిపారుదల సివిల్‌సప్లయ్‌శాఖ మంత్రి నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం బిఆర్‌అంబెద్కర్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేఖరులతో చిట్‌చాట్ చేస్తూ మేడిగడ్డ విషయంలో బిఆర్ఎస్ పార్టీతీరు హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెళ్తున్న బస్ టైర్ పగిలిందని చూశా కారు టైర్లు అన్నీ కూడా పగిలాయి ఇక షెడ్డుకు పోవాల్సిందే అంటూ చమత్కరించారు. బస్సుటైరు పగిలిపోవడానికి కాంగ్రెస్ కుట్రలేదు. ప్రజలే ఆ పని ఇప్పటికే చేశారు అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. 2023 అక్టోబర్ 21న మేడిగడ్డ కుంగిపోందని అప్పుడు అధికారంలో ఉండి నోరు విప్పలేదు డిసెంబర్ 7న అధికారంలోకి వచ్చిన తరువాతకూడా ప్రతిపక్షంలో ఉండి కాళేశ్వరం నిర్మాత కెసిఆర్ నోరుమెదపలేదని ఉత్తమ్ గతంను నెమరేసుకున్నారు. తెలంగాణను సర్వనాశనం చేసి నల్లగొండసభలో కాళేశ్వరంను బొందలగడ్డ అని అన్నారని ఇప్పుడు ఏం చేయడానికి అక్కడికి వెళ్ళారని బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. జాతీయ ఆనకట్ట భద్రత ప్రాధికారసంస్థ (ఎన్‌డిఎస్‌ఏ) మా విజ్ఞప్తి మేరకు నిపుణుల కమిటి వేయడం స్వాగతిస్తామని ఆయన తెలిపారు. నిపుణుల కమిటికి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పూర్తిగా సమాచారం ఇచ్చి సహకరిస్తుందని ఆయన తెలిపారు. చంద్రశేఖర్ అయ్యర్ కమిటి యద్దప్రాతిపదికన మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ బ్యారేజిల డిజైన్,ప్లానింగ్, కన్‌స్ట్రక్షన్,ఆపరేషన్ అండ్ మేంటనెన్స్ లోపాలు విచారించి విశ్లేషించి మార్గనిర్ధేశం చేయాలని కోరుకుంటున్నామని ఆయన వివరించారు. ఎన్‌డిఎస్‌ఏ రాజ్యాంగబద్దమైన సంస్థ అని అది పార్లమెంట్ చట్టం ఆధారంగా ఏర్పడిందని అందులోని నిపుణులు రాజకీయ రాగద్వేషాలు లేకుండా సాంకేతిక సలహాలు అందిస్తారని ఆయన అన్నారు. ఎన్‌డిఎస్‌ఏ సలహాలు తీసుకొని కాళేశ్వరం ప్రాజెక్టుపై రుతుపవనకాలం కంటే ముందు ఏంచేయాలో వారి మార్గనిర్ధేశంలో చేస్తామని కెటిఆర్ కాపర్‌డ్యామ్ కట్టి నీళ్ళు లిఫ్ట్ చేయాలనే సిల్లిసజేషన్ పరిగణలోకి తీసుకోమని ఆయన కొట్టి పారేశారు. మూడు బ్యారేజిలపై ఎన్‌డిఎస్‌ఎ చేత విచారణ జరుగుతుంది. కేంద్రజలశక్తి సలహాదారు వెదిర శ్రీరాం చాలావరకు వాస్తవాలు చెప్పారని అయితే ఈ ప్రభుత్వం కూడా కాళేశ్వరం సమాచారం పూర్తి ఇవ్వడంలేదని ఆయన పేర్కొనడం అవాస్తవం అని అన్నారు. గత ప్రభుత్వం జియోలాజికల్ ప్రొఫైల్ వంటి తనిఖీలు చేయలేదని అలాంటినివేదికలు లేకపోవడంతో ఇవ్వలేదని ఆయన అన్నారు. అంతేకాదు కమీషన్ల కక్కుర్తి కోసం ప్రాజెక్టులు కట్టి తెలంగాణ ప్రజల, ముఖ్యంగా రైతుల భవిష్యత్‌ను బలిచేసిందని ఆయన ఆరోపించారు. డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేసిన ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టు పై 38500 కోట్లు పెడితే 16లక్షల40వేల ఎకరాలకు కొత్తగా ఆయకట్టు వచ్చేదని కమీషన్ల కోసం అబద్దాలు చెప్పి సిడబ్ల్యుసి నీళ్ళు అక్కడ లేవని చెప్పిందని ప్రచారం చేసి కాంగ్రెస్‌కు ఘనత లభించకూడదని నేరపూరితమైన కుట్రలు చేశారని ఉత్తమ్‌కుమార్ దుయ్యబట్టారు. కేంద్రజలశక్తి సలహాదారు వెదిరశ్రీరాం తుమ్మడిహట్టివద్ద 165 టిఎంసిలు నీళ్ళలభ్యత ఉంటుందని సిడబ్ల్యుసి చెప్పిన మాటలను బిఆర్ఎస్‌పాలకులు వక్రీకరణ చేశారని ఘంటాపథంగా చెప్పారని గుర్తుచేశారు. తుమ్మడి హట్టి నుంచి 1000 కోట్ల విద్యుత్‌తో 16లక్షల ఎకరాలకు సాగునీరు తాగునీరు పారిశ్రామిక అవసరాలకు నీరు అందించే అవకాశం ఉండేదని అన్నారు. ఇప్పుడు రూ.10500 కోట్లు విలువగల విద్యుత్ కాళేశ్వరం లిఫ్ట్‌కు వినియోగించాల్సి వస్తుంది లక్షా 50వేల కోట్లు ఖర్చు చేసినా 97వేల ఎకరాలకు మాత్రమే కొత్త ఆయకట్టు వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.

## రామగుండం పవర్ స్థానంలో ఎన్టీపిసి

### జెన్కోకు నిపుణుల కమిటీ నివేదిక

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రామగుండం థర్మల్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్ కాలపరిమితి ముగిసిన దృష్ట్యా దాన్ని మూసి వేయడమే మంచిదనే ఆలోచన చేస్తున్నట్లు తెలియవచ్చింది. దాని స్థానంలో నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్టీపీసీ) ఆధునిక ప్లాంట్‌ను ఏర్పాటు చేయడమే ఉత్తమమని భావిస్తోంది. ఈ మేరకు దీనికి సంబంధించి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్కో నియమించిన సాంకేతిక నిపుణుల కమిటీ ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పించింది. విద్యుత్ ఉత్పత్తి భారంగా తయారవుతున్న కారణంతో రామగుండం జెన్‌కో ప్లాంట్‌ను మూసివేయాలని ప్రతిపాదించింది. రామగుండం థర్మల్ పవర్ ప్లాంట్ 62.5 మెగావాట్ల సామర్థ్యానికి 55 మెగావాట్ల వరకే విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. కొత్తగా ఏర్పాటు చేసే థర్మల్ ప్లాంట్లలో యూనిట్‌కు 4 రూపాయల చొప్పున కరెంట్ ఉత్పత్తికి వ్యయం అవుతుండగా, రామగుండం ప్లాంట్‌లో రెట్టింపు ఖర్చువుతోంది.

## ముందే మార్కెట్లోకి మామిడి పళ్లు

### రకాన్ని బట్టి కిలో రూ.450

**హైదరాబాద్, మార్చి 1, ప్రభాతవార్త :** తెలంగాణలో ముందుగానే మామిడి మార్కెట్‌ల్లోకి వచ్చాయి. సాధారణంగా ఏటా మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ నెల ప్రారంభంలో మామిడి పండ్లు మార్కెట్‌లోకి వస్తాయి. కానీ ప్రస్తుతం హైదరాబాద్ మార్కెట్లోకి ముందే వచ్చేసి మామిడి పండ్లు ధరలు వినియోగదారులకు షాక్ ఇస్తున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో మామిడి పండ్లు ధర 450 రూపాయల మేర పలుకుతోంది. నగరంలో మామిడి పండ్ల రకాలను బట్టి ధరలు చూస్తే మేలు రకమైన హిమాయత్ రకం ఏకాంగా కిలో 400 రూపాయల నుండి 450 రూపాయల వరకూ ధరలకు అమ్ముతున్నారు. అలాగే రసాలు కిలో 200 రూపాయల నుండి 250 రూపాయలు, బెనిషన్ రకం మామిడి పండ్లు కిలో 150 రూపాయల నుండి 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. మరోపక్క తెలంగాణలో మామిడి తోటలకు వైరస్ వ్యాపిస్తోంది. దీంతో మామిడి చెట్లపై పూత లేకపోవడం, కాస్తో కూస్తో ఉన్న పూత, పిందెలు రాలిపోవడంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# గుజరాత్ జెయింట్స్‌పై యుపి వారియర్స్ విక్టరీ

### ఆరు వికెట్ల తేడాతో యూపి జట్లు లక్ష్యఛేదన




**బెంగళూరు, మార్చి 1:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో జరిగిన ఎనిమిదో మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్‌పై యూపివారియర్స్ జట్టు గెలుపొందింది. 26 బంతులు మిగిలి ఉండగానే ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. గుజరాత్ జెయింట్స్ మహిళాజట్టు ఐదు వికెట్ల నష్టానికి 142 పరుగులుచేయగా లక్ష్యసాధనలో యూపివారియర్స్ మహిళలు నాలుగు వికెట్ల నష్టానికి 15.4 ఓవర్లలోనే 143 పరుగులుచేసి జట్టుకు విజయం సాధించారు. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా గ్రేస్ హ్యారిస్ ఎంపికగాగా, వివిధక్రీడాఛానళ్ల మోస్టు వాల్యుబుల్‌ప్లేయర్‌గా యూపివారియర్స్‌లోని సోఫీ ఎక్లెస్టోన్ ఎన్నికయింది. టి20 అంటేనే బంతిని దూకుడుగా బాదడమని ప్రపంచ వ్యాప్తంగా పొట్టిక్రికెట్ ఆడుతున్న జట్లన్నీ అనుసరిస్తున్నా గుజరాత్ జెయింట్స్‌మాత్రం మహిళాప్రీమియర్‌లీగ్‌లో విరుద్ధంగా ఆడింది. గత రెండుమ్యాచ్‌ల్లో 120 పరుగులుచేయడానికి అష్టకష్టాలుపడిన యూపివారియర్స్‌తో ఆడుతున్న మూడో మ్యాచ్‌లోనూ అదే తరహాలో ఆడింది. లీగ్‌లో తొలి విజయంకోసం తంటాలుపడుతున్న గుజరాత్ జెయింట్స్ మరోసారి బ్యాటింగ్‌లో చేతులెత్తేసింది. గత రెండుమ్యాచ్‌ల్లో 120 పరుగులుచేయడానికి నానా తంటాలుపడ్డ ఆ జట్టు యూపి వారియర్స్‌తో ఆడుతున్న మూడో మ్యాచ్‌లోనూ అదే తరహాలో ఆడింది. యూపివారియర్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన గుజరాత్ 20 ఓవర్లలో ఐదు పరుగులనష్టానికి 142పరుగులేచేసి చేతులెత్తేసింది.

26 బంతుల్లో నాలుగు బౌండరీలు, ఒక సిక్సర్‌సాయంతో 35 పరుగులుచేసిన ఫొబెలిచ్‌ఫీల్డ్ జట్టులో టాప్ స్కోరరుగా వచ్చింది. లారా వోల్వార్డ్ 216 బంతుల్లో 28 పరుగులుచేసింది. జట్టు ఐదు ఓవర్లలోనే 40 పరుగులుపూర్తిచేసింది. వోల్వార్డ్ ధాటిగా ఆడినా కెప్టెన్ బెత్‌మూనీ 16 పరుగులే ఆటతీరులో మార్పుతీసుకురాలేదు. వన్‌డౌన్‌లో వచ్చిన హర్లీన్ డియోల్ 24 బంతులాడి 18 పరుగులేచేసింది. 13 ఓవలర్లలో 83 పరుగులకు మూడు వికెట్లుకోల్పోయిన గుజరాత్‌ను ఆష్లే గార్డ్‌నర్ 17 బంతుల్లో 30 పరుగులుచేసి ఆదుకుంది. ఫొబెలిచ్‌ఫీల్డ్ ఇద్దరే ఆదుకున్నారు.

చివరిలో స్కోరును పెంచేక్రమంలో ఇద్దరూ ఔట్ కావడంతో కనీసం 150 అయినా చేరుతుందనుకున్న గుజరాత్ 142కే పరిమితమయింది. యూపీ స్పిన్నర్ సోఫి ఎకిల్‌స్టోన్ మూడు వికెట్లు తీస్తే దీప్తిశర్మ పొదుపుగా బౌలింగ్‌చేసింది. ఆతర్వాత బ్యాటింగ్‌చేపట్టిన యూపివారియర్స్ సులువుగానే టార్గెట్‌ను ఛేదించగలిగింది. బ్యాటింగ్‌చేపట్టిన యూపిజట్టులో గ్రేస్ హ్యారిస్ 60 పరుగులుభారీ స్కోరుచేసింది.

## రైతులకు దన్నుగా నిలవడమే ధ్యేయం

### ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనలో తిరిగి చేరిన తెలంగాణ

### కేంద్ర సంయుక్త కార్యదర్శి రితేష్ చౌహాన్‌తో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 1:** రైతులకు దన్నుగా నిలుస్తూ సాగు రంగాన్ని బలోపేతం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సాగు రంగంలోని ప్రతికూలతలు తట్టుకుంటూ రైతులకు రక్షణగా నిలిచేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన(పిఎంఎఫ్‌బివై)లో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చేరింది. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,పిఎంఎఫ్‌బైవై సీఈవో, కేంద్ర సంయుక్త కార్యదర్శి రితేష్ చౌహాన్ శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిఎంఎఫ్‌బివైలో 2016 నుంచి 2020 వరకు తెలంగాణ ఉన్న విషయం, ఆ తర్వాత నాటి ప్రభుత్వం దాని నుంచి ఉపసంహరించుకున్న తీరుపై చర్చ జరిగింది. పిఎంఎఫ్‌బివైలోకి రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చేరడంతో వచ్చే పంటకాలం నుంచి రైతులు ఈ పథకం నుంచి పంటల బీమా పొందనున్నారు. పిఎంఎఫ్‌బివైతో రైతులకు ప్రయోజనం కలుగుతుందని, పంటలు నష్టపోయినప్పుడు సకాలంలోనే పరిహారం అందుతుందని రితేష్ చౌహాన్ తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందిస్తూ రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి రామకృష్ణారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## 'ఓదెల2' లో తమన్నా జాయిన్

2022లో ఓటిటిలో విడుదలైన ఓదెల రైల్వేస్టేషన్ సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే.. క్రైమ్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈచిత్రానికి సంపత్‌నంది కథ అందించారు.. అశోక్ తేజ దర్శకత్వం వహించారు.. టీం దాని సీక్వెల్ ఓదెల2 టైటిల్‌తో రాబోతోంది.. ఇది కథ, స్పాన్, కాస్టింగ్, ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాల పరంగా మ్యాసివ్‌గా ఉండబోతుంది..యూనివర్సల్ అప్పీల్ ఉన్న ఓదెల2లో తమన్నా భాటియా లీడ్‌రోల్‌లో నటిస్తున్నారు.. తమన్నా తన ఇటీవల ఓటిటిలో వరుస సూపర్‌హిట్స్‌తో దేశవ్యాప్తంగా విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.. సంపత్‌నంది



క్రియేటర్‌గా ఉన్న ఈచిత్రాన్ని అశోక్‌తేజ దర్శకత్వంలో మధు క్రియేషన్స్, సంపత్‌నది టీమ్‌వర్ ఫ్ర బ్యానర్లపై డి.మధు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో శుక్రవారం కాశీలో జరిగింది.. రెగ్యులర్ షూటింగ్ కూడ ప్రారంభమైంది... ఓదెల 2 మరింత రూబెడ్‌గా థ్రిల్లింగ్‌గా ఉండబోతోంది.. సీక్వెల్ గ్రామం చుట్టూ కేంద్రీకృతమై , సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్టశక్తుల నుంచి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా ఉండబోతున్నాయి.. టైటిల్ పోస్టర్ చాలా క్రియేటివ్‌గా ఉంది. ఇది మల్లన్న స్వామిగా పూజింజబడే శివుఇన త్రిశూలాన్ని చూపిస్తుంది.. నెంబర్2 త్రిశూలం విభూతి, ఒక బిందీ శివలింగాన్ని చూడగలిగే విధంగా రూపొందించారు.. ఇది ఆధ్యాత్మికంగా కన్పిస్తుంది.. హెబ్బాపటేల్, వశిష్ట ఎన్‌సింహా ముఖ్యతారాగణం. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామన్నారు.

## రామోజీ ఫిల్మ్‌సిటీలో '1920 భీమునిపట్నం' ప్రారంభం

కంచర్ల ఉపేంద్ర, అపర్ణాదేవి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 1920 భీమునిపట్నం.. అవార్డు చిత్రాల దర్శకుడు నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగింది. అప్పటి బ్రిటీష్ ప్రభుత్వ పోలీసు అధికారి పాత్రలో హీరో కంచర్ల



ఉపేంద్ర నటిస్తు న్నారు.. స్వాతంత్ర్య సమరయోధుడి కుమార్తె పాత్రలో హీరోయిన్ అపర్ణాదేవి నటిస్తోంది.. వీరిద్దరిపై కాంగ్రెస్ వలంటీర్ల నేపథ్యంలో తీసిన తొలి సన్నివేశానికి చిత్ర నిర్మాత కంచర్ల అచ్యుతరావు క్లాప్ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడారు.. ఈ చిత్రంలోని సీతారాం, సుజాత పాత్రల మధ్య నడిచే ప్రేమకకథను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించనున్నారని అన్నారు.. ఆస్కార్ స్థాయికి తగ్గట్టుగా ఉంటుందన్నారు.. 1920 నేపథ్యం కావటంతో నాటి అంశాలను తెలిపేలా ఉండాలని ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా అయితే బాగుంటుందని అనుకున్నామని తెలిపారు.. ఆయనకు కథ చెప్పటంతో ఆయనకు నచ్చి ఒప్పుకున్నారని అన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు నరసింహ నంది, హీరో కంచర్ల ఉపేంద్ర, హీరోయిన్ అపర్ణాదేవి తదితరులు మాట్లాడారు.

## భార్యకు సర్‌ప్రైజ్ అందించిన విష్ణు మంచు



మంచు విష్ణు తన భార్య విరోనికాకు అద్భుతమైన సర్‌ప్రైజ్ అందించారు. ఓ వైపు షూటింగ్ లో బిజీగా ఉన్నా, శుక్రవారం వారి15వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా విష్ణు తన భార్యకు బిగ్‌సర్‌ప్రైజ్ అందించారు. హెలీకాప్టర్ విహారానికి ప్లాన్ చేసిన విష్ణు న్యూజిలాండ్‌లోని అద్భుతమైన ఎగ్జోటిక్ లొకేషన్లను చూపిస్తూ తన భార్యను ఉత్సాహపరిచారాయన.. చాపర్ నుంచి న్యూజిలాడ్ లోని అందమైన ల్యాండ స్కేప్ దృశ్యాలను వీక్షిస్తూ వెరోనికా ఎంతో మురిసిపోతున్న వీడియో ఇపుడు వైరల్ అయ్యింది..



న్యూ ఫొటో షూట్ రీతూ సింగ్

## 'శశివదనే' నుంచి లిరికల్ సాంగ్

రక్షిత్ అట్లూరి హీరోగా నటిస్తున్న చిత్రం శశివదనే. కోమలి హీరోయిన్‌గా నటిస్తోంది.. హృదయాన్ని హత్తుకునే గ్రామీణ నేపథ్యంలో ప్రేమకథాంశంగా తెరకెక్కిన ఈచిత్రం ఏప్రిల్ 5న విడుదలకానుంది.. ఇప్పటికే విడుదలైన ఈ మూఈ పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. శుక్రవారం మేకర్ ఈసినిమా నుంచి ఏమిటో ఏమిటో.. అనే పాటను విడుదల చేశారు..



హీరోయిన్‌పై మనసుపడ్డ హీరో తన మనసులో చెలరేగే భావాలను పాట రూపంలో వ్యక్తం చేసే క్రమలో పాట వచ్చే సందర్భంగా అన్పిస్తోంది.. అదేంటో తెలియాలంటే రిలీజ్ అయ్యే దాకా వెయిట్ చేయాల్సిందే అని మేకర్స్ అన్నారు. గౌరీనాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్‌కంపెనీ, ఎస్‌విఎస్ స్టూడియోస్ ప్రై.లి బ్యానర్పఐ అహితేజ బెల్లంకొండ, అభిలాష్‌రెడ్డి గోదాల ఈ చిత్రాన్ని నిర్మించారు.. రైటర్, దర్శకుడు సాయిమోమన్ ఉబ్బన సినిమాను తెరకెక్కించారు.. ఇప్పటి వరకు వచ్చిన మూవీ కంటెంట్‌తో ఈప్రేమకథా చిత్రంలో గోదావరి జిల్లాల అందాలను ఎలా చూపించబోతున్నారు అనే దానిపైక్లారిటీ వచ్చింది.. రంగస్థలం మహేష్, శ్రీమాన్, జబర్దస్త్ బాబీ, ప్రవీణ్ యండమూరి, దీపక్ ప్రిన్స్ నటిస్తున్నారు.

## పాన్‌ఇండియా మూవీ 'రికార్డు బ్రేక్' సాంగ్ రిలీజ్

ప్రతి భారతీయుడు చూడాల్సిన చిత్రంగా చదలవాడ శ్రీనివాసరావు దర్శకత్వంలో శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర ఫిలిమ్స్ బ్యానర్‌పై చదలవాడ పద్మావతి నిర్మాతగా వ్యవహరిస్తున్న చిత్రం రికార్డు బ్రేక్.. రీసెంట్‌గా ఈసినిమాకు సంబంధించిన గ్లింప్స్, టీజర్, ట్రైలర్ ఘనంగా విడుదల చేశారు. ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేసింది.. ఇపుడు ఈసినిమాకు సంబంధించిన సెకండ్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. మళ్లీ పుట్టి వచ్చినా.. అనే సాంగ్ ఆకట్టుకుంటోంది.. చదలవాడ శ్రీనివాస



రావు మాట్లాడుతూ, మా సినిమా కిరార్డు బ్రేక్ నుంచి సెకండ్ సాంగ్‌గా మళ్లీ పుట్టి వచ్చినవా.. సాంగ్‌ను విడుదల చేస్తున్నామన్నారు.. ఇప్పటి వరకు రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు.. మంచి లొకేషన్స్‌లో మా టీం ఎంతో శ్రమించిందన్నారు.. అతి త్వరలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహిస్తామని తెలిపారు. ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు.

## 'గామి' చాలా అరుదైన చిత్రం: సందీప్‌రెడ్డి వంగా

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు గామి .. షోరీల్ ట్రైలర్‌ను తాజాగా ప్రసాద్ ల్యాబ్స్‌లోవిడుదల చేశారు. సినిమా గ్రాండ్‌స్కేల్, గ్రాండియర్‌ను ప్రజెంట్ చేయటానికి ఈ బిగ్‌స్క్రీన్‌ను ఎంచుకున్నారు. పిసిఎక్స్ ఫార్మాట్‌లో తొలిసారిగా విడుదల చేసిన ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా లాంచ్ చేశారు. అనంత ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా




బాగుందన్నారు. చాలా అరుదైన చిత్రం అని అన్నారు. ఆరేళ్లపాటు ఒక సినిమాను అంకితభావంతో చేయటం మామూలు విషయం కాదన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. ఈసినిమా తప్పకుండా గొప్పగా ఆడాలని కోరుకుంటున్నానని అన్నారు. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ, ఏడాది పూర్తికాకముందే మరోసినిమాతో రావటం చాలా ఆనందంగా ఉందన్నారు. గామి మొదలుపెట్టినపుడు సరిగ్గా నా పేరు మీకు తెలీదు అని, దర్శకుడు విద్యాధర్ విజన్‌ను బలంగా నమ్మానని అన్నారు. అన్ని సినిమాలు వేరు ఈసినిమా ఇచ్చిన కిక్ వేరు అని అన్నారు. చిన్న టీంతో మొదలుపెట్టి ఇవాళ ఇంత పెద్ద స్క్రీన్‌లో ట్రైలర్ చూడటం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు విద్యాధర్, చాందినీ చౌదరి, కార్తీక్ శబరీష్ తదితరులు మాట్లాడారు.

## మహిళా శక్తిని తెలియజేస్తూ 'నారీశక్తి' పోస్టర్ లాంచ్

శ్రీ శ్రీ క్రియేషన్స్ శ్రీపద్మావతి ఫిలిమ్స్‌పై సతీష్ చంద్ర నిర్మాతగా హర్షిత విప్పర్ల, మోహిత్ రాథోడ్ దర్శకత్వంలో సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ, లావణ్య, సౌజన్య ప్రధాన పాత్రల్లో నటిస్తున్న షార్ట్ ఫిలిం నారీశక్తి.. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఫిలిం ఛాంబర్‌లో రిలీజ్ చేశారు.. నేటి మహిళల్లో ఉండాల్సిన లక్షణాలను తెలియజేస్తూ కొత్త కాన్సెపప్ట్‌తో నారీశక్తి షార్ట్‌ఫిలింను తీసుకొస్తున్నారు.. ఈ కార్యక్రమలో మూవీ టీం సమ్మెట గాంధీ, గీత, కీర్తి, నీరజ, లావణ్య దర్శకుడు హర్షిత , మోహిత్ రాథోడ్ నిర్మాత సతీష్ చంద్ర పాల్గొన్నారు.. ముఖ్యఅతిథిగా కృష్ణ తేజహాజరయ్యారు.. సమ్మెట గాంధీ మాట్లాడుతూ ఇందులో తనకు అవకాశం ఇచ్చిన దర్శకులు హర్షిత్‌గారికి, నిర్మాతకు ధన్యవాదాలు అని తెలిపారు. ప్రేక్షకులు ఆశీర్వదించి సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.



## కొత్త పాయింట్‌తో 'కలియుగం పట్టణంలో'

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తికేయ, ఆయుషి, పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం కలియుగం పట్టణంలో... కందుల గ్రూప్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఈ మూవీకి కథ, డైలాగులు, స్క్రీన్‌ప్లే , దర్శక త్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్‌రెడ్డి చూసుకుం టున్నా రని అన్నారు.. రమా కాంత్ రెడ్డిని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి , జి.మహేశ్వర్‌రెడ్డి, కాటం రమేష్‌లు కలిసి సంయుక్తంగా ఈ మూవీని నిర్మిస్తున్నారని తెలిపారు.. మార్చి 22న ఈచిత్రం రాబోతోందని తెలిపారు.. చిత్రా శుక్లా ప్రధాన పాత్రోలో నటిస్తున్నారని తెలిపారు. టీజర్ లాంచ్‌ను ఘనంగా నిర్వహించారు.. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, ఆ నలుగురు సినిమాలో విశ్వకార్తికేయ నటించాడని అన్నారు. కొత్త పాయింట్‌తో ఈచిత్రం రాబోతోందని అర్థమవు తోందని తెలిపారు.. కష్టపడి పనిచేస్తూ ఉంటే ఎపుడూ అవకాశాలు వస్తూనే ఉంటాయ న్నారు. మార్చి 22న ఈచిత్రం విడుదల కానుందని , అందరూ సక్సెస్ చేస్తారని కోరుకుంటున్నానని




అన్నారు. కార్య క్రమంలో నిర్మాత కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి, దర్శకుడు నీలకంఠరెడ్డి, దర్శకుడు త్రినాధరావు నక్కిన, దర్శకుడు రమాకాంత్‌రెడ్డి, విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్, నిర్మాత శ్రీనివాసరావు, నిర్మా కెవిల్ దామోదర ప్రసాద్ తదితరులు

## వైభవంగా ఎస్ 99 ప్రీరిలీజ్ వేడుక

టెంపుల్ మీడియా-ఫైర్‌బాల ప్రొ సంయుక్త నిర్మాణంలో సి.జగన్‌మోహన్ ప్రధాన పాత్రలో నటిస్తూ, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వహించిన చిత్రం ఎస్ 99. ఈచిత్రానికి యతీష్ నందిని నిర్మాతలు ఈచిత్రం టైటిల్‌ను ప్రసాద్ ల్యాబ్స్ అధినేత రమేష్ ప్రసాద్, ఫస్ట్ టీజర్‌ను కె.రాఘవేంద్రరావు, రెండో టీజర్‌ను ప్రముఖ నటుడు మురళీమోహన్, మూడో టీజర్‌ను డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు .మార్చి1న ఈచిత్రం విడుదలైంది.. ఈసందర్భంగా దర్శకుడు జగన్



మోహన్ మాట్లాడారు.. రెగ్యులర్ సినిమాలు చూస్తున్నప్రేక్షకులకు కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇవ్వాలనే ఉద్దేశ్యతోనే ఈ కథను ఎంచుకున్నామని తెలిపారు. మా డైరెక్షన్ టీం సజెషన్‌తోనే చేయాల్సి వచినచందన్నారు. ఇదొక విజువల్ అండ్ సౌండ్ బెస్ట్ కాన్సెప్ట్ మూవీ అన్నారు. నిర్మాత యతీష్ మాట్లాడుతూ, వరుసగా సినిమాల నిర్మానం చేయాలనే ఉద్దేశనయంతో ఈ ఫీల్డ్‌లోకి వచ్చినట్టు తెలిపారు. టీం స్పిరిట్‌తో చేయాలని ఈ విషయంలో మాకు మంచి టీం దొరికిందన్నారు. కార్యక్రమంలో దయానంద్‌రెడ్డి, నటి శ్వేత వర్మ మాట్లాడారు.

# సందేశ్‌ఖాలీ ఘటనలపై
# ఇండియా కూటమి మాట్లాడదేం?

## ఇక్కడ నిందితుడికి మద్దతిస్తున్న తృణమూల్ కాంగ్రెస్

### వికసిత్‌భారత్‌లో జార్ఖండ్ అభివృద్ధికి కట్టుబడిన ఎన్డీయే

### రెండు రాష్ట్రాల ప్రచారంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, మార్చి 1:** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్‌కు సమయం దగ్గరపడుతున్నకొద్దీ అధికార బిజెపి తన ప్రచారాన్ని ముమ్మరంచేసింది. మూడోసారి కూడా ఎన్డీయే ప్రభుత్వం పాలనపగ్గాలుచేపట్టే ధీమాతో ఉన్న ఎన్డీయే కూటమి నాయకులకు ప్రధాని మోడీ మరింతభరోసా ఇస్తున్నారు. అభివృద్ధిపనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతోపాటు విపక్షాలపై విరుచుకుపడుతున్నారు. రోజురోజుకూ కొత్తకొత్త విమర్శలతో ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే ప్రసంగాలతో ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. శుక్రవారం పశ్చిమ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని సందేశ్ కాలీ ఘటనను ప్రస్తావిస్తూ మమతా బెనర్జీపై ధ్వజమెత్తారు. సందేశ్‌ఖాలీ మహిళల ఆందోళనను నిర్లక్ష్యంచేసిన తృణమూల్ కాంగ్రెస్‌పై యావత్‌దేశం ఆగ్రహంగా ఉందనిప్రధానిమోడీ అన్నారు. ఈ కేసునుంచి నిందితుడిని కాపాడేందుకు ఆపార్టీ విశ్వప్రయత్నాలు చేసిందని దుయ్యబట్టారు. ఈప్రాంత సోదరీమణులపై టిఎంసినేత పాల్పడిన అఘాయిత్యాలను చూసి యావత్‌దేశం ఆగ్రహించింది. ఈ ఘటన సిగ్గుచేటు. ఇలాంటి దారుణాలను చూసి సంఘసంస్కర్త రాజారామ్మోహన్‌రాయ్ ఆత్మఘోషించి ఉంటుందని ఈకేసులోప్రధాన నిందితుడిగా ఉన్న ఆ నేత షేక్‌షాజహాన్ అన్ని హద్దులు దాటాడని అయినా రెండునెలలపాటు అరెస్టుచేయలేదని అన్నాడు. ఆతడిని కేసునుంచి కాపాడేందుకు తృణమూల్ తీవ్రంగా ప్రయత్నించిందని మోడీ దుయ్యబట్టారు. విపక్షాల ఇండియా కూటమిపైనా ప్రధాని విమర్శలు గుప్పించారు. సందేశ్‌ఖాలీ దారుణాలపై ప్రతిపక్షాల కూటమి మౌనంగా ఉండటం సిగ్గుచేటని అవినీతిపరులకు అండగా ఉండటం బుజ్జగింపు రాజకీయాలే వారికి ప్రథమ ప్రాధాన్యం అని ధ్వజమెత్తారు. బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు సంస్థలు పనిచేయకుండా టిఎంసి ప్రభుత్వం అడ్డుకుంటున్నదని ప్రధాని మండిపడ్డారు. వారి రాజకీయాలకారణంగా పేదప్రజల అవస్థలు పడుతున్నారని అన్నారు. అవినీతినేతలకు వ్యతిరేకంగా తాను పోరాడుతున్నందు వల్లనే టిఎంసి తనపై ఆగ్రహంగా ఉందన్నారు. ఆధికారం నుంచి వారికి వీడ్కోలు పలికేందుకు కౌంట్‌డౌన్ మొదలయిందని వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తృణమూల్ ఓటమి ఖాయమని ప్రధాని అన్నారు. సందేశ్‌కాలీ ఘటనలపై ఇండియా కూటమి ఎందుకు స్పందించడంలేదని ఆయన ప్రశ్నించారు. ఇండియా కూటమి మహిళలపై దాడులపరంగా మౌనం ఎందుకు వహించిందని ఆయన మండిపడ్డారు. బెంగాల్‌లో టిఎంసి మాత, భూమి, ప్రజలు నినాదాన్నే జపిస్తోందని, అలాంటి సందేశ్‌ఖాలీ మహిళల విషయంలో ఏంచేసిందని మోడీ పేర్కొన్నారు.

అదేవిధంగా జార్ఖండ్‌పర్యటనలో మోడీ సుమారు 37 వేలకోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని ప్రధాని నరేంద్రమోడీ చెపుతూ భారత ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఆర్థికవ్యవస్థల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. గత క్వార్టర్‌లో భారత్ ఏకంగా 8.4 శాతం వృద్ధినిసాధించిందని తాజా గణాంకాలను ప్రధాని ప్రస్తావించారు. జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో ప్రధాని మాట్లాడుతూ వికసిత్‌భారత్ లక్ష్యాల దిశగా వేగవంతమైన వృద్ధిని సాధిస్తూ భారత్ దూసుకువెళుతోందన్నారు. గత పదేళ్లుగా జార్ఖండ్ అభివృద్ధికి కృషిచేస్తున్నామని, గిరిజనులు, పేదలు యువత మహిళల సాధికారత కోసం పనిచేస్తున్నామని వివరించారు. 2047 నాటికి భారత్‌ను వికసిత్‌భారత్‌గా మలిచేందుకు కృషిచేస్తున్నామన్నారు. వికసిత్‌భారత్‌లో జార్ఖండ్‌ను అభివృద్ధిచెందిన రాష్ట్రంగా తయారుచేయడం కూడా కీలకభాగమేనన్నారు. జార్ఖండ్ పురోభివృద్ధికి తాము అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు.

# శరద్‌పవార్ విందురాజకీయం!

## షిండే, ఫడ్నవిస్, అజిత్‌ను లంచ్‌కు ఆహ్వానం



**ముంబయి, మార్చి 1:** మహారాష్ట్ర రాజకీయాల్లో మరోసారి కీలక పరిణామం చోటుచేసుకుంది. రాజకీయ కురువృద్ధుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడు, కేంద్ర మాజీ మంత్రి శరద్‌పవార్ వేసే రాజకీయ అడుగులు ముందస్తుగా అంచనావేయడం చాలా కష్టం. ఈ క్రమంలోనే తన రాజకీయ ప్రత్యర్థులకు శరద్ పవార్ లంచ్‌కు ఆహ్వానించడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండే, బిజెపి నేత, డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్, తన సోదరుడి కుమారుడు మరో డిప్యూటీ సిఎం, ఇటీవల ఎన్సీపిని చీల్చిన అజిత్‌పవార్‌లను భోజనానికి పిలవడం మహారాష్ట్రరాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది. ఇటీవల ఎన్సీపి పార్టీ చీలిపోవడం, లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ శరద్‌పవార్ వేసిన ఈ పాచిక దేనికి సంకేతం అనేది తలలు పండిన రాజకీయ విశ్లేషకులకు సైతం అంతు చిక్కడం లేదు. ఇండియా కూటమిలో ఉన్న శరద్ పవార్, ఎన్డీఏ కూటమికి చెందిన షిండే, దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్‌పవార్‌లను లంచ్‌కు పిలవడం ప్రస్తుతం ప్రాధాన్యం సంతరించుకుంది. మార్చి 2నపుణె జిల్లాలోని బారామతిలోని తన నివాసంలో జరిగే భోజన కార్యక్రమానికి రావాలని శరద్‌పవార్ ముగ్గురికి ఆహ్వానం పంపారు.

# బంగ్లాదేశ్‌లో ఘోర అగ్నిప్రమాదం..

## 44 మంది సజీవదహనం, 40మందికిపైగా గాయాలు




**ఢాకా, మార్చి 1:** బంగ్లాదేశ్‌లో గురువారం అర్ధరాత్రి ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. రాజధాని ఢాకాలోని ఓ మాల్‌లో జరిగిన ఈ అగ్నిప్రమాదంలో కనీసం 44 మంది మృదిచెందారు. మరో 40 మందికి పైగా గాయపడ్డారు. ప్రమాదం నుంచి మరో 75 మందిని అగ్నిమాపక సిబ్బంది రక్షించారు. గ్యాస్ సిలిండర్ పేలడం వల్లనే మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ ఆరోగ్య మంత్రి సమంతా లాల్ సేన్ మాట్లాడుతూ, గురువారం అర్ధరాత్రి ఢాకా నగరంలోని ఏడు అంతస్తుల భవనంలో మంటలు చెలరేగినట్లు తెలిపారు. మాల్ నుంచి శుక్రవారం తెల్లవారుజామున మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. కనీసం 43 మంది ప్రాణాలు కోల్పోగా, చికిత్స పొందుతున్న మరో 22 మంది పరిస్థితి విషమంగా ఉందని పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువగా ఉన్నట్లు సేన్ వివరించారు. ఘటనాస్థలిలోనే 33 మంది చనిపోయారని, షేక్ హసినా ప్లాస్టిక్ సర్జరీ నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో చికిత్స పొందుతూ మరో పది మంది చనిపోయారన్నారు. ఢాకా నడిబొడ్డున రద్దీగా ఉండే ప్రముఖ మాల్‌లోని మొదటి అంతస్తు రెస్టారెంట్‌లో తొలుత మంటలు చెలరేగినట్లు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఇవి పై అంతస్తులకు వ్యాపించడంతో డజన్ల కొద్దీ జనాలు చిక్కుకున్నారని చెప్పారు. ప్రమాదానికి సంబంధించిన విడియో బంగ్లాదేశ్ ఫైర్ సర్వీస్ అండ్ సివిల్ డిఫెన్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఎగసిపడుతోన్న మంటల నుంచి తప్పించుకోవడానికి జనం భయంతో కేకలు వేస్తూ పరుగులు పెడుతుండడం కనిపిస్తోంది. అయితే ఘటనకు కారణం ఏంటో తక్షణమే తెలియరాలేదు. గ్యాస్ సిలిండర్ పేలుడు వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని అనుమానిస్తున్నారు. మాల్‌లో పనిచేసే మహమ్మద్ అల్తాప్ అనే ఉద్యోగి, వంటగదిలోని కిటికీ నుంచి దూకి ప్రాణాలు కోల్పోయాడు. కానీ తన సహచరులు ఇద్దరు మంటల్లో కాలిబూడిదయ్యారని ఆవేదన వ్యక్తం చేశాడు. డజన్ల కొద్దీ అగ్నిమాపక యాంత్రాలతో మంటలను అదుపు చేయడానికి తీవ్రంగా శ్రమించారు. అగ్నిమాపక సిబ్బంది రక్షించిన 75 మందిలో 42 మంది ప్రస్తుతం స్పృహలో లేరని అధికారులు పేర్కొన్నారు.

# ఇకపై ఎయిర్‌పోర్టుల్లో కొత్త నిబంధనలు



**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత విమానాశ్రయాల్లో పనిచేస్తున్న వారికి డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) కొత్త నిబంధనలు విధించింది. జూన్ 1 నుంచి ఎయిర్‌పోర్టు సిబ్బందిలో కనీసం 25శాతం మంది ర్యాండమ్‌గా రోజూ ఆల్కహాల్ పరీక్షలు చేయించు కోవాల్సి ఉంటుందని డిజిసిఎ పేర్కొంది. ప్రస్తుతం ప్రతిరోజూ 10 శాతం మంది సిబ్బందికి పరీక్షలు చేస్తున్నారు. డిజిసిఎ ప్రకారం, ఏవియేషన్ సిబ్బందిలోని ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీర్లు, ఇతర సాంకేతికంగా శిక్షణ పొందిన ఉద్యో గులు, ఇంధనం, క్యాటరింగ్ వాహనాలను నడిపే డ్రైవర్లు, పరికరాల ఆపరేటర్లు, ఏరోబ్రిడ్జ్ ఆపరేటర్లు, మార్షలర్లు, ఆప్రాన్ నియంత్రణ, గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవల సిబ్బంది అలాగే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ సిబ్బంది ఈ ఆల్కహాల్ పరీక్ష చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ పరీక్షల్లో మొదటిసారి ఆల్కహాలు తీసుకున్నట్లు నిర్ధారణ అయితే వారిని విధుల కు దూరంగా ఉంచడంతో పాటు వారి లైసెన్స్‌ను మూడు నెలల పాటు సస్పెండ్ చేస్తారు. ఆల్కహాలు పరీక్ష లో పాల్గొనడానికి నిరాకరించినా లేదా విమానాశ్రయం ప్రాంగణం నుంచి బయటకు వెళ్లడం ద్వారా తప్పించుకోవడానికి ప్రయ త్నించినా ఇదే శిక్షను అమలు చేస్తారు. నిబంధనలను రెండవసారి ఉల్లంఘిస్తే, సంబంధిత సిబ్బందికి డిజిసిఎ జారీ చేసిన లైసెన్స్ ఒక సంవత్సరం పాటు సస్పెండ్ అవుతుందని నిబంధనలు పేర్కొన్నాయి. ఇక పైలట్‌లు, క్యాబిన్ సిబ్బందికి ప్రీ-ఫ్లైట్ ఆల్కహాల్ పరీక్షలు డిజిసిఎ నియమాల మరొక సెట్ ప్రకారం సంబంధిత విమాన యాన సంస్థలు నిర్వహిస్తాయి.

# యుపిలో మరో ప్రశ్నపత్రం లీక్..ప్రియాంక గాంధీ ఫైర్



**న్యూఢిల్లీ, మార్చి 1:** ఉత్తరప్రదేశ్‌లో పరీక్షల పేపర్ లీకేజీ ఘటనలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. ఇటీవల పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై తీవ్ర దుమారం రేగగా ఆ పరీక్షల్ని యుపి సర్కార్ రద్దు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఉత్తరప్రదేశ్ 12వ తరగతి బోర్డుకు సంబంధించిన గణితం, బయాలజీ ప్రశ్నపత్రాలు పరీక్ష మొదలైన గంట తర్వాత వాట్సప్ గ్రూపుల్లో షేర్ చేసినట్లు వచ్చిన వార్తలు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన రేపుతున్నాయి. ఈ ఘటన వెలుగులోకి రావడంతో కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ తీవ్రస్థాయిలో స్పందించారు. మరోసారి పేపర్ లీకైంది ఎందుకని? బిజెపి పాలనలో ఉద్యోగ పరీక్షల నుంచి బోర్డు పరీక్షల వరకు దాదాపు ప్రతి పేపరు లీక్ అవుతోంది అని ఎక్స్ వేదికగా ప్రియాంక దుయ్యబట్టారు. పిల్లలు తమ భవిష్యత్తును నిర్మించుకొనే క్రమంలో ఎదుర్కొనే మొదటి ఛాలెంజ్ ఈ బోర్డు పరీక్షలేనన్న ప్రియాంక ఇక్కడే వారికి ఇంత ద్రోహం జరిగితే ఇక వాళ్లేం చేస్తారు? అని ఆవేదన వ్యక్తంచేశారు. చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న పరీక్షల మాఫియా ప్రభుత్వంలో ఉన్న కొందరు అవినీతిపరుల్ని బిజెపి కాపాడుతోందని దుయ్యమట్టారు. పిల్లలు మంచి చదువులు చదవడం ద్వారా వారి భవిష్యత్తు బాగుపడటం బిజెపి ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ఇదిలా ఉండగా పేపర్ లీకేజీ ఘటనపై సంబంధిత అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫతేపూర్ సిక్రీలో కేసు నమోదైంది. ఈ ఘటనపై ఫతేపూర్ సిక్రీ రాజహౌలీలోని అతర్‌సింగ్ ఇంటర్ కాలేజీ ప్రిన్సిపాల్, అదే సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న ఆయన కుమారుడితో పాటు పలువురి పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఆల్ ప్రిన్సిపల్స్ ఆగ్రా అనే వాట్సప్ గ్రూప్‌లో ఈ ప్రశ్న పత్రాలను ప్రిన్సిపాల్ కుమారుడే పోస్ట్ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.




# లోక్‌సభ ఎన్నికల్లో శివరాజ్‌సింగ్‌చౌహాన్

## విదిశ నుంచి బరిలోకి

**భోపాల్, మార్చి 1:** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను విదిశ నుంచి రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దించేందుకు బిజెపి కసరత్తు చేస్తోంది. ఇక మధ్యప్రదేశ్ నుంచి పార్టీ ప్రముఖ నేతలు జ్యోతిరాదిత్య సింధియా, విడి శర్మలను వరుసగా గుణ, ఖజరహో నుంచి పోటీలో నిలిపేందుకు పార్టీ సన్నాహాలు చేపట్టింది. శివరాజ్‌సింగ్ చౌహాన్ 2023 వరకూ 15 యేళ్లపాటు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించారు. 2023లో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి పార్టీని అధికారంలోకి తీసుకవచ్చినా సిఎంగా నాలుగోసారి శివరాజ్‌కు బిజెపి అగ్రనాయకత్వం అవకాశం ఇవ్వలేదు. సిఎం స్థానంలో చౌహాన్ స్థానంలో మోహన్‌యాదవ్ వైపు మొగ్గు చూపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన గురువారం రాత్రి జరిగిన బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ భేటీలో 100 మంది లోక్‌సభ అభ్యర్థులతో కూడిన తొలి జాబితాకు ఆమోద ముద్ర వేశారు. ఇక ఈ జాబితా ప్రకారం.. ప్రధాని మోడీ వారణాసి నుంచి కేంద్ర హోంమంత్రి గుజరాత్‌లోని గాంధీనగర్ నుంచి రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ లక్నో నుంచి పోటీ చేయనున్నారు. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో స్వల్ప తేడాతో పార్టీ ఓడిపోయిన స్థానాలకూ ఈ జాబితాలో అభ్యర్థుల పేర్లను వెల్లడించనున్నారు.

# కాంగ్రెస్ దిగ్గజ నేత అజీజ్ ఖురేషి కన్నుమూత



**భోపాల్,మార్చి 1:** కాంగ్రెస్ సీనియర్ నేత అజీజ్ ఖురేషి శుక్రవారం సుదీర్ఘ అస్వస్థతతో భోపాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన వయస్సు 83 సంవత్సరాలు. ఉత్తరప్రదేశ్, మిజోరాం గవర్నర్‌గా కూడా గతంలో ఆయన పనిచేశారు. ఖురేష్ కన్నుమూసిన వార్త తెలియగానే మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఖరేషి మృతికి కాంగ్రెస్ పార్టీనేతలతో పాటు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు. అజీజ్ ఖురేషి 1941 ఏప్రిల్ 24న భోపాల్‌లో జన్మించారు. 1973లో మధ్యప్రదేశ్ క్యాబినెట్ మంత్రిగా పనిచేశారు. 1984లో మధ్యప్రదేశ్‌లోని సాత్నా లోక్‌సభ నియోజకవర్గం, నుంచి ఎంపీగా గెలుపొందారు. ఉత్తరాఖండ్, మిజోరం, ఉత్తరప్రదేశ్ (అడిషనల్ చార్జ్) గవర్నర్‌గా కూడా ఆయన సేవలందించారు. 2020 జనవరి 24న అప్పటి కమలానాథ్ ప్రభుత్వం ఖరేషిని మధ్యప్రదేశ్ ఉర్దూ అకాడమీకి అధ్యక్షునిగా నియమించింది.

# చట్టసభ సభ్యుల శరీరాల్లో 'చిప్' పెట్టలేం

## పిటిషనర్‌కు సుప్రీం మందలింపు



**న్యూఢిల్లీ, మార్చి 1:** సుపరిపాలనలో భాగంగా ఎంపీలు, ఎమ్మెల్యేలను ఎల్లవేళలా పర్యవేక్షించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చట్టసభ సభ్యులకు గోప్యతా హక్కు కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేసిన సుప్రీం ధర్మాసనం, 24 గంటలూ కదలికలను పర్యవేక్షించేందుకు వారి శరీరంలో 'చిప్'ను పెట్టాలా? అని ప్రశ్నించింది. ఇటువంటి అంశాలతో కోర్ట సమయం వృథా చేసినందుకు రూ.5 లక్షల జరిమానాతో సిద్ధంగా ఉండాలని పిటిషనర్‌ను హెచ్చరించింది. 'మీరు వాదించి, మేం మీతో ఏకీభవించకపోతే మీ నుంచి రూ.5 లక్షలు రికవరీ చేయాల్సి వస్తుంది. ఇది మా అధికారం గురించి కాదు. ఇది ప్రజా సమయం. ముఖ్యమైనవి అనేక అంశాలున్నాయి. మీరు ఏం వాదిస్తున్నారో అర్థమైందా? ఎంపీలు, ఎమ్మెల్యేలను 24 గంటలూ పర్యవేక్షించాలని కోరుతున్నారు. తప్పించుకొనే దోషులకు మాత్రమే ఇలా చేస్తారు. ఇది గోప్యతా హక్కు కిందకు వస్తుంది. ఎన్నికైన పార్లమెంటు సభ్యులందర్నీ డిజిటల్‌గా పర్యవేక్షించేందుకు వారి శరీరాల్లో చిప్ పెట్టలేం' అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఎంపీలు, ఎమ్మెల్యేలను గమనించేలా కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ ఢిల్లీకి చెందిన సురీందర్‌నాథ్ కుంద్రా సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం పరిశీలించింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రజా సేవకులని, కానీ వాళ్లు పాలకుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారని ధర్మాసనం దృష్టికి పిటిషనర్ తీసుకెళ్లారు. జోక్యం చేసుకున్న ధర్మాసనం, అందరు ఎంపీలపై ఉమ్మడి అభియోగం మోపలేరని పేర్కొంది. ఇలాంటి అంశాలతో రావడం కోర్టు సమయాన్ని వృథా చేయడమేనంటూ పిటిషనర్‌ను తీవ్రంగా మందలించింది. పిటిషనర్ అంగీకరించడంతో ఎటువంటి జరిమానా విధించని న్యాయస్థానం సున్నితంగా హెచ్చరిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది.

# శిక్ష నిలుపుదల కుదరదు..

## ఆశారాం పిటిషన్‌ను కొట్టేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, మార్చి 1:** అత్యాచార కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న వివాదాస్పద స్వామీజీ ఆశారాం పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తన ఆరోగ్యం క్షీణిస్తున్న కారణంగా శిక్షను నిలిపివేయాలని కోరుతూ అతడు చేసిన అభ్యర్థనను సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. దీనిపై హైకోర్టుకు వెళ్లాలని సూచించింది. ఆశారాం పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, మహారాష్ట్రలో పోలీసు కస్టడీలో చికిత్స తీసుకునేందుకు అనుమతించాలని అతడి తరపు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ, ఈ విషయంపైనా రాజస్థాన్ హైకోర్టులోనే పిటిషన్ దాఖలు చేయాలని సూచించింది. దీనిపై విచారణ జరపాలని ఉన్నత న్యాయస్థానాన్ని ఆదేశించింది. జోధ్‌పూర్‌లోని ఆశ్రమంలో 16యేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో ఆశారాంను 2013ను పోలీసులు అరెస్టు చేశారు. అప్పటి నుంచి పోలీసు కస్టడీలో ఉండగా, 2018లో పోక్సో కోర్టు అతడికి జీవితఖైదు విధించింది. సూరత్‌లోని ఆశ్రమంలో మరో మహిళపై అత్యాచారానికి పాల్పడిన కేసులోనూ అతడికి యావజ్జీవ శిక్షపడింది. గతంలో ఆశారాం బెయిల్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

# లక్షద్వీప్‌లో భారత్ నౌకాదళ స్థావరం



**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్ సరికొత్త నౌకాదళ స్థావరాన్ని వచ్చే వారం ప్రారంభించనుంది. దీనికి 'ఐఎన్ఎస్ జటాయు'గా పేరు పెట్టారు. దీంతో హిందూ మహా సముద్రంపై నిఘా మరింత పెంచే అవకాశం లభించనుంది. లక్షద్వీప్‌లోని మినికాయ్ ద్వీపంపై ఏర్పాటు చేసిన ఈ స్థావరంలో తొలుత తక్కువ మంది అధికారులు, సిబ్బంది ఉంటారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో దీనిని అతిపెద్ద నౌకాదళ స్థావరాల్లో ఒకటిగా అభివృద్ధిచేస్తామని పేర్కొన్నాయి. విమాన వాహక నౌకలైన ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై కమాండర్స్ కాన్ఫరెన్స్ ప్లాన్ జరగనుంది. ఈ రెండు భారీ నౌకలు కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొననుండడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగానే జటాయును కూడా ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇప్పటికే తూర్పున అండమాన్-నికోబార్ ద్వీపాల్లో ఉన్న ఐఎన్ఎస్ బాజ్ స్థావరం మాదిరిగా పశ్చిమాన జటాయు సేవలు అందించనుంది. ఐఎన్ఎస్ జటాయు మాల్దీవుల్లోని ద్వీపాలకు దాదాపు 50 మైళ్ల దూరంలో ఉంటుంది. హిందూ మహా సముద్రంలో సైనిక, వాణిజ్య నౌకల కదలికలను పరిశీలించడానికి భారత్‌కు అవకాశం లభిస్తుంది. మరోవైపు ఎంహెచ్-60 హెలికాప్టర్లను కూడా వచ్చేవారం దళంలోకి చేర్చుకోనున్నారు. గోవాలో నిర్మించిన నౌకాదళ కళాశాలను కూడా ఈ సందర్భంగా ప్రారంభించే అవకాశం ఉంది. జటాయు స్థావరానికి సమీపంలోనే నౌకాదళం ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యను మోహరించి ఉంచే అవకాశాలున్నాయి. కమాండర్స్ కాన్ఫరెన్స్ సందర్భంగా నేవీకి చెందిన యుద్ధ విమానాలు ఒక ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్‌పై నుంచి టేకాఫ్ అయి మరో దానిపై ల్యాండింగ్ కావడం వంటి హైటెంపో ఆపరేషన్లను నిర్వహించనుంది. జలాంతర్గాములు, మరికొన్ని యుద్ధ నౌకలు కూడా ఈ సందర్భంగా క్యారియర్ గ్రూప్ కార్యకలాపాల్లో పాలుపంచుకోనున్నాయి.

## టుబాకో కంపెనీపై ఆదాయపు పన్ను దాడులు

# ఆ పోష్ కార్ల విలువే రూ. 60 కోట్లు!



**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇన్‌కమ్ టాక్స్ దాడులనగానే.. నగదు లేదంటే నగలు లేకంటే కీలక పత్రాలు బయటపడుతుండటం చూస్తుంటాం. కానీ, ఖరీదైన కార్లు.. అందునా కోట్లు విలువ చేసే పోష్ కార్లు బయటపడడం ఎప్పుడైనా చూశామా?.. తాజాగా ఓ టొబాకో కంపెనీపై జరిగిన ఐటి దాడుల్లో ఇదే వెలుగుచూసింది. అధికారుల దాడుల్లో అత్యంత ఖరీదైన కార్లు పట్టుబడ్డాయి. తమ దాడుల్లో కనిపించిన ఖరీదైన కార్లను చూసిన ఐటి అధికారులు ఆశ్చర్యపోయారు. శుక్రవారం ఐటి అధికారుల బృందం.. కాన్పూర్‌కు చెందిన ఓ టొబాకో కంపెనీపై దాడులు చేసింది. ఢిల్లీలోని ఆ కంపెనీ యజమాని నివాసంలో కూడా సోదాలు జరి పారు. ఈ సోదాల్లో వారికి ఆశ్చర్యపరిచే రీతిలో అత్యంత ఖరీదైన.. రోల్స్ రాయస్ ఫాంటమ్, మెక్‌లారెన్, లంబోర్ఘిని, ఫెరారీ కార్లు పట్టు బడ్డాయి. వాటి విలువ సుమారు రూ. 60 కోట్లు ఉండనుందని ఐటి అధికారులు అంచనా వేస్తున్నారు. ఆదాయపు పన్ను బృం దం అనేక ముఖ్యమైన డాక్యు మెంట్లు, ల్యాప్‌టాప్‌లతోపాటు కంపెనీ యజమాని ఆస్తుల పత్రాలను స్వాధీనం చేసుకుంది. నోట్ల కట్టలతో ఉన్న పలు బ్యాగులతో సుమారు రూ. 4.5 కోట్ల నగదును ఐటి అధికారులు జప్తు చేశారు.

కాన్పూర్‌కు చెందిన బన్సిధర్ టొబాకో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో ఐటి అధికారులు గురువారం సాయంత్రం నుంచే సోదాలు చేస్తున్నారు. ఈ కంపెనీతో సంబంధాలు ఉన్న ఐదు రాష్ట్రాలకు చెందిన వ్యక్తులపై ఏకకాలంలో 15 నుంచి 20 మంది ఐటి అధికారుల బృందాలు సోదాలు నిర్వహించాయి. పలు పరిశ్రమలకు పొగాకు సంబంధిత సరుకు ఎగుమతి చేసే ఈ కంపెనీ.. భారీ ఎత్తున టాక్స్‌లు, జీఎస్టీ ఎగవేతకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. కంపెనీ యజమాని అయిన పారిశ్రామికవేత్త కెకె మిశ్రా (అలియాస్ మున్నా మిశ్రా)కు సంబంధించిన ప్రాపర్టీ వివరాలు.. పలువురితో చేసిన ఆర్థిక లావాదేవీలపై ఐటి అధికారులు విచారణ చేస్తున్నారు.

బన్సిధర్ టుబాకో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.. తమకు యేడాదికి రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్ల టర్నోవర్ మాత్రమే వస్తుందని చెబుతోంది. కానీ, ఆ కంపెనీ అసలు టర్నోవర్ రూ. 100 కోట్ల నుంచి 150 కోట్ల వరకు ఉంటుందని ఐటి భావిస్తోంది. ఐటి అధికారుల దాడుల్లో లభ్యమైన పలు ఖరీదైన కార్లతో పోజులు ఇచ్చిన కెకె మిశ్రా కుమారుడు శివంమిశ్రా ఫొటోలు వెలుగులోకి వచ్చాయి. శివంమిశ్రా బాలీవుడ్ హీరో హృతిక్‌రోషన్ సినిమాలోని 'కహో నా ప్యార్ హై' అనే పాటలోని ఉన్న వేషధారణతో ఉండటం గమనార్హం. ఈ ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. శుక్రవారం కూడా ఐటి దాడులు కొనసాగుతున్నాయి.

# గాజా ఘటనపై ప్రపంచ దేశాల ఆగ్రహం!

**జెరూసలేం, మార్చి 1:** గాజా నగరంలో మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ దాడిచేయడాన్ని ప్రపంచ దేశాలు తప్పుబట్టాయి. ఈ దాడి కారణంగా ఒక్కసారిగా ప్రజలు ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీయడంతో జరిగిన తొక్కిసలాటలోనూ కొందరు చనిపోయారు. చాలా అంశాల్లో ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఉన్న దేశాలు కూడా ఈ ఘటనపై ఆగ్రహం, అసంతృప్తి వ్యక్తం చేశాయి. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దీనిపై స్పందించారు. ఇలాంటి ఘటనలు కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలను మరింత జఠిలం చేస్తాయన్నారు. అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ మాట్లాడుతూ దీనిపై అదనపు సమాచారం పంపించాలని తాము కోరినట్లు వెల్లడించారు. ఈ ఘటనకు బాధ్యులు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ 'ఆహారం కోసం వచ్చిన ప్రజలపై కాల్పులు జరపడాన్ని ఏ మాత్రం సమర్థించుకోలేరు' అని అన్నారు. పెద్ద ఎత్తున పాలస్తీనా వాసులు ఆహార కొరత, అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. అంతర్జాతీయ చట్టాలకు ఇజ్రాయెల్ కట్టుబడి ఉండడంతో పాటు సాయం ట్రక్కులను వెళ్లనీయాలన్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానియేల్ మేక్రాన్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, పౌరులను ఇజ్రాయెల్ సైన్యం లక్ష్యంగా చేసుకుందని మండిపడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. టెల్‌అవీవ్ చర్య ఏ మాత్రం ఆమో దయోగ్యం కాదని ఐక్య రాజ్య సమితి సమాఖ్య పేర్కొంది. ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియే గుటెర్రస్ ఇజ్రాయెల్ చర్యను ఖండించారు. గాజా వాసులకు తక్షణమే సాయం అందించాలని ఆయన ప్రతినిధి తెలిపారు. అక్కడ దాదాపు వారం రోజుల నుంచి తమ సిబ్బంది పనిచేయలేకపోతున్నారన్నారు. తుర్కియే ప్రభుత్వం స్పందిస్తూ, మానవత్వంపై పాల్పడ్డ నేరంగా దీనిని అభివర్ణించింది. 'ఇజ్రాయెల్ ఉద్దేశపూ ర్వకంగానే అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకొంది' అని ఆ దేశ విదేశాంగశాఖ పేర్కొంది. టెల్‌అవీవ్‌తో ఉన్న ఆయుధ కొనుగోలు ఒప్పందాలను సస్పెండ్ చేస్తున్నట్లు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ప్రకటించారు. గాజాలో చర్యలను నరమేధంగా అభివర్ణించారు. 'ఆహారం అడిగిన 100 మందిని మీరు చంపారు నెతన్యాహు'అని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

# మార్పులు, చేర్పులతో చివరిటెస్ట్‌కు భారత్




**ధర్మశాల:** ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టుసిరీస్‌ను ఇప్పటికే గెలుచుకున్న భారత్ ధర్మశాల వేదికగా జరిగే చివరి టి20 టెస్ట్‌మ్యాచ్‌కోసం జట్టులో మార్పులుచేసింది. నాలుగో టెస్టులో ఆడకుండా విశ్రాంతి తీసుకున్న పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా తిరిగి జట్టులోకి వచ్చాడు. పూర్తి ఫిట్‌నెస్‌ను సాధించకపోవడంతో తొలిటెస్టు తర్వాత జట్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్ చివరి టెస్టుకు సైతం దూరం కానున్నాడు. ఈ విషయాలను బిసిసిఐ అధికారికంగా ప్రకటించింది. ఇంగ్లండ్‌తో జరిగిన తొలిమూడు టెస్టుల్లో 13.64 సగటుతో 17 వికెట్లు తీసిన బుమ్రా అద్భుత ప్రదర్శనచేసాడు. రాంచీ టెస్టులో బుమ్రాకు విశ్రాంతినిచ్చిన యాజమాన్యం బెంగాల్‌పేసర్ ఆకాశ్‌దీప్‌ను తుదిజట్టులోకి తీసుకుంది. తొడకండరాల గాయంతో బాధపడుతున్న రాహుల్ పూర్తిఫిట్‌నెస్ సాధించకపోవడంతో ధర్మశాల టెస్టునుంచి అధికారికంగా వైదొలిగాడు. నిపుణుల అభిప్రాయం తెలుసుకోవడంకోసం రాహుల్‌ను బిసిసిఐ లండన్‌పంపించింది. గతంలోకూడా ఇదే సమస్యతో బాధపడిన రాహుల్ గత ఏడాదే సర్జరీచేయించుకున్నాడు. సర్జరీ జరిగినప్పటికీ తొడభాగంలో ఇప్పటికీ కొంత స్టిఫ్‌నెస్ ఉందని తెలుస్తోంది. రాహుల్ జట్టులో కీలక ఆటగాడు కావడంతో ఆతడి విషయంలో రిస్క్ తీసుకోవద్దని బిసిసిఐ భావిస్తోంది. మార్చి2న ముంబయి తమిళనాడు జట్లమధ్య ప్రారంభం అయ్యే రంజీట్రోఫీ సెమీఫైనల్‌లో ఆడేందుకు వీలుగా వాషింగ్టన్ సుందర్‌ను భారతజట్టునుంచి విడుదలచేసారు. మ్యాచ్‌ముగిసిన తర్వాత సుందర్ తిరిగి భారత జట్టులోచేరతాడు.

రాహుల్‌స్థానంలో గతమూడు మ్యాచ్‌ల్లో రజత్ పటిదార్ ఆడాడు. తొలి ఇన్నింగ్స్ మినహా ఇతరత్రా తీవ్రనిరాశపరిచాడు. ఇక ఆతని స్థానంలో దేవదత్ పడిక్కల్, ఆకాశ్‌దీప్ స్థానంలో బుమ్రాలు బరిలోకి దిగుతున్నారు. ఈ రెండు మార్పులు మినహా జట్టులో ఇతర ఆటగాళ్లను యధాతథంగా ఆడించే అవకాశం కనిపిస్తోంది. కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రా, యశస్విజైస్వాల్, శుభ్‌మన్‌గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్‌జురేల్, కెఎస్ భరత్, దేవ్‌దత్‌పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్ సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్ దీప్‌లుంటారు.



## మహిళలకూ రెడ్‌బాల్ టోర్నీలు!

**న్యూఢిల్లీ:** దేశవాళీ క్రికెట్‌పై ఫోకస్‌పెంచిన బిసిసిఐ మరో కీలకనిర్ణయం ప్రకటించింది. మహిళలకు కూడా రెడ్‌బాల్ క్రికెట్ టోర్నీలునిర్వహించాలని భావిస్తోంది.యపూణె వేదికగా మార్చి 28 నుంచి ఏప్రిల్ 11వరకూ సీనియర్ మహిళల ఇంటర్‌జోనల్‌టోర్నమెంట్‌ప్రారంభం కానుంది. ఒక్కోమ్యాచ్ మూడు రోజులపాటు జరుగుతుంది. చివరిసారిగా 2018లో రెండురోజుల మ్యాచ్‌ను బిసిసిఐ నిర్వహిం చింది. టీమిండియా ఆస్ట్రేలియా ఇంగ్లండ్‌జట్లతో ఏకైక టెస్టుమ్యాచ్ ఆడింది. అంతకుముందు 201లోనూ ఆదేశాల పర్యటనకు వెళ్లినపుడు సుదీర్ఘఫార్మాట్‌లో తలపడింది. రాబోయే కాలంలోనూ మరిన్న టెస్టులు నిర్వహించాలని బిసిసిఐ భావిస్తోంది. అందువల్లనే డొమిస్టిక్‌క్రికెట్‌లో ప్రాక్టీస్‌కోసం రెడ్‌బాల్ మ్యాచ్‌లు నిర్వహిస్తోంది. ప్రస్తుతం మహిళా క్రికెటర్లు డబ్ల్యుపిఎల్‌లో బిజీగా ఉన్నారు.చ మార్చి 17తో ఈటోర్నీ ముగుస్తుంది.మరో పది రోజులతర్వాత ఇంటర్‌జోనల్‌టోర్నమెంట్ ప్రారంభం అవుతుంది. ఈ టోర్నీకిమహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈస్ట్‌జోఎన్ వర్సెస్ నార్త్‌జోన్, వెస్ట్‌జోన్ వెర్సెస్ సెంట్రల్‌జోన్‌లమధ్య లీగ్ స్టేజ్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. మొత్తం 14 రోజులపాటు నిర్వహించే ఈ టోర్నీలో నార్త్‌జోన్, సౌత్‌జోన్‌లు నేరుగా సెమీస్‌లోనే ఆడతాయి. లీగ్‌స్టేజ్‌లో గెలిచిన రెండు జట్లతో అవి సెమీఫైనల్‌లో తలపడతాయి. సెమీస్ మ్యాచ్‌లు ఏప్రిల్3న జరుగుతాయి. ఏప్రిల్ 9న ఫైనల్ జరుగుతుంది.

## కోహ్లి, గవాస్కర్ రికార్డులపై
## కన్నేసిన జైస్వాల్




**ధర్మశాల:** భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య మార్చి ఏడునుంచి జరిగే ఐదు టెస్టులో యశస్విజైస్వాల్ కొత్తరికార్డులపై కన్నేశాడు. భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన ఆటగాడు యశస్విజైస్వాలే. నాలుగు టెస్టుల్లో 655 పరుగులుచేసాడు. అందులో రెండు డబుల్‌సెంచరీలున్నాయి. ధర్మశాల టెస్టులో మరో 45 పరుగులుచేస్తే ఆతడు అరుదైన రికార్డుసాధిస్తాడు. భారత్ ఇంగ్లండ్ జట్లమధ్య టెస్టుసిరీస్‌లో 700 పరుగులుచేసిన తొలి బ్యాటర్‌గా నిలవనున్నాడు. ఒక టెస్టుసిరీస్‌లో అత్యధిక పరుగులుచేసిన భారత బ్యాటర్ల జాబితాలో జైస్వాల్ ఐదోస్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తొలిస్థానంలో ఉన్నాడు. 1970 వెస్టిండీస్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో 774 పరుగులుచేసాడు. మళ్లీ 1978లో అదేజట్టుపై గవాస్కర్ 732 పరుగులుచేసాడు. టీమిండియా స్టార్‌బ్యాటర్ కోహ్లికూడా 2014లో ఇంగ్లండ్‌పై 692 పరుగులుచేసాడు. 2016లో ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌లో 655 పరుగులుచేసాడు. ఇంగ్లండ్‌తో నాలుగు టెస్టుల్లో 655 పరుగులుచేసిన జైస్వాల్ మరో 119 పరుగులుచేస్తే సునీల్ గవాస్కర్ రికార్డునుబ్రేక్‌చేయనున్నాడు. ఇప్పటివరకూ ఎనిమిది టెస్టు మ్యాచ్‌లు ఆడిన జైస్వాల్ 971 పరుగులుచేసాడు. ఐదో టెస్టులో మరో 29 పరుగులుచేస్తే టెస్టుల్లో వెయ్యిపరుగులుపూర్తి చేసిన భారత బ్యాటర్‌గా రికార్డుసాధిస్తాడు. ఈరికార్డుప్రస్తుతం ఛతేశ్వర్‌పుజారా 11 టెస్టుల్లో సాధించాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈ జాబితాలో డాన్‌బ్రాడ్‌మన్ తొలిస్థానంలో ఉన్నాడు. ఆతడు ఏడు టెస్టుల్లోనే వెయ్యిపరుగులుపూర్తి చేసాడు. బ్రాడ్‌మన్ తర్వాత హర్బర్ట్ సట్‌క్లిఫే, ఎవర్టన్ వీక్స్, జార్జి హెడ్లీలు తొమ్మిది టెస్టుల్లో ఈఫీట్‌సాధించారు.



## ఎయిర్‌పోర్టు సెక్యూరిటీతో
## గిల్ ముచ్చట్లు!

**రాంచి:** జార్ఖండ్‌లోని రాంచి మైదానంలో ఓపిగ్గా బ్యాటింగ్‌చేసి భారత్‌కు విజయం తెచ్చిన శుభ్‌మన్‌గిల్‌పై ఫ్యాన్స్ ప్రశంసలు గుప్పిస్తున్నారు. ఆటతోనే కాకుండామైదానం బయట కూడా గిల్ తన ప్రవర్తనతో అందరినీ ఆకర్షిస్తున్నాడు. రాంచీ టెస్టుముగిసాక భారత క్రికెటర్లు అక్కడినుంచి బిర్సా ముండా ఎయిర్ పోర్టుకు వచ్చారు. ఈ క్రమంలో శుభ్‌మన్‌గిల్ ఎయిర్‌పోర్టులోని ఒక సెక్యూరిటీ గార్డు గుర్తించి పలకరించాడు. గిల్ ఆయనతో చాలాసేపు ఆప్యాయంగా మాట్లాడాడు. స్టార్‌క్రికెటర్ ఒక సెక్యూరిటీ గార్డ్‌తో ఇంతచనువుగా మాట్లాడడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆసెక్యూరిటీ గార్డుపేరు ఫ్రాన్సిస్ జేవియర్ మింజ్. జార్ఖండ్‌లోని గిరిజన తెగ యువ క్రికెటర్ రాబిన్ మింజ్ తండ్రే ఈ జేవియర్‌మింజ్. ఐపిఎల్ 2024కు ముందు జరిగిన మినీ వేలంలో మింజ్‌కొనుగోలుకు ఫ్రాంచైజీలు పోటీపడ్డాయి. 20 లక్షల కనీసధరతో వేలంకు వచ్చిన భారత ధరతో చివరకు 3.6 కోట్లు వెచ్చించి గుజరాత్ టైటాన్ సొంతంచేసుకుంది. తండ్రి జేవియర్‌మింజ్ గతంలో ఆర్మీలో పనిచేసాడు. బిర్సా ముండా ఎయిర్‌పోర్టులో సెక్యూరిటీ విభాగంలోపనిచేస్తున్నారు. తమ జట్టులోని ఆటగాడి తండ్రిని గుర్తించిన గిల్‌ఫ్రాన్సిస్ జేవియర్‌మింజ్‌ను పలకరించాడు.

## తొలిరికార్డు సాధించిన ఐర్లాండ్!




**దుబాయి:** ఐర్లాండ్‌క్రికెట్‌జట్టు కొత్తచరిత్ర లిఖించింది. రెండ్‌బాల్ క్రికెట్‌లో తమ తొలివిజయం నమోదుచేసింది. దుబాయ్‌వేదికగా ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో ఆరు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. దీనితో తమ ఆరేళ్ల నిరీక్షణకు తెరదించింది. 2018లో టెస్టుహోదా పొందిన ఐర్లాండ్ అప్పటినుంచి తొలి గెలుపు కోసం ఆరేళ్లుగా ఎదురుచూస్తోంది. ఇక ఈ మ్యాచ్‌లో 111 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ ఆరు వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఐర్లాండ్ బ్యాటర్లలో కెప్టెన్ ఆండి బల్బిర్నీ 58 పరుగులతో నాటౌట్‌గా నిలిచి తమ జట్టుకు చారిత్రక విజయాన్ని అందించాడు. ఆతడితోపాటు లారెన్ టక్కర్27 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఫ్ఘన్ బౌలర్లలో నవీద్‌జద్రాన్ రెండు వికెట్లు మసూద్ రెహ్మాన్ తలా వికెట్‌సాధించారు. కాగా ఈమ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఐర్లాండ్ బౌలర్ల ధాటికి 155 పరుగులకే కుప్పకూలింది. తర్వాత ఐర్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 263 పరుగులకు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ఐర్లాండ్‌కు 108 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో 218 పరుగులకే ఆలౌట్ అయిన ఆఫ్ఘనిస్థాన్ ఐర్లాండ్‌ముందు 111 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. ఇక ఈ మ్యాచ్‌లో ఎనిమిది వికెట్లతో సత్తాచాటిన ఐరిష్ పేసర్ మార్క్ అడైర్‌కు ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డు వరించింది.

## సెంట్రల్ కాంట్రాక్టు లిస్టులో చాహల్ ఏడీ?

### మాజీ ఓపెనర్ ఆకాశ్‌చోప్రా ఆశ్చర్యం

**ముంబయి:** బిసిసిఐ తాజాగా 2024-25 యేడాదికి గాను వార్షిక ఆటగాళ్లకాంట్రాక్టులను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈలిస్టులో స్టార్ లెగ్‌స్పిన్నర్ యుజువేంద్రచాహల్ పేరు లేదు. ఈక్రమంలోనే మాజీ ఓపెనర్ ఆకాష్‌చోప్రా ఆసక్తికరంగా మాట్లాడాడు. సెంట్రల్ కాంట్రాక్టు నుంచి చాహల్‌ను తప్పించడం తనకు ఆశ్చర్యం కలిగించిందన్నాడు. సెంట్రల్ కాంట్రాక్టు జాబితాలో యూజీ చాహల్‌పేరులేకపోవడంచూసి ఆశ్చర్యపోయా. ఛతేశ్వర్‌పుజారా, అజింక్యా, రహానె, శిఖర్‌ధావన్, దీపక్ హుడాలను తప్పించడంలో ఒక అర్థంఉంది. కానీ చాహల్ కు కాంట్రాక్టు దక్కకపోవడం దురదృష్టకరం అన్నాడు.


# ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, మార్చి 1:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి పాజిటివ్ సంకేతాలు, దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో సానుకూల వాతావరణం సూచీల పరుగుకు కారణమయ్యాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ రెండు సూచీలు సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి. చివరికి సెన్సెక్స్ 1245 పాయింట్లు పెరిగి 73,745.35 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 355.95 పాయింట్లు పెరిగి 22,338.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.90గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్‌అండ్‌టి, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 83.03 వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు ధర 2055.60 వద్ద ట్రేడవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకుమించి రాణించింది. వ్యవసాయరంగం నెమ్మదించినా, తయారీ రంగంలో రెండంకెలవృద్ధి నమోదవడం, గనుల తవ్వకం, నిర్మాణరంగాలు మెరుగైన పనితీరును ప్రదర్శించడంతో మూడో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి 8.4శాతం వృద్ధి చెందింది. మరోవైపు 2023-24 మొత్తం మీద వృద్ధి రేటు 7.3శాతంగా నమోదు కావొచ్చని ఎన్ఎస్ఒ అంచనా వేసింది. ఈగణాంకాలు సూచీల్లో ఉత్సాహం నింపాయి. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలూ దేశీయ సూచీలకు అండగా నిలుస్తున్నాయి. త్వరలో అమెరికాలోవడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ స్పష్టత నిచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. అలాగే ద్రవ్యోల్బణం సైతం దిగొచ్చే సూచనలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రముఖ స్టాక్ ఎక్ఛేంజీలైన బిఎస్ఇ, ఎన్ఎస్ఇ శనివారం ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించనున్నాయి. ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ జరగనుంది. ప్రైమరీ సైట్‌లో ఏదైనా అవరోధం లేదా వైఫల్యం ఎదురైనప్పుడు సన్నద్ధతను తెలుసుకోవడానికిగానూ ఈ సెషన్ నిర్వహించనున్నట్లు రెండు స్టాక్ ఎక్ఛేంజీలు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నాయి. ఉదయం 9.15 గంటలనుంచి 10గంటల వరకు ప్రైమరీ సైట్‌లో, 11.30 గంటల నుంచి 12.30 గంటల మధ్య డిజాస్టర్ రికవరీ సైట్‌లో ఇంట్రాడే ట్రేడింగ్ నిర్వహించనున్నారు. స్పెషల్ సెషన్‌లో అన్ని సెక్యూరిటీ, డెరివేటివ్ ప్రొడక్ట్‌లు అందుబాటులో ఉంటాయని ఎక్ఛేంజీలు తెలిపాయి.



## 10 భారత్ కంపెనీలకు గూగుల్ వార్నింగ్

**న్యూఢిల్లీ, మార్చి 1:** సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్, భారత్‌లోని యాప్ డెవలపర్ల మధ్య కొంతకాలంగా ప్లే స్టోర్ ఛార్జీల వివాదం కొనసాగుతోంది. ఈ క్రమంలోనే గూగుల్ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. కొన్ని కంపెనీలు సర్వీసు ఛార్జీలు చెల్లించకుండా తమ బిల్లింగ్ నిబంధనలను పదే పదే ఉల్లంఘిస్తున్నాయని ఆరోపించింది. అలాంటి వాటిపై విధానపరమైన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే తమ ప్లేస్టోర్ నుంచి వాటిని తొలగిస్తామని హెచ్చరించింది. ఈ మేరకు తమ బ్లాగ్ పోస్ట్‌లో పేర్కొంది. 'భారత్‌లో 2 లక్షలకుపైగా డెవలపర్లు మా 'గూగుల్ ప్లే'ను వినియోగిస్తున్నారు. వీరంతా మా పాలసీలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. 10 కంపెనీలు మాత్రం కొంతకాలంగా గూగుల్ ప్లేలో మేం అందిస్తున్న సర్వీసులకు ఛార్జీలు చెల్లించడం లేదు. ఇందులో ప్రముఖ స్టార్టప్‌లు కూడా ఉన్నాయి. కోర్టు నుంచి మధ్యంతర రక్షణ పొందుతూ ఈ కంపెనీలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నాయి' అని గూగుల్ ఆరోపించింది. 'స్థానిక చట్టాలను మేం గౌరవిస్తాం. గూగుల్ ప్లేలో మేం అందించే సేవలకు ఛార్జీలు వసూలు చేయడం మా హక్కు. దాన్ని ఇన్నేళ్లలో ఏ కోర్టు, రెగ్యులేటర్ తిరస్కరించలేదు. ఇటీవల సుప్రీంకోర్టు కూడా ఇందులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. ఈ 10 కంపెనీలు మాత్రం సర్వీసు ఛార్జీలను చెల్లించడం లేదు. మిగతా ప్లే స్టోర్లకు మాత్రం యథావిధిగా ఛార్జీలు కడుతున్నాయి. మా పాలసీ నిబంధనలను ఉల్లంఘించే కంపెనీలపై చర్యలు తీసుకుంటాం. అవసరమైతే వాటి యాప్‌లను స్టోర్ నుంచి తొలగిస్తాం' అని గూగుల్ హెచ్చరించింది. దేశంలో గూగుల్‌కు పోటీగా 'ఇండస్ యాప్‌స్టోర్'ను ఇటీవల ప్రారంభించిన విషయం విదితమే. వాల్‌మార్ట్‌కు చెందిన డిజిటల్ పేమెంట్ సంస్థ ఫోన్‌పే దీన్ని రూపొందించింది.




## ఖనిజవనరుల రెండోవిడత వేలంతో రూ.30లక్షల కోట్ల రాబడి

**న్యూఢిల్లీ, మార్చి 1:** ప్రభుత్వం రెండో విడత ఖనిజవనరుల వేలం ప్రకటించింది. ఈసారి వేలం ద్వారా 30 లక్షలకోట్లు రాగలవని మంత్రి ప్రహ్లాద్ జోషీ పేర్కొంటున్నారు. మొత్తం 18 బ్లాకులు ఈ వేలంలోకి వస్తున్నాయి. వాటిలో గ్రాఫైట్, టంగ్‌స్టెన్, కోబాల్ట్, నికెల్ వంటి ఇతర విలువైన ఖనిజాల గనులు కూడా ఉన్నాయి. మొత్తం ఎనిమిది రాష్ట్రాల్లో ఈ గనులు విస్తరించి ఉన్నాయి. గనులు, ఖణిజవనరుల అభివృద్ధి క్రమబద్ధీకరణ చట్టం 1957కి ప్రభుత్వం సవరణలు ఆమోదించింది. దీనివల్ల మొత్తం 12 కీలకమైన ఖణిజ వనరులు కూడా ఈసారి వేలంలోకి వస్తున్నాయి. కాడ్మియం, కోబాల్ట్, గాల్లియం, బెరిల్లియమ్, టైటానియమ్, టంగ్‌స్టెన్, వనడియం వంటి మొత్తం 24 కీలక ఖనిజ వనరుల గనులు వేలం పరిధిలోకి వచ్చి చేరాయి. ఇపుడు వీటి వేలం ద్వారా ప్రభుత్వానికి 30లక్షల కోట్లు నిధులు రాగలవని కూడా కేంద్రం భావిస్తోంది. వీటికి 2022, 2023 సంవత్సరాల్లోనే ధరలను నిర్ణయించారు. ఈ గనులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడురాష్ట్రాల్లో ఉన్నాయి.



## వన్ 97తో పేటిఎం ఒప్పందం రద్దు

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, మార్చి 1:** సమస్యాత్మకమైన ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ మాతృ సంస్థ అయిన వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ అధికారిక రెగ్యులేటరీ ఫైలింగ్‌లో కంపెనీ తన అనుబంధ సంస్థ అయిన పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్ (పిపిబిఎల్)తో వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను నిలిపివేసింది. వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ బోర్డు మార్చి 1న ఒప్పందాల రద్దును ఆమోదించింది. పేటిఎం ఇతర బ్యాంకులతో కొత్త భాగస్వామ్యాలను ఏర్పరచుకుంటుందని బోర్డు పేర్కొంది. స్టాక్ ఎక్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో ఈ విషయాన్ని పేర్కొంది. 'మార్చి 1, 2024న కంపెనీ డైరెక్టర్ల బోర్డు, సర్క్యులేషన్ ద్వారా, దాని అనుబంధ సంస్థ పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్‌తో వివిధ ఇంటర్- కంపెనీ ఒప్పందాలను నిలిపివేయడాన్ని ఆమోదించింది' అని వన్ 97కమ్యూనికేషన్ వివరించింది. డిపెండెన్సీలను తగ్గించడానికి పేటిఎం, పిపిబిఎల్ వివిధ ఇంటర్-కంపెనీ ఒప్పందాలను ముగించాలని నిర్ణయించుకున్నాయి. పేటిఎం యాప్, పేటిఎం క్యూఆర్, పేటిఎం సౌండ్‌బాక్స్, పేటిఎం కార్డ్ మెషీన్‌లతో సహా వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్, దాని సేవలు నిరంతరాయంగా పని చేస్తూనే ఉంటాయని పేటిఎం స్పష్టం చేసింది. పేటిఎం తన కస్టమర్ల కోసం మార్కెట్ లీడింగ్ ఇన్నోవేషన్, టెక్నాలజీ-ఎనేబుల్డ్ సొల్యూషన్స్, అత్యున్నత ప్రమాణాలను నిలబెట్టడానికి కట్టుబడి ఉందని పేర్కొంది. అంతకుముందు ఫిబ్రవరి 26న వన్ 97 కమ్యూనికేషన్ లిమిటెడ్ తన అసోసియేట్ బ్యాంకు, పేటిఎం పేమెంట్స్ బ్యాంకు లిమిటెడ్, దాని డైరెక్టర్ల బోర్డును పునర్నిర్మించినట్లు ప్రకటించింది. కొత్త




నియామకాల్లో మాజీ సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా చైర్మన్ శ్రీనివాసన్ శ్రీధర్, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేబేంద్రనాథ్ సారంగి, బ్యాంకు ఆఫ్ బరోడా మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అశోక్ కుమార్ గార్గ్, రిటైర్డ్ ఉన్నారు. శుక్రవారం పేటిఎం స్టాక్ 4 శాతం పెరిగింది.


## ఐదురెట్లు బిడ్లు దాఖలైన ముక్కా ఐపిఒ!

**ముంబై, మార్చి1:** ముక్కా ప్రొటీన్స్ ఐపిఒ ఐదురెట్లు కొనుగోళ్ల నమోదుచేసింది. ముందురోజు ప్రారంభించిన ఈ షేర్లు మొత్తం 2.47 రెట్లు అధికంగా ఒక్కరోజులోనే అమ్ముడుపోయాయి. మంగలూరు కేంద్రంగా ఉన్న ముక్కా ప్రొటీన్స్ ఒక్కొక్క షేరు 26 నుంచి 28 వరకూ షేర్లధరలను నమోదుచేసింది. కనీసం 535 షేర్లు ఆ తర్వాత గుణికాల్లో కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఐపిఒ ద్వారా 224 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొత్తగా ఎనిమిదికోట్ల ఈక్విటీషేర్లను కూడా విడుదల చేసింది. మార్కెట్ల నుంచి లభిస్తున్న గణాంకాలను అనుసరించి ఇన్వెస్టర్లు 28,89,95,765 షేర్లకు బిడ్లు దాఖలుచేసారు. అంటే 5.16 రెట్లు అధికంగా కోట్‌చేసారు. వాస్తవానికి ఐపిఒకు 5,60,00,435 ఈక్విటీ వాటాలను మాత్రమే స్థిరీకరించింది. మూడురోజుల బిడ్డింగ్ ప్రకారంచూస్తే సోమవారం అంటే మార్చి 4వ తేదీతో ఈ బిడ్డింగ్ ముగుస్తుంది. ఈ నిధులతో కంపెనీ విస్తరణ ప్రణాళికలు అమలు చేస్తుంది. కంపెనీకి దేశవ్యాప్తంగా 25 నుంచి 30శాతం మార్కెట్ వాటా ఉంది. అంతేకాకుండా కోస్తాలో మూడొంతుల భూములున్నాయి. కంపెనీ మార్కెట్ విలువలు 840 కోట్లుగా ఉన్నట్లు తేలింది. అందువల్ల ఐపిఒలో షేర్లు కొనుగోలు చేసుకోవచ్చని రేటింగ్ సంస్థలు అంచనా వేసాయి. ముక్కా ప్రొటీన్స్ 67.2 కోట్ల నిధులు యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సేకరించింది. 2.39 కోట్ల వాటాలను 28 రూపాయలు చొప్పున కేటాయించింది. సంస్థాగతం కాని ఇన్వెస్టర్లు 15శాతం బిడ్లు దాఖలు చేస్తే మిగిలిన 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించింది.




## ఐపిఒకు గోపాల్ స్నాక్స్..

**ముంబై, మార్చి 1:** గోపాల్ స్నాక్స్ లిమిటెడ్ ఐపిఒ మార్చి 6నుంచి 11 మధ్య జరగనుంది. షేరు ధరల శ్రేణిని రూ.381-401గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద రూ.650 కోట్లు సమీకరించనున్నారు. ఈ పబ్లిక్ ఇష్యూలో ఎలాంటి కొత్త షేర్లను జారీచేయడం లేదు. పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ ప్రాతిపదికన జరగనుంది. దీంతో ఈ ఐపిఒలో సమకూరిన నిధులు కంపెనీకి చెందబోవు. 1999లో రాజ్‌కోట్ కేంద్రంగా గోపాల్ స్నాక్స్‌ను స్థాపించారు. భారత్ సహా అంతర్జాతీయంగా నమ్‌కీన్, వెస్టర్న్ స్నాక్స్ వంటి ఉత్పత్తులను తయారుచేస్తోంది. 2023 సెప్టెంబర్ నాటికి 10 రాష్ట్రాలు, రెండు కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడు డిపోలు, 617పంపిణీ కేంద్రాలున్నాయి. గుజరాత్‌లోని రాజ్‌కోట్, మోడాసాలో, మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో తయారీ కేంద్రాలున్నాయి. అనుబంధంగా మరో మూడు కేంద్రాలు పని చేస్తున్నాయి. 2021 ఆర్థికసంవత్సరంలో రూ.1,128.86కోట్లుగా ఉన్న కంపెనీ కార్యకలాపాల ఆదాయం 2023 నాటికి రూ.1,394.65 కోట్లకు చేరింది. లాభం రూ.21.12 కోట్ల నుంచి రూ.112.37 కోట్లకు పెరిగింది.ఐపిఒలో అందుబాటులో ఉన్న మొత్తం షేర్లలో దాదాపు సగం అర్హత గల సంస్థాగత కొనుగోలుదారులకు, 35శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు, 15శాతం సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు కేటాయించారు. కనీసం రూ.14,837 తో 37 షేర్లు సబ్‌స్క్రైబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా యాక్సిస్ కేపిటల్, జెఎం ఫైనాన్షియల్ వ్యవహరిస్తున్నాయి. బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో షేర్లు లిస్ట్ కానున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.